# ఒక్కమాట..

## కవితత్వాలు



కవి సంగమం

నువ్వొక పచ్చని చెట్టయితే
పిట్టలు వాటంతట అవే వచ్చి వాలేను...!

యశస్వి



# ఒక్కమాట


కవులందరికీ..

వినమ్రంగా..

ఈ.. కవితత్వాలు

( కవుల పరిచయంలో ఒక ప్రయోగం)

**The Foundation of Telugu Literature**






సాహిత్యం: "ఒక్క మాట" కవితత్వాలు;

ఫేస్ బుక్ 'కవిసంగమం' లో

క్రియాశీలంగా ఉన్న కొందరి పరిచయం (2012-13)

కవి : "యశస్వి" సతీష్

ప్రచురణ: 11.12. 2013. కాపీలు : 500

సమర్పణ: : **The foundation of Telugu Literature** ©

ముద్రణాలయం: రెయిన్‌బో ప్రింట్ పాక్ పబ్లిషర్స్,

అమీర్‌పేట్, హైదరాబాద్.

ఇ-మెయిల్: rainbowprint1@gmail.com

ముఖచిత్రం, కూర్పు, పత్రాలంకరణ: కవి, మిత్రులు

http://teluguvijayam.org/gumi.html

నుండి దిగుమతి చేసుకున్న యూనికోడ్ ఖతులతో..

బరహా, ఎంఎస్ ఆఫీస్, ఎడోబ్ ఫోటోషాప్,

ఎక్రోబాట్ ప్రొఫెషనల్ ల సహాయంతో..

కాపీలకు: నిర్వాహకులు; కవిసంగమం

వెల: రూ. 200/-

Tittle: OKKAMAATA; Penportratis of Poets;

Facebook Kavisangamam 2012-13

Some of the Active, progressive Poets in Kavisangamam

Facebook group and their Poetic Introduction : Poet

Publication: 11.12.13. Copies : 500

**The foundation of Telugu Literature**©

Printed by: Rainbow Printpack publishers,

Ameerpet, Hyderabad

e-mail: rainbowprint1@gmail.com

Cover Design, Composing, and Pagination: by Poet

using Unicode Telugu Fonts released through

http://teluguvijayam.org/gumi.html

(With the help of..

Baraha, MS Office, Adobe Photoshop &Acrobat )

For Copies: Admin, Kavisangamam

Price: Rs. 200/-





సిలికానాంధ్ర వ్యవస్థాపక అధ్యక్షులు

శ్రీ కూచిబొట్ల ఆనంద్ కు ఇష్టంగా..

Special thanks to

Silicon Andhra —AP Society for Knowledge Networks

for Telugu Unicode fonts support



**కవితత్వాల వెనుక కథ**



(కవిసంగమంలో..)

...వాళ్ళు రాశారు!

**- వర్చస్వి**

వాళ్ళు రాశారు! వాటిల్లో కొన్ని ఇతనికి నచ్చాయి. అందులోంచే వాళ్ళ 'మూర్తిమత్వాన్ని' స్నేహానుభూతితో దర్శిస్తున్నాడు! అలా ఆయా మిత్రులని 'నిర్వచించాడు'. అలా 'మెతుకు పట్టి' చూపించాడు. అవి తన మాటలే అయుండనక్కరలేదన్నాడు! వారి కవిత్వం లోంచే వాళ్ళను చూపిస్తే చాలదా అన్నాడు.
పైపెచ్చు అలా వాళ్లకి ఓ బహుమతిగా తిరిగిస్తున్నాననుకోమన్నాడు. ఎవడు?

ఎవడు దిమ్మదిరిగేలా పై మాటలు చెప్పి కవుల మైండు 'డైవర్ట్' చేశాడో వాడే 'యశస్వి'!

నేను మెతుకు పట్టి చూపిస్తే మీరు బితుకుమంటూ చూస్తారేం? మీరూ కొన్ని కవితలు ఉతికి ఆరెయ్యొచ్చుగా అని ఎప్పుడో అనేశాడు. 'క్రిస్ప్ గా – ఒక టూ లైనర్స్ గా' ఉండొచ్చు అని ప్రిస్క్రైబ్ చేశాడు.
ఏం రాస్తారు! పాపం!! అంతా నిశ్శబ్దం!

ఇక లాభం లేదని 'నాతో చెయ్యి కలిపి ఈ ప్రయత్నం చేయరూ? రాసిన వారిపై మళ్ళీ రాసినా సరే' అంటూ కొంత రిలాక్సేషన్ ఇచ్చాడు. ప్చ్...లాభం లేదు. మళ్ళీ కాడిని మెడనేసుకుని షరా మామూలుగా కవితా క్షేత్రాన్ని దున్నడానికి బయలుదేరాడు.

మొదటి మెతుకులు 'పెద్దోళ్ళంత' మెరిశాయి. హాశ్చర్య పోయారు. తర్వాత పోలేదు. అంచేత 'కొత్త' మెతుకులు ఉడకనిచ్చాడు! ఘుమ ఘుమ లాడింది. తక్షణం కొందరు అతనికి మనసు 'సమర్పించేసు'కున్నారు.

అక్కడక్కడా కొంచం ఉడకక 'ఏయ్! నన్ను సరిగా చూపించలేదు' అంటూ గద్దిస్తే 'తప్పయింది పాహి... పాహి' అని లెంపలేసుకున్నాడు.





ఎందుకంటే, రాతలో అక్కడక్కడా విమర్శ కనబడనూవచ్చు .. కనబడక పోనూవచ్చు. పరీక్ష రిజల్టు తెలియని పిల్లాడిలా ఎదురుచూశాడు. అక్షతలకు తలొగ్గాడు. 'రాసినందుకూ, ఇంకా రాయనందుకూ సహించిన కవులందరికీ వందనా'లన్నాడు. ఎవరైనా పరవశించి పైకెత్తుతే.. 'నాదేంలేదు.. మీ చినుకుల్నే దోసిట పట్టి ఆడుకుంటున్నా ...అంతే'నన్నాడు.

ఏది ఏమైనా ఇలా 'కవుల మనసులో మనసు'ను 'పరిచయం' చేయడంతో అతనికి ఫాన్స్ పెరిగారు. భలేగుంది ... ప్రొసీడ్ అని కొందరు కితకితలు పెడితే .. కొందరు 'పిట్టలు చెట్టు వదిలి వెళ్ళిపోకుండా పట్టుకున్నాడు' అని కితాబిచ్చారు. యశస్వికి ఉత్సాహం ఉప్పెనలా లేచింది. దారి చూపించి దేబిరించినా ఒక్కరూ రాయలేదని కినకక, ఉపక్రమించిన ప్రక్రియను అమలు చేయడానికి నిశ్చయించాడు. ఆలస్యం చేయక చక-చకా మిగిలిన కవుల్ని తవ్విపోశాడు.

ఒహరా...రెండా....తొమ్మిదీ; తకతై చిన్నదీ ఒకటీ...అని కూని రాగాలు తీసుకుంటూ చూస్తుండగానే వర్షన్ ఒకటీ... వర్షన్ రెండూ...అంటూ ముందుకురికాడు!
'పచ్చటి చెట్ల కొమ్మల మీద వాలేవి చిలకలే కాదు... అక్కడక్కడ తిమ్మన్నల వాలాలూ వాలి ఉంటాయి-నాకు తప్పేట్టు లేదు.. హు' అని నిర్ధారించేసుకుని నా లాంటి వాడికి కూడా విస్తరేసేశాడు. ఏది ఏమైనా ఆరేసిన వర్షన్లని ఆరగించి అంతా 'బ్రేవ్' మని అభినందిస్తుంటే, ఇహ వెనక్కి చూడలేదు యశస్వి.

ఒక్కొక్కడ్నీ కాదు... వందమందినీ ఒకేసారి 'పరిచయం' చేస్తే నీకేమన్నా అబ్జక్షనా?- అన్నట్టు రాశాడు. ఒక్కో దేహాంబరానికీ ఒక్కో నంబరు తగిల్చాడు. ఇదంతా ఎందుకంటే 'ఒక్కమాట' అనే పుస్తకం కుడుతున్నానన్నాడు.




మిమ్మల్నందరినీ ఆ అక్షరాల దారంతో కలిపి కట్టేస్తున్నానన్నాడు. అలా చెయ్యడానికి నీకే అధికారం ఉందంటే 'మౌనాన్ని తాకట్టు పెట్టలే'నంటాడు. ." హత్తుకున్న కవిత్వం తోనే ఇదంతా– కవెవరైతేనేం?' అంటాడు.

అలా కేవలం 'కవిత్వానికి' పట్టం కట్టినట్టు కనిపిస్తాడే గానీ 'కవి'నీ ఓ పట్టు పట్టకుండా వదలడు.
ఇద్దర్నీ ఇష్టపడ్డాడు! 'కవీ'–'కవితా'... రెండూ కావాలంటాడు.
అయితే సీను రివర్సైంది. అవును! ఇప్పుడు 'వాళ్లిద్దరూ' ఇతణ్ణి ఇష్ట పడ్డారు.

చిన్న 'మెతుకు' చినుకుతో ప్రారంభమై 'పరమాన్న' ప్రవాహంగా డిసెంబరులో 'కవిసంగమం' ద్వారా కవులముందుకొస్తోంది!
కవికి కొలబద్ద అతని కవిత్వమైతే — నేటి కవిత్వానికి కొలబద్ద తన పుస్తకం 'ఒక్క మాట' అంటున్నాడు యశస్వి!

మన వెర్రి గాకపోతే .. నెల తప్పకుండా 'కవిత్వం' కోసం కర్కోటకుడిలా 'కవిసంగామానికి' ఉరికే పోరడు గాక ఎవరైనా మరొహడు ఈ కార్యం తలపెట్టగలడా ?



యశస్వీ !
ఈ నీ 'జన్మదిన శుభవేళ' —
నీ ప్రయత్నం దిగ్విజయంగా సాగాలని ఆకాంక్షిస్తూ —
కానుకగా నేవేసిన చిత్రం నీ కప్పజెబుతూ ...
వర్చస్వి..
1.9. 2013



# నా ప్రార్థన




ఓం అస్యశ్రీ...

ఓం అస్యశ్రీ అంటూ..మన ప్రాణ ప్రతిష్ఠాపన మహామంత్రాన్ని .. మానవత్వానికి ఆపాదించాలని ఉంది.
కవిసంగమం సాక్షిగా..ఈ సున్నిత భావాల వేదిక పైన
కవిత్వమే ప్రాణం.. ప్రేమే బీజం.. స్పందనే శక్తి,..ఔన్నత్యమే కీలకం.
ఇక మానవతా ప్రాణ ప్రతిష్టాపనకై  మన తపనలే జపమై..
లోక కళ్యాణ కాంక్ష అంకురించిన హృదయాన్ని.. అభినందించాలనుంది.
కరన్యాసానికి ఇక్కడ ఉన్నవి కేవలం వేళ్ళేనా!
మూలాల వేర్లు ఏవైనా, వెలుగురేకల్ని ముద్దాడే కొమ్మలు.
రాసినా, రాశిపోసినా మెచ్చుకోలు సందర్శకులు ఉరిమే ఉత్సాహాలు..ఎత్తే అంగుష్టాలు.
ముందుతరం కవులు తర్జనీ స్థాన భర్తీ కై.. దిశానిర్దేశం చేస్తూ, నెలకోసారి కవిసంగమానికి  వచ్చి దీవిస్తూ..
మధ్యముడు యాకూబ్ తను రాస్తూ.. కావలి కాస్తూ..
అనామికాభ్యాం నమః అంటున్నా..నాకు నేను దిష్టితీసుకుంటూ..
కవన వనంలో పూసిన కనిష్ఠులు ఎందరో..లెక్కింపుల్లో వారే ముందువరుసలో
కరతలకర పృష్ఠభాగంలా అందరి కలయిక ఈ సంగమం
మంచి కాలాన్ని అందుకునేందుకు ఇదో పచ్చని చెట్ల రహదారి..

ఓం.. హ్రాం స్పందించే.. హృదయాయ నమః

హ్రీం.. ఆమోదమైనా, మోదమైనా ఆడించే శిరసే స్వాహా
హ్రూం.. ఆనందాన జలదరించే.. శిఖాయై వౌషట్
హ్రైం.. అమానుషాల్ని ఖండించే కవచాయ హూం
హ్రౌం.. దయతో, ప్రేమతో చెమ్మగిల్లే నేత్రత్రయాయ వౌషట్,
హ్రః.. పిడికిలి బిగించే పద అస్త్రాయ ఫట్
ప్రేమతో మనసుల్ని దిగ్బధించే కవితలకి నమో నమః
అసలు ధ్యానం ఏమిటంటారా!!
“కవిత్వం కావాలి కవిత్వం”★ “కవిత్వం కావాలి కవిత్వం” ★“కవిత్వం కావాలి కవిత్వం”



**ముఖచిత్రం కథ**



... డ్యూరర్ సోదరుల

`ప్రార్థించే చేతుల' అద్భుత సృష్టి

రెండు నిండు జీవితాల కల.. ఎందరికి తెలుసీ కథ! 'ఒక్కమాట'తో వెలుగులోకి తేవాలని... అల్లుతున్నానీ కవిత.
450 ఏళ్ళ క్రితం గీసిన ఈ బొమ్మ, ఆ స్ఫూర్తి.. లోకానికే ఓ వరమని..
చిత్రకారుడు ఆల్బెక్ట్ అయినా.. ఆల్బర్ట్ సోదరప్రేమే అజరామరమయిన కళాఖండపు రూపమని.

దేశం జర్మనీ.. పల్లెజీవితం.. తండ్రిది బంగారం పని..
18 మంది సంతానాన్ని సాకాలంటే.. 18 గంటల కష్టం తప్పనిసరి.
వారిద్దరికీ  బొమ్మలేయడం పై మక్కువ, కళాకారులవ్వడమే జీవితాశయం.
తమని చదివించడం కన్నవారి వల్ల కానిదని, విద్యకు  మెరుగులు దిద్దుకోవడానికి పట్నం వెళ్ళడం ఒక్కరికే పరమని..
ఆ వర సాకారానికి తమలో ఒకరి శ్రమదానమే వేరొకరికి ఫలమని.. గెలిచినవాడు మొదట విద్య నేర్వాలని..
రెండవ వాడిని చదువుకు పంపడం ముందెళ్ళినోడి భవిష్యత్ బాధ్యతనీ..
కిక్కిరిసిన పడకగదిలో  ఎన్నో చర్చల అనంతరం చేసుకున్నారొక ఒప్పందం.
ముందెవరివంతో నాణెం ఎగరేసి నిర్ణయించుకోవాలని..
నుదుటిరాత మార్చుకోవాలని.. ఎంత మథనపడివుంటారో .. అన్నదమ్ములిద్దరూ!!
ఓరోజు నాణెం గాల్లోకి ఎగిరింది. గెలిచిన ఆల్బెక్ట్, న్యూరెంబర్గ్ పట్టణానికి పయనమై..విజయతీరాలను
ముంచెత్తాడు.. నిలిచిన ఆల్బర్ట్ సోదరుడి ఉదయం కోసం నాలుగేళ్ళపాటు గని కార్మికుడై.. పాతాళ కుహరాలను
చీల్చుకుంటూ...చీకటి ప్రయాణం చేసాడు..
రానే వచ్చింది.. వేడుకలరోజు.. ఒకరి విద్య ముగిసింది. విజయకేతన రెపరెపలు చూసి ఊరు మురిసింది.
విందులో పొద్దు పొడిచాకా, తారకల తళుకుల మధ్య కృతజ్ఞతలు తెలుపుకునే సమయం..
ఒకరి జీవన సాఫల్యంలో తడిచిన అన్నదమ్ముల బంధాలు. శ్రమకు ప్రతిఫలం మంచో- చెడో చెప్పడమే కష్టం.
'సహోదరా! నీ రుణం తీర్చుకుంటా.. నువ్వెళ్ళి చదువుకో' అన్న మాటకి కాలు కదిలేనా! ఆల్బర్ట్ కి!! చేయందుకోలేని
అశక్తత..  పనిలో వేళ్ళెన్నెన్నిసార్లు విరిగాయో.. కుంచె పట్టడమా!! అది ఇక చెదిరిన కల .. ఒక జీవిత కాలపుటాలస్యం..
ఉద్విగ్న క్షణాలు సృష్టించిన చరిత్రనుంచి జాలువారిందో బొమ్మ. తనను ధన్యజీవిని చేసిన ఆ కష్టజీవి చేతుల చిత్రాన్ని
గీసి లోకానికి అందివ్వడం చిత్రకారుడి కన్నీటి పని.. అందుకేనేమో!
నరాలు తేలిన ఆ పొడారిన చేతుల్ని చూసినప్పుడల్లా.. ఆగలేక... నా కంట..తడి.



## నేనెవర్ని!

ఓయ్! లోకమా!!
నీనుంచి నేను తరలిపోయినప్పుడల్లా
నిజం తలుపు తెరుచుకుంటూనే ఉంది.
నే పారిపోతున్నానని గమనించిన కాలం..
రొమ్ము విరుచుకుంటూనే ఉంది

పాపం! జమానాకి తెలియదు
నన్ను ధిక్కరించడం ఎంత పాపమో..
నా మాటలు నేలవిడిచి సాము చేసినప్పుడల్లా
నాలో నేను తడబడుతూనే ఉన్నాను
నా అడుగుల్ని మాటలు నిర్ధారించినప్పుడల్లా
పలిగెడుతూనే ఉన్నాను

నిట్టూర్పుల కుంపటి సెగ అనుకున్న వాడి పాలు
పొంగించక తప్పలేదు నాకు
చెమర్చిన నా చెమటచుక్కలద్దుకున్న వాడి శ్రమ
ఫలితాన తేల్చాక గాని మనసొప్పలేదు


నాడి కొట్టుకోవడం ఆగే వరకూ
నా మౌనాన్ని ఎవరికీ తాకట్టుపెట్టలేను
తిట్టుకునే నుదుటిరాతను మార్చమని
ఏదేవుడికీ ఏకరువు పెట్టలేదు

ఎవడెట్టైనా పోనీ..
నా మాట వినిపించేంత దూరమైనా
పారాహుషార్ పాటని కట్టిపెట్టలేను..
ఓయ్.. లోకమా.. నీదారి అటుకాదు..
నా వెనుకే.. నువ్వు నడు..


నువు చూడని కొత్త పుంతలు
అందుకునేటందుకు వెళుతున్నా..
వెనుతిరిగి నన్ననుసరించు..

దిగంతాల వెలుగుపువ్వుల్ని నీ దారిన పరుస్తాను
నాతో నడుస్తావా!!..
ఎవరనుకుంటున్నావు నన్ను!!
కవిని నేను..
లోకమా.. నీ రవిని నేను.

– (తానా సావనీర్ 2013)



## నేనెందుకు రాస్తున్నా!!



మనసులోతుల్లో గతుకుల దారుల్లో
ఆలోచనలన్నీ గాలాడక..
అల్లలాడుతున్నప్పుడు
అగాధనేత్రాల్ని చూసిందో కాగితం
ఎత్తుపల్లాలు తడిపేలా..
ఆ అలజడి గుండె గదుల్ని తడితో నింపింది

కొమ్మలు తడిభారంతో.. వంగినట్టు
అక్షరాల చుక్కల్నికలిపి
అనుభూతుల ముగ్గుల్ని పంచడానికి
ముంజేతివేళ్ళు ముడుచుకున్నాయి



మనసున వాన వెలిసాక
సిరాని ఎగపీల్చిన కాగితాన
భావాలు కాలువ కట్టాయి
మలుపుల మధ్య బల్లకట్టు ప్రయాణం
కాగితం పై నా పలవరింత
జీవితమైనా, కవిత్వమైనా.. ఏటిపాటై సాగాలనే



## నా లామకాన్★ గోల



అది జీతాలరోజ కాదు.. మందో మగువో నాకు అలవాటు కాలేదు
చిల్లర తడమలేక చాయ్ నీళ్ళు వద్దనుకునే నాకు..
ఆన్ లైన్ పేమెంట్ల చిట్టాలో పై రెండూ లేవు
సాకులు కుంటుకుంటూ ఆడే తప్పుని నెలకోసారి మాత్రం తప్పకుండా చేస్తాను..

ధర్మరాజు నడిగి ఒక అబద్ధాన్ని ఆ రోజుకి అప్పుతెస్తాను
నాలోని శ్రోత అశ్వత్థామై ఒక్కసాయంత్రమైనా జీవించాలని..
నేనెక్కడని ప్రశ్నించే ఫోను కాల్ కు మీటింగులో హతః అని ..
కుంజరః ఏమిటంటే.. సభ కవిత్వానిదని..
ప్రతి రెండో శనివారం.. ఇంటికెళ్లకుండా దారి తప్పుతాను..

నా కార్యాలయానికి వర్షపాత సూచనలందకుండా;
భార్యాలయాన్ని డబ్బింగ్ సీరియళ్ళ విధ్వంసంలో వదిలేసి
ఎల్లలు లేని ఇంటిని రెండు గంటలైనా అంటిపెట్టుకోవాలన్న కాంక్ష
ఇల్లుచేరడాన్ని ఆరోజుకి రెండు గంటలు దూరం చేస్తున్నా.. కర్కోటకుడిలా బంజారాహిల్స్ బస్సెక్కుతాను

తప్పొప్పుల కుదుపులలో ముందుకురకలేక, వెనక్కు మరలలేక మనసు  ట్రాఫిక్ జాముల్లో
అంగుళ మంగుళం జరుగుతూనే ఉంటుంది
మరచిన పని ఒకటి ఆలోచనల లైన్లోనికి వచ్చి.. గుర్తుకొచ్చి.. ఎండతో పాటు నన్ను చిటపటలాడిస్తుంది.
కెరీర్ గ్రాఫ్ సిటీబస్సుతో పోటీపడుతున్నప్పుడు నాకు కొత్తగా వచ్చిన ముప్పేముంది!!
ఇలా అంటున్నానని నిరాశలో నిజాలను చూడలేననుకోకు..
జి.వి.కె మాల్ సౌధం కన్నా..లామకానే నాకు ఎక్కువ ఎత్తులో కనిపిస్తుంది.
వీలైనంత త్వరగా సిగ్నలన్నీ దాటేస్తే.. గుర్రమెక్కినట్టే అనిపిస్తుంది.



లామకాన్★  నెలవారీ కవిసంగమం కార్యక్రమాల సిరీస్ ప్రారంభమైన ప్రదేశం



తీరా తీరం చేరేలోగా  గుమ్మం బయటే.. ఏ 'గాలి' తోనో కొట్టుకుపోతా..
'కాశీ 'నుంచి పిలుపొస్తుంది..కాలం సమీపించిందని..
గాలిపోసుకున్నాక గుమ్మం బయటే కాసేపు ఊసులు
పలకరింతలే కొత్త .. మేమంతా ఒకరికొకరం పాత చుట్టాలమే..
కవిత్వ దేవత మాకేమవుతుందో..ఎవరో షరాబుతో వాదం..
పెదవుల వంపుల్లోంచి వలికిపోతుంది..
చివరకి మామధ్య సామ్యవాదం మిగిలిపోతుంది

ఎగరేసిన తెల్లకాగితంలా నేను లామకాన్ లోపల వాలతాను.
మనుషుల మధ్య నిశ్శబ్దాల అస్థిత్వాన్ని పలకరింపులు ప్రశ్నించినప్పుడు..
రాతలకు రూపం వచ్చినట్టు .. పులకరింతలు నా ఎదపై సంతకాలవుతాయి
తరాల మధ్య అంతరాల్ని తొలగించే వేదిక మీద ఓ 'బుల్బుల్' కూతకూస్తుంది.
అంతరంగపు లోతుల్ని నింపడానికి ..
గాలీబ్, మీర్, సౌదా, ఖుస్రూ, దాగ్‌లు రూపం మార్చుకుని వేదికనెక్కుతారు,
నేను ఆకాసేపూ బే 'దర్ద్'నవుతాను..
ఓ'సూఫీ పాట' మాటతో వేడుక మొదలౌతుంది.. లామకాన్ నాపాలిట పానశాల అవుతుంది.

కాలంమారి హుక్కా స్థానాన్ని మైకు ఆక్రమించినా కవిత్వం కైపెక్కించడం ఎన్నడూ ఆగలేదు.
కవి ఎవరైతేనేం!.. కవిత్వమొక్కటే నన్ను హత్తుకుంటుంది..
అలౌకికానందాన్ని ఏకాంతంగా అనుభవించడంలో.. ఆ నెలకు సరిపడా తప్పు నాతో జరిగిపోతుంది..
నాలో చావని శ్రోత అశ్వత్థామై మరో సాయంత్రం జీవించాలని కేలెండరు రెండో శనివారాన్ని ముందుకు దోస్తుంది.
నేను.. ముందస్తు మత్తులో తేలిపోతాను.. ఇంటి కోకిల హేంగోవర్ లో మునిగిపోతుంది.
కలిసి జీవించడం అలవాటు అయ్యాకా..తప్పుతుందా..నాతో..
కవిత్వానికైనా.. అర్ధాంగికైనా.. ★ 18.4.2013

## కవి అసలు ఏంచేస్తాడు!



విజిగీషువై వస్తాడొకడు..ఈ లోకానికి..
ఏడ్చి గెలిచే పాపడిలా..

ఆక్రందనో, ఆలాపనోఅవసరమనే చెబుతాడు
నేరుగా వచ్చినోడు.. అబద్ధమెలా ఆడతాడు!!

మూగ జీవాలూ బాసలు చేస్తాయి.. బుక్కమెత్తి తలాడిస్తాయి
మనిషన్నవాడు పసివాడికి పశువుకీ మధ్యే ఊగుతుంటాడు
వాడి పరిధిని ఈ లోకం దాటిపోదు..
ద్రావకంలాంటి లోకాన్ని
రకరకాల పాత్రల్లోకి ఒంపుకుంటాడు

అందుకే..
అలసినవేళ ఉగ్గుపాల పాటౌతాడు
కథల్లో జంతువై, మనుషులకు నీతి చెబుతాడు
నేర్చేవేళ పద్యమో పాఠమో అవుతాడు
భుజం కాస్తాడు.. తడతాడు.. తిడతాడు
గుసగుసల వయసుల్లో కూనిరాగమౌతాడు
పలుగోపారోఎత్తినప్పుడు ..
చెలియో.. చెల్లకో.. పద్య మౌతాడు
కుప్పనూర్పేటప్పుడు .. కూనలమ్మ పదాలౌతాడు
కదం తొక్కేటప్పుడు ..జెండాపాటై రెపరెపలాడతాడు

లోకం పోడారినప్పుడు
హృదయాకాశాన్ని కవిత్వం తడిపెయ్యాలంటాడు
కళ్ళు చెమిలిస్తే .. నిరాశని తుడిచెయ్యాలంటాడు
వీడి కోరికల చిట్టా అనంతం


కడుపు కాలినోడికి బువ్వ అవ్వాలి..
చిందిన చమట చుక్క నేల చిందేలోగా
అంబలో చల్లనో వాడి నోటికి అందివ్వాలని
మనిషి బతుకే ఘాటైనప్పుడు
నంజుడు జీవితాన చద్దన్నమవ్వాలి..
తాటి ముంజవ్వాలి..కొబ్బరిగుంజవ్వాలి అని..

ఒకరికొకరం ఎదురైనప్పుడు కలయిక కౌగిలవ్వాలి..
ఈ లోకం తన లోగిలవ్వాలి
మనుషుల్ని గెలవాలి, మనసుల్లో నిలవాలి.. అనీ..
ఇలా ఎన్నెన్నో కోరికల మధ్య కొన్ని తీరకపోయినా..
ఏడుస్తూనే వస్తాడు పిల్లడిలా
గెలిచీ ఏడుస్తాడు వస్తాదులా
ఎవడోడినా బాధ వీడిదన్నట్టు..
చీకట్లపై వెలుగులు చిమ్మే టట్టు
విజిగీషువై వస్తాడు కవి ఈ లోకానికి

★




## కవితత్వాలపై కవుల స్పందనలు



- అతి తక్కువ మాటల్లో కవిని బొమ్మకట్టలంటే ఆ కవి సర్వకవిత్వం పై మంచి పట్టుండాలి!  శ్రీరమణ ఎందరో కవులమీద ప్యారడీ రాసినట్లు సతీష్ ప్రయత్నం సఫలం. విజయవంతం!
- మీ అమూల్యమైన కాలాన్ని వెచ్చించి ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు శుభాకాంక్షలు. మీ ఈ "ఒక్క మాట" మాలో చైతన్యాన్ని కలిగిస్తుంది.
- వడగాలుల్లో శీతల పవనమంత ఆనందాన్నిచ్చే విశ్లేషణ,.. ఒక కవి కవితల సారం గురించి...మరో కవి వ్యాఖ్యానం/ అభిప్రాయం/ క్లుప్త విశ్లేషణ... ఈ ప్రయత్నానికి ధైర్యమూ కావాలి.. కవితలను సహనంగా చదవాలి...మంచి ప్రయత్నం.
- వినూత్న మైన ఈ ప్రయోగంతో కవిసంగమ మిత్రుల మధ్యన సహృదయ వారధి నిర్మించిన చిరకాల యశస్సు..ఇక మీ స్వంతం..మీరు చేస్తున్న ప్రయత్నం కవులకు కొత్త శక్తి నిచ్చితీరుతుంది.
- నేను కవిత్వాన్ని ప్రేమించలేదు.. కవిత్వమే నన్ను ప్రేమించింది అని ఎప్పుడో ఎవరితోనోఅన్నట్లు గుర్తు. ఈ మాటను నేను ఎక్కడా రాసిన గుర్తులేదు, అది నీకెలా తెలిసింది?? ఆశ్చర్యం! ప్రయత్నం బాగుంది అభినందనలు తిరిగి అన్నీ ఒకచోట చేర్చు. మంచి స్టడి అనాలసిస్.
- అందరివీ అన్ని కవితలూ చదివి వారి కవిత్వాన్నీ వ్యక్తిత్వాన్నీ కలిపి అందమైన వాక్యాల్లోకి అనువదిస్తున్న అద్భుతమైన  ప్రయత్నం
- బ్రహ్మాండంగా వండి వార్చి పెట్టావు.....నీ కృషికి అభినందనలు! నీ దైన సొంత గొంతుకతో విశ్లేషణ చేస్తున్నావు. కొనసాగించు.....రాటు దేలుతావు.
- చాలా అద్భుతంగా రాసావు మిత్రమా.  వారిగురించి చెప్పిన అభిప్రాయమే కాదు చెప్పటానికి ఎన్నుకున్న పదాలు కూడా అందంగా వున్నాయి.



## సహకవుల స్పందనలు




- ఇది సాహిత్యం లోనే ఒక నూతన ప్రక్రియ.. బాగుంది విశ్లేషణ
- యశస్వి గారు! ప్రయత్నం బాగుంది. ఇలా -ఇంకా తమ కవిత్వంతో తమదైన ముద్రను ఏర్పరుచుకుంటున్న ప్రామిసింగ్ పోయెట్స్ గురించి రాయాలి. ఆ పనికి 'కవిసంగమం'లోని ఇతర మిత్రులు పూనుకోవాలి. కవిసంగమం లో తొలినాళ్ళనుంచి రాస్తున్న వాళ్ళు ఇవాళ కొందరు తమ ముద్రను ఏర్పరుచుకున్నారు. ఆ తర్వాతి వాళ్ళలో కవిత్వంతో ఆకట్టుకుంటున్న వారి వారి కవిత్వమే ప్రమాణంగా గుర్తించి, వారికి ప్రోత్సాహాన్ని అందించాలి. వారి పేర్లను ఉట్టంకించాలి.
- అందమైన పదాలతో, అర్థవంతమైన విశ్లేషణతో అలరించావు, రసికత ఎరుగని చెవులుంటే... రాగమేదైనా అడవిపాలే అని, చదివి ఆనందించే పాఠకుడు లేకపోతే పుస్తకాలు చలిమంటకే పరిమితం. ఇందరి కవిత్వాన్ని విశ్లేషించాలంటే, కవిత్వమ్మీద మమకారం ఉండాలి. భాషంటే మక్కువ ఉండాలి. అంతకుమించి కవి రాసిన కవిత్వం వెనుక దాగున్న వారి మనసుని చదవాలి. ఇవన్నీ ఉన్న మీకన్నా ధన్యుడెవ్వరయ్యా.
- చాలా మంచి ప్రయత్నం హర్షణీయం  వ్యక్తుల కవిత్వాన్ని విశ్లేషిస్తున్నపుడు....అభినందన ఎంతముఖ్యమో,  సునిశిత విమర్శ అంతకన్నా చాలా ముఖ్యం. అది వారి మహోన్నత సాహితీ ఉన్నతికి తోడ్పడుతుంది. వీలయితే ఈ సారి రెండు పార్శ్యాలనూ స్పృశించండి.
- ఎవరి గొప్పలు వారు చెప్పుకునే ఈ రోజుల్లో కవుల గొప్పదనాన్ని వారి కవితల ద్వారానే చెప్పే ప్రయత్నం
- మీరు చిత్రిక పట్టేస్తున్నారు మా అందర్నీ . ఒక యజ్ఞమే తలకెతుకునారు యశస్వి గారు.
- యశస్వి గారూ! ....  నెనొకణ్ణీ గుంపుగా మారి స్తబ్దమౌబోతున్నప్పుడు మళ్ళీ వొడిసిపట్టుకున్నారు..  ఒకరా ఇద్దరా.. ఇంతమంది కవుల  రచనలు చదివి..వారి భావనలు వారి అక్షరాలతో.. వారి శైలిలోనే రాయలంటే ఎంత ఓపిక కావాలి!....  మీ మానసిక కష్టం తలచుకుంటే ఆశ్చర్యం గా ఉంది. ...

  మీకు వేయి పైచిలుకు పిట్టల కిలకిలారవాల చప్పట్లు.

## నా కవుల స్పందనలు



- యశస్వి! ఎంతందంగా నిర్వచించారు...!!! ఏ వ్యక్తినైనా సమాజానికి చూపాలంటే మనకు ఆ వ్యక్తి వ్రాతలపై అభిమానం ఉంటే చాలదు.ఒక ఆత్మీయబంధం కూడా ఉండాలి అనుకుంటాను నేను. అప్పుడే నిజాయితీగా నిర్వచించగలం. నిజంగా మీరు వ్రాసిన అక్షర స్రష్టలందరూ ఆ అక్షరాలకు సరిపడే ఉద్దండులే. వారి వారి కవిత్వ క్షణాలలో ఓ గుప్పెడు నా భావనా పేటికలో పోసుకుని నిశ్శబ్దంగా పోగలను తప్ప, వారి విద్వత్తుకు స్పందించే సాహసం ఎక్కువగా చేయాలనుకోను. మిగతా వారందరి గురించి కూడా మీ అక్షరాల్లో చూపాలని కోరుకుంటాను.
- ఒక రచయిత శైలీ.రచనల గురించి రాయడం అది కేవలం ఒక్క మాటైనా తేలికైన విషయం కాదు,ఈ సాహసోపేత వ్యక్తీకరణలో మీరు కొంతవరకు కృతకృత్యులు అయ్యారు...మిమ్మల్ని స్ఫూర్తిగా తీసుకొని ఈ బాటన మరిందరు పాఠకులు, విమర్శకులు పయనించాలని ఆశిస్తూ...
- తన సహ కవుల గురించి ఒక కవి ఇంత చక్కగా విపులంగా వారి శైలిని గురించి వర్ణించడం అద్భుతంగా ఉంది. తారాలోకంలో విహరించినట్టుంది
- కవిత్వం బాగుంటే మళ్ళీ మళ్ళీ చదువుతాము ఆస్వాదించి ఆనందిస్తాము/మీకు కవిత్వంపట్ల వున్న అభిమానానికి ధన్యవాదాలు చాలా బాగా రాసారు....
- ప్రతి కవియొక్క కవితా శైలిని విశ్లేషిస్తూ చెప్పటమనేది చాలా బాగుంది.ఇంతమంది కవుల కవిత్వాన్ని విశ్లేషించాలి అంటే ఎంతో ఓపిక, సమయం ఉండాలి. అంతకంటే ఎక్కువగా పెద్దమనసు ఉండాలి.ఈ విధంగా కవులని ప్రోత్సహిస్తూ స్ఫూర్తినిస్తున్న మీకు ధన్యవాదాలు . మీ ఈ ప్రయత్నానికి అభినందనలు
- మాకూ ఈ జన్మకు సరిపోయే తృప్తినిచ్చారు – అస్వాదిస్తేనేకదా! రచనకు సార్థకత. చాలా బాగా రాసారు, కృష్ణ దేవరాయలంతటి కళా పోషణతో..
- మీకృషి,ఎంతయినా అభినందనీయం యశస్విగారూ! చాలా మంచి ప్రయోగం. చాలా చక్కని విశ్లేషణతో, అందరి కవితల భావాలని ఎంతో నేర్పుగా ఒక్కచోటకి చేర్చిన మీకు హృదయపూర్వక అభినందనలు!

ప్రోత్సహాన్ని, ఉత్సాహాన్ని అందించిన వారందరికీ నమస్సులు.
మీ అందరికీ నాదొక్కమాట: మనం పంచుకున్నవి అక్షరాలు కాదు.. ఆనందాలు ★



# ఓ కొత్త మనిషీ! రా ..



ఓ కొత్త మనిషీ!.. రా ... యిలా
కూర్చో నా ముందు రాయిలా
ఈ పూజ నిన్ను కరిగించాలనే
చిమ్ముకుంటుంది చీకటి నాపై
నీ సాయంతో తొలగించాలనే
ఒత్తుల్నికళ్ళలో నలుపుకుంటూ
ఈ చీకటి తొలగాలని
నా చూపుల్ని నీపై గుచ్చాను
వెలిగించవా నన్ను..
ఒక్క క్షణం చిటపటలాడి వెలిగిపోతాను

నా మాటల మధ్య నీ మౌనాన్ని పంచవా..
చప్పట్లతో బెదరగొట్టకు నన్ను
చెప్పాల్సినవి ఎన్నోఉన్నాయి
చీకటి పై పట్టుతప్పిపోతాను
కొన్ని రహస్యాల్ని గుట్టు విప్పిపోతాను

నేనొచ్చే దారిలో ఎన్నో చూశాను
నీరుగారిపోతున్న వ్యవసాయ, వర్తకాల్ని
కునారిల్లుతున్న జవాబుదారీతనాన్ని..
గొలుసుల్లాగే దొంగల్ని
పన్ను ఎగ్గొట్టే దొరల్ని..
నేనొచ్చే దారిలో చూశాను..
సర్చార్జీలతో పెరిగిన కరెంటు బిల్లుల్ని
గ్యాసు బండ బరువుల కరువుల్ని
ప్రాణాలు తీసే దవాఖానా మందుల్ని
కళ్ళ ముందు కుదేలవుతున్న వ్యథల్ని

నేనొచ్చే దారిలో చూశాను
కందిపప్పు కవరుమీద మంత్రిగారి ముఖాన్ని
కులాల బలాల పై నిలబడ్డ ఓటు విలువని
మరుగుదొడ్లను మింగేసిన యంత్రాంగాల్ని
ఆడతన్నాన్ని వేటాడే విహంగాల్ని





నేనొచ్చే దారిలో విన్నాను
ఉన్మాదపు బాకా ధ్వనులను
ధర్మ సూక్ష్మ పెడార్థాలను
లక్ష్మణరేఖపై వక్ర భాష్యాలను
దైవదూతల సంయమనాలను

నేనొచ్చే దారిలో చూశాను
పెరిగిన టికెట్టుధరల పట్టీల్ని
పెట్రోలూ డీజిల విజిల్ మోతల్ని
తెలుగులో చదువుతూ ఇంగ్లీష్ పరీక్షలు రాస్తున్న పిల్లల్ని
మనమలతో మాటాడాలని ఇంగ్లీషు నేర్చుకునే బామ్మల్ని

నేనొచ్చే దారిలో చూశాను
తగ్గిన వరి సాగుని
ఎండిన నారు పక్కనే.. చచ్చిన రైతు చేతిలో
సగం మిగిలిన పురుగు మందు డబ్బాని
చేతిలో నోట్లు చెల్లనివని తెల్లబోయిన వాడ్ని

నేనొచ్చే దారిలో చూశాను
చావలేక బతుకుతున్న సగటుజీవిని
మతమో మౌఢ్యమో తెలియని ఉన్మాదుల్ని
బాంబులు పేలి తునకలైన శరీరాల్ని
రక్తానికి మాంసాన్ని మతాలతో ముడిపెడుతున్న
కసాయి తనాన్ని

నేనొచ్చే దారిలో చూశాను
గన్ మేన్ల రక్షణలో గున్న ఏనుగుల్ని, ఎలుగుల్ని
బుద్ధుడి ముందరే దిక్కులేని తెలుగు వెలుగుల శిథిలాల్ని
వీధి వీధినా లెక్కలేనన్ని గాంధార సంతానపు విగ్రహాల్ని
పేదరికం పెంచుతున్న ఆగ్రహాల్ని, తగ్గుతున్న నిగ్రహాల్ని

నేనొచ్చే దారిలో చూశాను
రాజకీయ ఉద్యోగాల్లో వంశోత్తర దశల్ని
పందికొక్కులు మెక్కుతున్న ధాన్యాన్ని
కాలుష్య నగరాల్లో ప్రాభాత పరుగుపందాల్ని
తాగిన మత్తులో కన్నవారిని కడతేర్చిన కసాయిని





నేనొచ్చే దారిలో చూశాను
వివాదాలే నినాదాలైన నవీనరీతిని
వివక్షలకు మూలాలైన తరగతి గదుల్ని
పుట్టినా మగాళ్ళమధ్య మగ్గలేక తగ్గుపోతున్న ఆడపిల్లల్ని,
ఉన్న కొద్ది మందీ తమని తాము మరచిపోతున్న వైనాన్ని

నేనొచ్చే దారిలో చూశాను
రోగాలతో తల్లడిల్లుతున్న అడవి బిడ్డల్ని
లోగుడ్డలేసుకున్నందుకే నక్సలైట్ ముద్ర పడ్డ చెల్లెల్ని
రహస్యం గా ఉరితీస్తున్న రాజ్యాంగాన్ని
చనిపోయినా పించను పొందుతున్న సమాధుల్ని

నేనొచ్చే దారిలో చూశాను
కోటి మందిలో ఓ జెడ్డీని
ప్రతి పది మందీలో ఒక కెడీని
వంద కోట్ల మందిలో ఒకే ఒక గాంధీయ వాది అన్నాని,
వందలకోట్లను మింగిన రాబందుని


బ్రిటన్ ప్రధాని ఇన్నాళకైనా ఒప్పుకున్న తప్పుని
బాల్యాన్ని నలుపుతున్న పేదరికపు ముప్పుని
తొక్కి నారతీస్తున్న అమలు కాని చట్టాల్ని,

మరి ఏం చేద్దాం చెప్పు
ఈ తప్పుల తడకల లోకాన్ని?
తిట్టుకుంటూ ఉందామా
ముసురుకుంటున్న చీకట్లని!!

ఓ కొత్త మనిషీ!.. రా ... యిలా
ఎందుకు ఈ మౌనం నా ముందు ..
వెలిగించవా నన్ను.. ఏం చేయాలో ఏమిటో!!
ఒక్క క్షణం చిటపటలాడి వెలిగిపోతాను
నా మాటల మధ్య నీ మౌనాన్ని పంచవా..
చప్పట్లతో బెదరగొట్టకు నన్ను
చెప్పినవి కొన్నే.. చెప్పాల్సినవి ఎన్నోఉన్నాయి
చీకటి పై పట్టుతప్పిపోతాను
కొన్ని రహస్యాల్ని గుట్టు విప్పిపోతాను
(సుజనరంజనిలో మే 2013 న ప్రచురితం)



# Pen portraits$^3$ Index




1. Abd Wahed
2. Afsar
3. Anamika Veni
4 Anil Dyani
5 Arun Sagar
6 Aruna Naradabhatla
7 Avvari Nagaraju
8 Balasudhakarmouli
9 Balu Vakadani
10 Bandla Madhava Rao
11 Bhaasskar Palamuru
12 Bhargavi Jaligama
13 Bhaskar Kondreddy
14 Bhavani Phani
15 Boorla Venkateshwarlu
16 BVV Prasad
17 C.V. Sarada
18 Chand Usman
19 Chandrasekhar Vemulapally
20 Chintham Praveen
21 CV Suresh
22 Chaitanya Sankar
23 Dasaraju rama rao
24 Desa Raju
25 Gouri Lakshmi Alluri
26 Gubbala Srinivas
27 GVS Nageswararao
28 Harikrishna Mamidi
29 Humorist Varchaswi
30 Jagadish Yamijala
31 Jagathi Dhaathri
32 Jaya Reddy Boda
33 Jayanna Naidugari
34 Jayashree Naidu
35 Jilukara Srinivas
36 John Hyde Kanumuri
37 Jyothirmayi Malla
38 Kavita Chakra
39 Kaasiraaju
40 Kanneganti Venkatiah



| | |
|---|---|
| 41 | Kapila Ramkumar |
| 42 | Karlapalem Hanumantha Rao |
| 43 | Katta Srinivas |
| 44 | Kavi Savyasaachi |
| 45 | Kavi Yakoob |
| 46 | Kavitha Prasad Rallabandi |
| 47 | Kiran gaali |
| 48 | Kodanda Rao |
| 49 | Koduri Vijay Kumar |
| 50 | Kontham Venkatesh |
| 51 | Koppula Vasundhara |
| 52 | Kraanti Srinivasa rao |
| 53 | Krupakar Ponugoti |
| 54 | Kumar Varma K |
| 55 | Lalitha Prasad Tallavajhula |
| 56 | Laxman Swamy Simhachalam |
| 57 | Linga Reddy Kasula |
| 58 | Lugendra Pillai |
| 59 | M S Naidu |
| 60 | Madala Venu |
| 61 | Maddali Srinivas |
| 62 | Madhavi Annapragada |
| 63 | Madhu Eruvuri |
| 64 | MD Mansoor |
| 65 | Mehdi Ali |
| 66 | Meraj Phatimaa |
| 67 | Mercy Suresh jajjara |
| 68 | Mohan ravipaati |
| 69 | Mohan Rishi |
| 70 | Moida Srinivasa rao |
| 71 | Nagendra Bhallamudi |
| 72 | Nandakishore |
| 73 | Narayana Sharma M |
| 74 | Narayanaswamy Venkatayogi |
| 75 | Naresh Kumar |
| 76 | Naveen Koti |
| 77 | Naveen Kumar Gadari |
| 78 | Nirmala Srinivas |
| 79 | Nvm Varma Kalidindi |
| 80 | Padma Sreeram |



81 Pardhasaradhi Vutukuru
82 Patwardhan MV
83 Phanikumar [Bahu. Batasari]
84 Phanindrarao Konakalla
85 Pothagani kavi
86 Prasad Atluri
87 Pratap Kathimanda
88 Praveena Kolli
89 Pulipaati Guruswami
90 Purnima Siri
91 Pusyami Sagar
92 R Rama Krishna M
93 Raavi Rangarao
94 Raghavareddy Ramireddy
95 Raj Kumar
96 Rajasekhar Gudibandi:
97 Rajkumar Bunga
98 Rakshita Suma
99 Ram Kishan Dharmapuri
100 Rama Krishna
101 Ramabrahmam Varanasi
102 Ramasastry Venkata Sankisa
103 Ramasundari
104 Ramesh Katukojwala
105 Rammohan Rao Thummuri
106 Ratnasri
107 Reddi Rama Krishna :
108 Renuka Ayola
109 Riyaaz
110 Sai Padma
111 Saif Ali Gorey Syed
112 Santhisri Santhi
113 Sasi Sri
114 Sasibala
115 Sathyanarayana Erathi:
116 Satya Neelahamsa
117 Satya Srinivas
118 Shajahana Begum
119 Shobha Raju
120 Silaalolitha






121 Siri Vadde
122 Siva Kumar Vemula
123 Sky Baaba
124 Sreedhar Babu Pasunuru
125 Sreekanth Aluru
126 Sri Kanth k
127 Sri Modugu
128 Srikanth Kantekar
129 Srinivas Iduri
130 Srinivas Reddy Peechu
131 Srinivas Vasudev
132 Srinivas Yellapragada
133 Sriramoju Haragopal
134 Sudarshan [ప్రవాహి]
135 Sujatha Thimmana
136 Suresh Vanguri
137 Swatee Sripada
138 Thilak Bommaraju:
139 Tumma Prasad
140 Vaseera
141 Valluru Murali
142 Vamsidhar Reddy
143 Vanaja Tatineni
144 Varnalekha Varu
145 Veneel [ Sataghni]
146 Vijay Kumar SVK
147 Vinod kumar
148 Vydehi Reddy
149 Yagnapal Raju:
150 Yasaswi

***



# కవితత్వాలు



## ఒక్కమాట

## కొప్పర్తి

ప్రేమ కురిపిస్తున్న ‘యాభై ఏళ్ళ వాన’
‘పిట్టపాడే పాటకోసం’
‘విషాదమోహన’ జీవన గమకాన్ని
శ్రుతిచేసుకున్న కవితానిబద్ధుడు
ఏ సుకృతమో !
చదువులతల్లి ఒడిలో నా గురువుని
కలిసాను. ఆదరించాడు,
అక్కున చేర్చుకున్నాడు,
కవితను పంచాడు, దారిచూపించాడు..
రాయమన్నాడు..
రాసేదాన్ని ఎవడూ కాలరాయలేరన్నాడు



https://www.facebook.com/kopparthy
.venkataramanamurthy
Ph: 9849525765

‘బాధంటే కవిత్వం..బాధంటే బ్రతుకు
బాధంటే ప్రపంచం ప్రాణస్పందన..
బాధను మోసే హృదయం
ధరిత్రిని మోసే శ్రమజీవి లాంటిది.
బాధంటే తెలీని హృదయం
చరిత్రంటే తెలీని శతాబ్దం లాంటిది’..
మీ ఈ వాక్యాలే కదా
మా మనోఫలకం పై నిలచిపోయాయి!

తడి ఆరని అక్షరాలే రాయాలన్న మీ మాటే కదా
నన్ను కాగితాల మీద కాకుండా
జీవితాల మీద రాయిస్తుంది!!

తెరల్ని తొలగించి చూపించడమే కవిత్వమన్నారు కదా!
వసుదైక గీతాలాపనలో 150 గొంతులను
పలికిస్తున్నాను.
మీ మాట ఎత్తకుండా ఉండగలనా!

అయ్యా!.. నా తెల్లకాగితం లో కొన్ని అక్షరాలు
పోగుచేసుకున్నాను..
ఒక్కమాటతో కైమోడ్పులు మీకే.
మీరు దిద్దితీర్చిన అక్షరాన్నై
యశస్విగా నిలిచిపోవాలని ఆశ

యశస్వి


ఒక్కమాట
కథా సంకలనం



ఒక్కమాట

# అబ్దుల్ వాహెద్


పుట్టినది: జూలై 24
స్వగ్రామం: గుండుగొలను
పశ్చిమ గోదావరి
రిపోర్టర్ గా 20 సం.ల అనుభవం
హెచ్ఎమ్, స్టూడియోఎన్, గీటురాయి
లతో అనుబంధం,
సంస్కృతి ఛానల్ 'అతిథి దేవోభవ'
కార్యక్రమంలో ప్రముఖుల ఇంటర్వ్యూల
అనుభవం మరపురానిది.





https://www.facebook.com/wahed.one
Ph: 9177908663
wahed_one(Twitter)


జ్ఞాపకాల సెలయేట్లో పిల్లపరిగెల ఎదురీతను ఎరవేసి
సముద్రంలో బెస్తవాడిలా
ఆకాశంలో తారలు పడుతున్న చంద్రుడు
మా వాహెద్ భాయ్.

తాటాకు పైకప్పు మీద అందెల రవళి,
చేజారిన గాజుఘడియ, చిరునగవుల అవశేషం,
కన్నీటితో తడిసిన మైత్రి.. మనసులను హత్తుకోదా?

ఇక చీకటి మంటల కాగడాలు
కొడిగట్టక తప్పదు.
పుస్తకంలో రాసుకున్న అక్షరాలు
మా మస్తకాలకు ఎక్కించాక
ఊదితే ఆరిపోతాయా?

పాతమాటల చద్దిమూటలో
ముత్యాలేమన్నా దొరకొచ్చని
ఉర్దూ మాధుర్యం
తెలుగులో రుచి చూపిస్తున్నాడు.

అలలు అలలుగా విరిగిపడుతున్న నీడల్లో
కవిత్వాన్ని వడకడుతున్నాడు

యాకూబ్

కవితత్వాలు

కవి సంగమం

## ఒక్కమాట

## అఫ్సర్


పుట్టినది: ఏప్రిల్ 11
ప్రస్తుతం అమెరికాలోని టెక్సాస్
యూనివర్సిటీలో దక్షిణాసియా సాహిత్యం,
సంస్కృతులను బోధిస్తున్నారు.
వివిధ అంతర్జాతీయ పత్రికల్లో ఆంగ్ల
రచనలు, అనువాదాలు అచ్చయ్యాయి.

వీరి కవితా సంపుటాలు:
ఈవాళ ,వలస, ఊరిచివర
'వాకిలి' వెబ్ సాహిత్య పత్రిక
నిర్వాహకులు.



https://www.facebook.com/afsarm
http://www.afsartelugu.blogspot.com
http://afsarpoetry.blogspot.in/
email: afsartelugu@gmail.com


కవిత్వ వాక్యం అనేదొకటి
దయతలచి మనలోకి అడుగుపెట్టడం...
ఆ వాక్యాన్ని మళ్ళీ కాగితమ్మీద పెట్టడమూ...
గొప్ప వరమంటాడు.
పదే పదే చదివిన వాక్యాల పునఃప్రయాణాల్లో
నలగని దారుల్లోకి అదృశ్యమైపోతాడు.

ఇద్దరు మాట్లాడుకోడానికి ఏదో ఒక-భాష
మిగిలే ఉన్నందుకు ఆ కాసిని కన్నీళ్ళని
అరచేతుల ఇద్దరమ్మలతో గట్టిగా హత్తుకుంటాడు.
ఒకసారి ఇతన్ని చదవడం మొదలుపెట్టామా..
చివరి వాక్యంతో పని లేదు,
నిష్క్రమణ తర్వాత ఏం మిగులుతుందో...

ఒక అక్షరం రాలిపోయినప్పుడు మాత్రం
వాననీళ్ళు భారంగా దేహంలోకి ఇంకుతున్న
పొడి నేలలాగా వుంటాడు.
కొన్ని నల్ల మబ్బులు తిరుగుతున్న
బరువయిన గాలిలాగా వీస్తాడు..
ఇతని సున్నితత్వం కూడా ఒక యుద్ధమే.
దేహం దేశాంతరాలు దాటకుండా..
కాలానికి ఎవరైనా ఆనకట్ట కట్టి ఉండి వుంటే..
మనిషి.. మనసు మనతోనే

యశస్వి

కవితత్వాలు

ఒక్కమాట

# అనామిక వేణి

పుట్టినది: సెప్టెంబరు 1
పేరు: సొన్నాయిల కృష్ణవేణి
ఊరు: భట్టుపల్లి, ఖాజీపేట్




https://www.facebook.com/anamika.veni
anamika.veni@gmail.com
ph: 944132646


ఊయల నుండి సమాధి వరకూ
సాగుతున్న ప్రస్థానంలో
బంధాలనూ,
అనుబంధాలనూ
అల్లుకుంటూ సాగుతూనేవుంది
అనామిక.

ప్రతి మజలీలో
అవగాహనల్ని అవలోకనం చేసుకుంటూ
ఒక్కో ఘటన ఒక్కో గునపమై మదిని తాకుతుంటే,
మనోవల్లిక ఒక్కో లతనూ కోల్పోతున్నా..
సీసాలకొద్దీ అనుభూతుల్ని తాగి
మత్తెక్కిన మెదడునుంచి అక్షరాలు
జారిపోతూనే ఉంటాయి.

మనిషికీ-మనిషికీ మధ్య
అగాధాల నడుమ
నాలుగు అక్షరాల వంతెన కట్టుకుంటూ
కవిత్వ కృష్ణవేణిని పారిస్తుంది.
సస్యశ్యామలం మాతరం అవ్వాలంటూ
తనకర్థమైన ప్రపంచమేంటో
చెప్పేందుకు పడే తపనే
కవిత్వమౌతుంది అన్నివేళలా



కవితత్వాలు

ఒక్కమాట

# అనిల్ డ్యాని


పుట్టినది: జూలై 3
స్వస్థలం:కొండపల్లి , కృష్ణాజిల్లా
వృత్తి: వాసవి పవర్ సర్వీసెస్'లో
ఇబ్రహీంపట్నం,హైదరాబాద్

'తీరందాటిన నాలుగు కెరటాలు'
కవితా సంకలనాన్ని మిత్రులతో కలిసి
వెలువరించే ప్రయత్నాల్లో ఉన్నారు





https://www.facebook.com/Dani4533
ameyam.blogspot.com
anildyani@gmail.com
Ph: 9703336688


'జ్వలించడానికి సిద్ధపడ్డాక
ఆహుతైనా సరే..
దీపంలా
వెలుగు పంచాల్సిందే!' అంటాడు..

ఇతని వేగానికి అప్పుడప్పుడు
గుండె ఝల్లుమంటూనే ఉంటుంది.
తరతరాల సామాజిక జాడ్యాలని చూడలేక
కళ్ళముందే జారి పోతున్న కన్నీళ్ళని,
యదార్ధ దృశ్యాలనీ
మనసులోకి వంపుకుని
ముడుచుకుపోతూనే ఉన్నాడు

రసరమ్య రాగాలు
ఆర్తనాదాల్లా మారడాన్ని
అక్షరబద్ధం చేద్దామన్న
ఆలోచన
ఓ ఓదార్పు నివ్వగలిగితే..
అన్న..నీ ప్రయత్నానికి
ఓటమి లేదు సోదరా.

యశస్వి



కవితత్వాలు

# ఒక్కమాట

## అరుణ్ సాగర్


పుట్టినది: జనవరి 2
Executive Broadcast Journalist
CEO, 10 TV
ఆధునిక ఒరవడిలో కవిత్వం రాస్తున్నారు
తనదైన రచనాశైలికి పేరు:
Metro sexual poetry :
మాగ్జిమమ్ రిస్క్,
మియర్ మేల్ వీరి వచనకవితా సంపుటాలు





https://www.facebook.com/arun.sagar.9440
Ph: 9948254504


కవిత్వ జ్వరం ఒక అనుభవం, వాహకం, ఆహ్లాదం, ఒక
తాత్త్విక చింతనా.. కాదంటారా!
అవగాహనా శిఖరాలెక్కి చూడండి..
కొమ్ముబూరలా వంపుతిరిగిన కవిత్వనది కనిపిస్తుంది
భాషాభేదాలు చూడకుండా
బతుకునిండా అది ప్రవహిస్తుంది.


"స్వప్నాలను క్షణమైనా నిద్రపోనివ్వకు..
ప్రేమైనా బతుకైనా అన్వేషణ ముగిసిన తర్వాత కూడా
జిజ్ఞాస జీవించాలి" అంటారు.
సృష్టి వలయాన్ని దాటి విలయ సౌందర్యాల్నీ చూశాడీ
ఈ రేఖా సౌందర్యారాధకుడు.. మేలుకొలుపు
నమస్కారం తండ్రికే సమర్పించే మియర్ మేలుడు.
వీరిమాట మాత్రం వాడిపోదు;
ఆ మాధుర్యం కోసమే
పిపాసులవుతాం.. శలభాలవుతాం.
బాటంలైన్–
వీరి లవ్వాలజీ లో మునిగామా..
అది ఓ వైల్డెస్ట్ పెయిన్!
పేటెంట్ హక్కులు అరుణ్ సాగర్ వే!
పరవశం దానిలోతు.
వానమారినా
దానిపై మన ప్రేమ పోదుకదా!!

కవితత్వాలు

ఒక్కమాట

# అరుణ నారదభట్ల

పుట్టినది: నవంబరు 22
M.com..B.Ed.
నివాసం: తిలక్ నగర్,హైదరాబాద్



https://www.facebook.com/aruna.narad
email:aruna.narad@gmail.com
Ph:. 9848348502

ఆశయం హఠాత్తుగా గుండెతలుపు తట్టినప్పుడు
కాగితంపై అక్షరాలను దున్నుతూ
భావుక బీజాలతో
కొత్త పంటలు పండించే కలం..
లోకం పోకడలను ఒక్కొక్కటిగా పోగేస్తూ
ఛిద్రమైన మానవత్వపు మట్టిని మందలిస్తూ..
శుద్ధి చేస్తుంది.

కాళ్ళనీ, గాయాల్నీ దులిపేసే...
ప్రేమను జ్ఞాపకల గాబరాలో
పలకరించడమైనా ఎంతమందికి చేతనవుతుంది!!

భారంగా కదులుతున్న హిమానీనదం
మనిషిజీవనం ఐనప్పుడు..
తుషారానికీ, వేకువకూ.. సూర్య నారాయణుడి
వెచ్చదనాన్ని పంచే ఈ ఉదయారుణం
చూస్తున్న అనుభవాలే..
.. ..
రాస్తుంటేనే
కవిత్వమై
కూర్చున్నాయంటున్నారు



కవితత్వాలు

ఒక్కమాట

# అవ్వారి నాగరాజు

ఉయ్యాలవాడలో ప్రాథమికోన్నత
పాఠశాల ఉపాధ్యాయుడు
నివాసం: గిద్దలూరు,
అనంతపురం



https://www.facebook.com/nagarajuavvari
nagarajuavvari@gmail.com
http://minnalpoetry.blogspot.in/
Ph: 086 88 033686

పసి చెంపలపై
కవితలు వెలుగులీనాలని..
తొణకిసలాడే నిశ్చల ప్రవాహ సడిలో
చిన్ని పడవలుగ చేసి
అక్షరాలను వదుల్తాడు
నాగరాజు.
వేలి కొసల వెలిగి పదం కార్తీక దీపమౌతుంది.

దేశమే ఒక ప్రశ్నగా మారి
సందేహం వచ్చిన ప్రతీసారీ
మిణుగురు పూల దారిలో
వెతుకుతుంటాడు..

శుద్ధ వచనాలకావల
అపురూపమైనదేదో
సదా తలదాల్చలేని
శాపగ్రస్తుల నడుమ..
ఈ పూల తావి కవిత్వాన్ని
కొలవగలమా!!
కవన ప్రవాహం
కలిపి ఉంచే చోటున..
ఓ ప్రయత్నం

యశస్వి

కవితత్వాలు

కవి సంగమం

ఒక్కమాట

# బాలసుధాకర్ మౌళి

పుట్టిన తేదీ : జూన్ 22
ఊరు: పోరాం, మెంటాడ మండలం,
విజయనగరం జిల్లా
వృత్తి: సైన్స్ ఉపాధ్యాయుడు ,
తన విద్యార్థులను కవిత్వం వైపు
ప్రోత్సహిస్తూ.. వారి కవితల బ్లాగు
swapnasaadhakulu.blogspot.com
నిర్వహిస్తున్నారు, వాళ్లలో నుంచి
కళాకారులను వెలికి తీసే బాధ్యత
జీవితమంతా వుందనుకుంటారు.
మనుషుల్లో తడి వుందంటే దానికి
కవిత్వమే కారణమని నమ్ముతున్నారు




https://www.facebook.com/balasudhakarmouli
http://facebook.com/balasudhakarmouli.
swapnasaadhakulu.blogspot.com
champaavathi@gmail.com
Ph: 9676493680


నేల నాదం నాగలిపాట..
బాలసుధాకర మౌళి కవిత.

ఏ సౌందర్య శాస్త్రాన్ని
ఔపోసన పట్టాడో గానీ
మానవ ఇతిహాస చరిత్ర సారాన్నంతటినీ..
రాళ్ల హృదయాలపై ఆవిష్కరిస్తాడు

దోపిడీ వ్యవస్థ శిరస్సును వెయ్యిన్నూటొక్కసార్లు
ఉరితీసే దృశ్యాన్ని కలగంటాడు
ఆశని ఆశయంగా మార్చే వేకువ చువ్వ;
గతపు 'గాయాల వనం'లో రాలిన నెత్తుటాకు.
చదువులతల్లి ఆత్మీయతానురాగాలను
నింపుకున్న నిండుకుండ

కవిత్వం లాంటి పసిపాప..
పసిపాప లాంటి కవిత్వం
జోలపాడుతూఉండేటప్పుడు..
ఒక అందమైన కలగంటాడు
నిదురలేచినప్పుడు..
స్పష్టమైన గురితో ,
ప్రయోజనంతో కవిత్వం
జీవితకాలమంతా కొనసాగించాలనే..

యాకూబ్



కవితత్వాలు

## బాలు వాకదాని

పుట్టినది: సెప్టెంబరు 10
ఇంజనీరింగ్ చదివారు
ప్రస్తుతం MBA విద్యార్థి



https://www.facebook.com/balakrishna.vakadani
balu.vakadani@gmail.com
Ph:083 41 760895
Ph:8099401357

చంద్రుడు రాని రాత్రి అదునుగా చొరబడిన చీకటిపై
యుద్ధానికి దిగిన నక్షత్రం వీడు.

ఆకాశాన్ని తాకలేక
ఇంద్రధనస్సులోని ఏడు రంగులను
ఎర్ర మాగాణిపై పారుతున్న
నీటిఅంచులపై చూస్తాడు.

ఆకలి పాటలేకాదు,
శత్రువు గుండెలో బుల్లెట్ దింపటానికి వెళ్తున్న సైనికుడి
గుండె లబ్‌డబ్‌లు వింటుంటాడు.

హృదయనివాసిని చేరరాక
స్వాతి చినుకులు కోసం
చకోర పక్షిలా తిరుగుతున్నాడు.

జ్ఞాపకాల నలక పడిన కంట్లో
ఉబికిన నీటిని
కవిత్వ తోటలో
పంట వేయడానికి వాడుతున్నాడు

కవి సంగమం

ఒక్కమాట

# బండ్ల మాధవ రావు


ఉపాధి: విద్యారంగంలో
ప్రిన్సిపాల్,
ఎకడమిక్ డైరక్టర్
త్రివేణీ టాలెంట్ స్కూల్,
ఆల్వాల్,హైదరాబాద్





https://www.facebook.com/bandla.m.rao
Ph: 97000000281


నడుస్తూ నడుస్తూనే
అద్భుత నిర్మాణాన్ని కలగంటారు.
ఆనందాల మధ్య తుళ్ళింతల మధ్య
నిలబడిపోతారు.

కల చెదిరాక..
శిథిలాలుగా రాలి ..
గుట్టలు గుట్టలుగా పేరుకుపోయిన
దేహసమూహాల్లోంచి తిరిగి నిర్మించాలని,
విశ్వాసాల ఊడల్ని పట్టుకొని..
రేపటి లోకపు ఆకాశం దాకా ఉయ్యాలలూగాలని..
మరో కొత్తకలను కంటారు
బండ్ల మాధవరావు.

రంగులడబ్బా లో కనిపించే
అంతర్యుద్ధాన్ని ఉత్కంఠతో వీక్షిస్తూ..
హంస కాలేక; మళ్ళా ఎప్పుడో..
మాటల పోహళింపులతో..
అక్షరాల్లోకి జారిపోతూ
కొన్ని విరామాల మధ్య ఆగుతూ
నిప్పులాంటి నిజాలను
నిలదీస్తూ కనిపిస్తారు

కవితత్వాలు

యశస్వి

## ఒక్కమాట

# భాస్కర్ పాలమూరు


పుట్టినది: జూలై 11
పేరు: విశ్వవసు భాస్కర్
ఊరు - రాయణిపేట జిల్లా - పాలమూరు
వృత్తి - జర్నలిజం ప్రవృత్తి - రాయడం
..చదవడం ఇష్టం - ప్రకృతి ..ప్రపంచం -
సంగీతం -కవిత్వం - రాతలు గీతాలు -
కొన్ని జ్ఞాపకాలు ..మరకలు..మెరుపులు
..గురుతులు
కవితలు..వ్యాసాలు..వార్తలు..వాస్తవాలు
..కథనాలు ..
జనమే జెండా ప్రజలే ఎజండా ..



https://www.facebook.com/palamuru.bhaaskar
bhaasskar99@gmail.com, bhaasskar@yahoo.com
Ph: 7386193631, 9059161817


ప్రపంచం..
నిదురలోకి జారుకున్నప్పుడు
మనుషులంతా
దేహాల పరిష్వంగాలలో ఓలలాడుతూ
కోరికల వర్షంలో జోగుతున్నప్పుడు
ఇతను మాత్రం..
లోకపు మార్మికత్వాన్ని చూసి
నవ్వుకుంటూ నిలుచుంటాడు..!

అంతిమ సంచారంలో సైతం
ప్రేయసితో చితిమంటల్లో కలిసి పోదామనే
ప్రేమికుడు.
మూసుకున్న కనురెప్పల వెనుక
ఎన్ని కథలో..
ఇంకెన్ని సన్నివేశాలో..
కంటి చివర
కన్నీటి చుక్క నిరీక్షణ..
ఈ కవిది
మట్టిని ప్రేమించని వాడు
మనిషేకాడు అంటుంటాడు

కవితత్వాలు

యశస్వి

ఒక్కమాట

# భార్గవి జాలిగామ


పుట్టినది: సెప్టెంబర్ 16
నివాసం: పద్మావతి కాలనీ,
నల్గొండ
గృహిణి





https://www.facebook.com/bhargavi.jaligama.5
email: bhargavijaligama@gmail.com
blog: http://lalithadhrithi.blogspot.in/
Ph: 8985924377


కళ్ళముందు కాంట్రాస్ట్ కలలా..
బాల్యం బిక్కు బిక్కుమంటూ
కాలాన్ని కప్పుకుని నిద్రపోయినప్పుడు..
ఎదలో నాటుకున్న కొడవళ్ళు దాటుకుంటూ
నిద్రలేని రాత్రులెన్ని ధారపోసిందో..
అమ్మతనం అంటే తెలుసుకుందామని

చుక్కల్లో చిక్కుకున్న చూపుల్లో
రెక్కలున్న సీతాకోక చిలుకలు
భార్గవివే!!

రంగుల వసంతం
పూసుకున్న తలపుల్ని..
తనకు తాను పాదు చేసుకుని
నీరు తోడుకున్న మొక్కల్ని..
కాలంలో చెదిరిపోయిన
సంతకం కింద నవ్వుల్ని..
అందిస్తుంది జాలిగా
మనుషుల మనసులు
తెల్ల కాగితాలైపోవాలని...

ఒక్కమాట

# భాస్కర్ కొండ్రెడ్డి

పుట్టినది: మార్చి 19, 1973
స్వస్థలం: కనిగిరి,
ప్రకాశం జిల్లా
వృత్తి: ఉపాధ్యాయుడు
అదను చూసి పదునుగా గుచ్చుకునే
వ్యంగ్యం, అభివ్యక్తి ఇతని కవితా
కరవాలపు మిరమిరలు



https://www.facebook.com/bhaskar.kondreddy
treescienceclub@gmail.com
bhaskarkondreddy@yahoo.co.in
bhaskar321.blogspot.in
Ph: 9490990841

జ్ఞానం వెల్లువెత్తి
వాక్యం ఉప్పొంగుతున్నప్పుడు..
తనమాట మనదంటాడు

కవిత్వమై మురిపిస్తాడు.
కవిత్వం కన్నా మనిషికే విలువిస్తాడు.
సందర్భాన్ని బట్టి అన్నింటిని అభిమానిస్తాడు,
పరిస్థితిని బట్టి  అనుమానిస్తాడు,.
వీలును బట్టి ప్రశ్నిస్తాడు,..

సాధ్యమైనంత వరకు
మనతో సంభాషిస్తాడు
లేదా ఫన్నీగా..
సుబ్బులు బుగ్గల్లోకి దూకేస్తానంటాడు..

ముఖహృదయ భావనలు
అక్షరాలుగా మారే,
ఓ నిరంతర ప్రక్రియను
తరచి తరచి చూస్తూండే..
ఒక అన్వేషి.. విశ్లేషి..
హితైషి.

యశస్వి

కవి సంగమం

ఒక్కమాట

## భవాని ఫణి


పుట్టినది: జూలై 25,
వివాహం: నవంబరు 6, 1997
ఊరు: లక్ష్మీ పోలవరం
ప్రస్తుతం ఉంటున్నది బెంగళూరు
గృహిణి





https://www.facebook.com/bhavani.phani.3/
vhssaketh@gmail.com
http://kavitalokam.blogspot.in/


రెక్కలు తొడిగిన చిరుగువ్వలా
తన కోసమే రూపుదాల్చిన
విశాలమైన ఆకాశం ఈ జీవితం అనుకుంటుంది.
ఆకాశం కొమ్మలు ఊపి
వెలుగు చినుకుల్ని రాల్చినట్టుగా
అమృతంలో కలాన్ని ముంచి
అనుభూతుల్ని విదిపినట్టుగా
మేఘాల్ని పువ్వులుగా మార్చేసి
మాలలు కడుతూ
వెన్నెల్ని బుట్టల నిండుగా నింపి
పంచి పెడుతూ...
దిగులు మేఘాలను తేలిపోనిస్తూ..
అందమైన ప్రణయ కావ్యాలు రచిస్తుంది

హృదయపు నిర్మలత్వాన్ని మాత్రం
పోగొట్టుకోకూడదన్నదే.. ఆత్మఘోష.

పదిమంది దాహాన్ని తీర్చడానికి..
మనసు తటాకాన్ని
కరుణతో నింపిఉంచుతుంది
ఈమెకి మనకీ కవిత్వం
స్నేహ ఫలాల్నే అందిస్తుంది.

కవితత్వాలు

కవి సంగమం

ఒక్కమాట

# బూర్ల వెంకటేశ్వర్లు


పుట్టిన తేది: 26 ఆగష్టు
తెలుగు లెక్చరర్,
ప్రభుత్వ డిగ్రీ & పి.జి. కళాశాల,
గోదావరిఖని
`యువకవిమిత్ర` బిరుదు
రచనలు:  వాకిలి, పెద్ద కచ్చురం కవిత్వ సంపుటాలు,
రంగుల విల్లు(నానీలు)
పలు పురస్కారాలతో పాటు..రంజని-కుందుర్తి ఉత్తమ కవిత అవార్డు 2010 పొందారు





http://facebook.com/Boorla
venkateshwarluboorla500@gmail.com
venkateswarluburla500@gmail.com
Mobile: 9491598040.


అర్థాంగి మొదటి చూపులో..
పునీతమయిన కొండ..
తన హృదయం చుట్టూ సహచరినే
జలజలపారే నదిని చేసుకున్నాడు ఈ వెంకన్న..
ఇతని పూరిపాక
బంగారు కాంతితో మెరిస్తే వింతా!!

మానవుణ్ణి మందస్మితుణ్ణి చేసే కవిత కోసం
దోసిట పూలు పట్టి నిల్చున్నాడు..
పుటం పెట్టే కవిత కోసం దివిటీ పట్టాడు..
వేల టన్నుల నిర్భయాన్ని
శ్రమ గుడిసెలో
దీపమై వెలిగించాలని..
రాబోయే ప్రతి ఉదయంలోనూ
కొత్త సూర్యులను కనాలని..

మానవతను మేల్కొలపడం కోసం,
ప్రజాపక్షం వహిస్తూ
సకలాధిపత్యాలను
ధిక్కరిస్తూ..

ఒక్కమాట

# బివివి ప్రసాద్

పుట్టిన తేది:  21 నవంబరు
ఆరాధన, నేనే ఈ క్షణం, ఆకాశం
వచన కవిత్వ సంపుటులు
దృశ్యాదృశ్యం, హైకూ, పూలురాలాయి
హైకూ సంపుటులు
తెలుగునాట ఉత్తమ హైకూ కవులలో
ఒకరు.
ఆకాశం సంపుటికి ఇస్మాయిల్
అవార్డుతో సహా మూడు అవార్డులు
పొందారు.




http://bvvprasad.blogspot.in
Prasadbvv1@gmail.com
Ph: 9032075415


అలంకారాలు లేని అక్షరాలకు
వ్యాపకశక్తి ప్రసాదించినవాడు.

సూదిమొనకు సున్నితత్వం అద్దేవాడు..
ప్రేమను పదాలతో పంచేవాడు..
చీకటిని ఓపిగ్గా బుజ్జగిస్తూ...
పూలతావితో కలిపి
వెలుతురు బలాన్ని కిందికి దించి
మనకు ఆకాశాన్ని అందిస్తాడు.

జీవితంగట్టున
ప్రశాంతంగా నిలబడి చూడమని
బోధిస్తున్నాడు..

ఆలోచనల పునాదుల్ని కుదిపేస్తాడు..
ఆవేశపు అలజడిని కరిగించేస్తాడు.
పూలు రాలినట్టు నవ్వుతాడు

యశస్వి

కవి సంగమం

ఒక్కమాట

# సి.వి. శారద

పుట్టినది: ఫిబ్రవరి 5
వృత్తి - ఎ.పి.మోడల్ స్కూల్స్ లో
టి.జీ.టి. సైన్స్,
మైసూరు భారతీయ విద్యాభవన్ లో
వయోలిన్ జూనియర్ శిక్షణ,
వాలీబాల్ రీజినల్ ప్లేయర్,
ఇంగ్లీష్-తెలుగు దుబాసి,
వ్యాపకాలు రచనా వ్యాసాంగాలే
నవంబరు 18, ఆంధ్రజ్యోతి- వివిధ;
సాహిత్యపేజీలోని నేటితరం 'నెట్'
కవిత్వపు మచ్చుతునక.



https://www.facebook.com/swamissarada
http://sharadawith.blogspot.in/
cvsaradarie@gmail.com
Mobile: 9603694916

ఎదుట విపంచి, బయట ప్రపంచం..
చూస్తుండగానే ఆకాశం
అంబువుని హత్తుకున్న దృశ్యంలో,
నీలాలు కరిగి కలిసినప్పుడు ఈ మనసు మురుస్తుంది.

వేసవిలో చల్లని చినుకులు
వెన్నెలలో వెచ్చని పరుపులు
లేప్రాయపు జ్ఞాపకాల్లో బాలమిత్ర కథలు
కమ్మని కలలేవో పులకల కౌముదిలోకి
ఆహ్వానిస్తున్నప్పుడు..
ఊసుల రెక్కలు ఊపేస్తూ సీతాకోక చిలుకల చప్పుడు
గుసగుసల పూల వాసన;
గుమ్మరించిన ఏకాంతం కలగలిపి రాస్తుంది శారద.
అబద్ధాన్ని అనూహ్యంగా బజారు కీడ్చి,
నిశబ్దాన్ని బాహాటంగా బద్దలు కొట్టి,
రాజకీయ భుజంగాల కోరలు పీకి,
క్రియాశీల తురంగాల కళ్ళెం లాగే కొత్తసూర్యుడు
శారదరాత్రుల్లోంచి ప్రభవిస్తున్నాడు.
చెరువు గట్టుకి చెప్పకుండా తీసుకెళ్ళే
జ్ఞాపకాల చిరునవ్వులు
ఇప్పుడందరి పెదాలపైనా విరబూస్తున్నాయి.
గూడొదిలిన పక్షుల రెక్కల చప్పుళ్ళు
ఇక గుండె నిండా వినిపిస్తాయి



కవితత్వాలు

ఒక్కమాట

# చాంద్ ఉస్మాన్


పుట్టినది: జూలై 20, 1984

వివాహం: ఆగస్టు 20, 2008

నివాసం: అల్వాల్, హైదరాబాద్

స్వస్థలం: విశాఖపట్టణం

ఫెంటోల ద్వారా కవితాయానం ఆరంభం

నవంబరు 18, ఆంధ్రజ్యోతి- వివిధ;
సాహిత్యపేజీలోని నేటితరం 'నెట్'
కవిత్వపు మచ్చుతునక.





http://facebook.com/chandpaul
chandpaul143@gmail.com
8096661170


మది కొమ్మలను
రెండు మాటలతో తాకుతాడు...
ఇతని మేఘాలు ఏకకాలంలో..
ఒకటి కన్నీటి  బిందువులనూ..
మరొకటి చిరునవ్వులనూ రాలుస్తాయి
నలిగిన శరీరంలో కూడా
నలగని మనసుంటుందని
అది ప్రవహిస్తే ఎడారి కూడా సంద్రమవుతుందని
తెలిసినవాడు, తెలుపగలిగినవాడు.

ఊరి చివర గుడిసెలు ఆకలి మరిచి
నిజంగా వెన్నెలను గుండెల్లో నింపుకొని
రాత్రిని వెలిగించడం చూడాలనుకుంటున్నాడు
సగటు భావావేశపు హృదయంలో
నిజమైన కవిత్వమై,
కదల్చబడని మహావృక్షంగా  పాతుకుపోతాడు.
నిజమైన కవిత్వంతో ఉషోగీతం వెలిగిస్తాడు..
బతుకు సాక్ష్యంగా మిగిలిపోతాడు
చెట్టుకు వ్రేలాడుతున్న
తడి ఆరని కాగితాలు వర్షిస్తున్నాయి నీ ప్రేమను
ఈ కవిత్వంలో లోకం
ఒంటరితనాన్ని కోల్పోకతప్పదు.

ఒక్కమాట

# చంద్రశేఖర్ వేములపల్లి

పుట్టినది: ఏప్రిల్ 11
కలం పేరు: చంద్ర
consultant and adviser for
Non-conventional energy



https://www.facebook.com/Chandra.Vemulapally
http://vemulachandra.blogspot.in/
Ph: 9989654454
email:vemulachandra@gmail.com

`ఒకే పుస్తకం, రెండు సంపుటాలు
నీవూ, నేనూ!'

`ప్రేమ ఒక విషయం కాదు,
అనుభూతి చెందేందుకు..
ఇచ్చి పుచ్చుకునేందుకు'..

'నా ఆవేశం గూడులోంచి,
రెక్కలు విచ్చుకుని
ఎగురుతూ నా పాట నేనే పాడాలి
స్వేచ్ఛగా, స్వేచ్ఛాజీవుల కోసం పాడాలి
ఒక ప్రేమ గీతం!' అంటారు
చంద్రశేఖర్ వేములపల్లి
ప్రేమ భావనలన్నీ
ఒక్కసారిగా గుమ్మరించి
మనం ఉక్కిరిబిక్కిరి అయితే
చూడాలని,

వెచ్చదనం తగిలే వరకు
తియ్యని కలలు కనాలని,
ఆ కలల తోటలో
అన్ని ఆందోళనలను
వదిలివేయాలని..

యశస్వి



కవితత్వాలు

కవి సంగమం

ఒక్కమాట

## చింతం ప్రవీణ్

పుట్టినది: నవంబరు 10, 1986
తెలుగు పరిశోధనా విద్యార్థి
కాకతీయ విశ్వవిద్యాలయం
వరంగల్
కవితా సంపుటాలు: షాడో, నెగడు



https://www.facebook.com/praveenpoet
Ph: 9346886143

`శిథిలమౌతున్నా సరే..
శిరస్సెత్తి నిలబడాలి.
నమ్మకాలు కోల్పోతున్నచోటే
నమ్మకమై జీవించాలి'
ఇది ప్రవీణ్ సందేశం

పీడితులకు ఇతని పిడికిలిబిగి భరోసానిస్తుంది అందుకే
ఆయుధాన్ని త్యజించి అక్షరాన్ని చేపట్టాడు

మనసును గాయపరిచి
కన్నీటి సునామీలు సృష్టించే వాస్తవం కన్నా
నటనే జీవం పోస్తుందనీ..
కొరడా చేపట్టే హస్తాలు మారుతున్నాయ్ గానీ
నెత్తురు చిందించే శరీరాలు మారట్లేదనీ
తెలుసుకున్నాడు.

వర్తమానంలో నిలబడి
గతాన్ని చూస్తున్నాడు.
జ్ఞాపకాల పునాదిపై
శూన్యంలోకి ప్రసరిస్తున్నాడు



కవితత్వాలు

యశస్వి

ఒక్కమాట

# సి వి సురేష్


స్వస్థలం: ప్రొద్దుటూరు, కడప
వృత్తి: న్యాయవాది
గతంలో ఆంధ్రభూమి, డెక్కన్ క్రానికల్
పత్రికలలో పాత్రికేయ అనుభవం
వాసవీదళ్ పత్రిక ప్రధాన సంపాదకులు





https://www.facebook.com/suresh.advct
cvsuresh143@gmail.com
http://cvsureshpoetry.blogspot.in
Ph:9642867238


ఒక్కో జ్ఞాపకం.. వేదన
తలుపు తడుతుంటుంది..
అట్టడుగు రాతి పొరలు కదలినట్లు..
ఓ ఆలోచన
మెదడుని చీల్చుకుంటూ
కవితకు పురుడు పోస్తుంది.

పదాల్లో మందుగుండు నింపాలని
ఏడుస్తున్న జ్ఞాపకాలని ఓదారుస్తూనే
నిప్పుకణికలాగ మారిపోవాలని అనుకుంటాడు

సురేష్ మనసున..
అసంకల్పిత భావోద్వేగాలకే పట్టాభిషేకం
ప్రేమాభ్యంగన స్నానం

గాలిపటానికి స్వప్నాన్ని కట్టి..
భూమ్యాకాశాలను
ఆశలదారంతో  కలపాలనే
ఆలోచనల పసితనం.

మరో ప్రపంచాన్ని సృష్టించే ధీమాతో!
ఈ కలం పురుడుపోస్తూనే ఉంటుంది.

యశస్వి

కవితత్వాలు

ఒక్కమాట

## చైతన్య శంకర్


పుట్టినది: ఏప్రిల్ 30,
వివాహం: ఫిబ్రవరి 5
స్వస్థలం: గూడూరు
ప్రస్తుతం: ఖాజీపేట, వరంగల్
వృత్తి: ఫ్రీలాన్స్ ప్రోగ్రాం డైరెక్టర్,
టెలివిజన్ రంగం- వినోదమాధ్యమం


తీరం దాటబోతున్న నాలుగు
కెరటాలలో ఒకటి
(మిత్రులతో కలిసి కవితా సంచిక
తెచ్చేపనిలో ఉన్నారు)




https://www.facebook.com/venichaitu
Ph:8801539365


అన్యాయాన్ని సహించలేడు..
ఆవేశాన్ని ఆపుకోలేడు..
కాగితాలపై కొలువుతీరిన అక్షరమై
ఆవిష్కృతమౌతాడు!

కులమతాలను వెలేస్తాడు,
రాజకీయాలను నిలేస్తాడు
డైరీలో చిరిగిపోని పేజీలని
మనసులో నింపేసుకుని..
కన్నీటిన స్నానాలు చేస్తుంటాడు ,

గతాన్ని తవ్వుకుని తప్పుచేస్తాడు
ఇతనిలోని ప్రేమికుడు..
ఆకలిని చూస్తాడు
ఇతనిలో భావుకుడు..

క్రాంతికిరణాల నిఖిల చైతన్య స్రవంతి..
సాగర ఘోషను దాటి
ఉదయించిన బాలుడు
ఈ భానుడు.

# ఒక్కమాట దాశరాజు రామారావు

ప్రాథమిక పాఠశాల విశ్రాంత
ప్రధానోపాధ్యాయులు
రామచంద్రాపురం, కరీంనగర్ జిల్లా

గోరుకొయ్యలు 2001
పట్టుకుచ్చుల పువ్వు" 2012
వీరి కవితా సంపుటాలు



https://www.facebook.com/dasaraju.ramarao
Ph:9618224503

వెన్నెల కురుస్తున్నది..
చంద్రుణ్నెవరో గాయపరిచిండ్రు..
నీకు తెలుస్తున్నదా!
సోయిల వున్నవా!!

దర్గా మీద వాలిన కబూతర్ కంట్ల బుగులు
ఒకసారి జీవితానికి లాగిన్ అయి చూడు,
కన్నా...!
పాళీ చిట్లిన చోట
దాసరాజు రామారావుని
యాద్ చేసుకో..
తెలంగాణా గోస వినిపిస్తది..
ఆగిన చోటనే
పదమల్లడం మొదలు పెట్టావనుకో..
నిబద్ధతే నీకు లక్ష్యమై కనిపిస్తది

ఆకాశంల  గోరుకొయ్యల పొద్దుకాడ
చుక్కలు మబ్బులు కలగలసి
తెలంగాణ రాష్ట్రాన్ని బొమ్మకట్టిస్తయ్;
చెట్టుమీద పిట్టలు
రాష్ట్రగీతాన్ని ఆలపిస్తాయని
భవిష్యత్తు చూస్తున్నట్లు
ఆశాభావంతో చెబుతున్నాడు

కవి సంగమం

ఒక్కమాట

# దేశరాజు

పుట్టిన తేదీ: జులై 25
పేరు:దేశరాజు రవికుమార్
ఊరు:హైదరాబాద్
వృత్తి: జర్నలిజం TV9 లో
నివాసం: ప్రశాంత్ నగర్, ఉప్పల్,
హైదరాబాద్

పుస్తకం: ఒకే ఒక్క సామూహిక
స్వప్నావిష్కరణ - కవితా సంపుటి
(2000)
`దేరా' పేరున పుస్తక సమీక్షలు వివిధ
పత్రికలలో..



https://www.facebook.com/desaraju
poetdesaraju@gmail.com
ravikumardesaraju@gmail.com
Ph: 9948680009

దట్టమైన పొగమంచులా
కమ్ముకున్న ఉదయంలోకి..
పొగడపూలలా
పొడుచుకొచ్చిందో గొంతు..

ఆక్రోశం హఠాత్తుగా తెగబడుతుంది..
"మూలాల్నీ, మూల పురుషుల్నీ..
మక్కెలిరగతన్ని మట్టిలో కలిపెయ్.."

జీవితపు రిమోట్ను సెకన్ల ముల్లుకు తాకట్టుపెట్టి
వర్తమానంలో మాత్రమే బ్రతికేవారికి
సత్యం వ్యంగ్యమై ధ్వనిస్తోంది.

గుండె కొట్టుకోడానికీ,
కళ్లు చెమ్మగిల్లడానికీ..
శరీరం స్పందించడానికీ
మధ్య దూరమెంత?
గేటుపై వాలిన పిట్టల్ని అడుగుదామా!
దేశరాజు కవితల్ని చదువుదామా!!
జీవన సైకతతీరపు వైశాల్యాన్ని..
తగ్గించే
వెచ్చని తరంగాల్లో తడిసి తాండవమాడదామా!
కవీ! పేకప్ నాట్..నెవర్

యాకూబ్



కవితత్వాలు

ఒక్కమాట

# గౌరీలక్ష్మి అల్లూరి


పుట్టినది: జూలై 22, 1970
ఏ.పి.ఐ.ఐ.సిలో డిప్యూటీ జనరల్ మేనేజర్
తొలి కథాసంపుటి 'మనోచిత్రం' (1997)
ఊహలపల్లకి నవల (1998)
ఆంధ్రభూమి మాసపత్రిక అనుబంధంగా వసంత కోకిల నవల (2003)
నిలువుటద్దం కవితా సంపుటి, భావవల్లరి కాలమ్స్ సంకలనం (2008),
2012లో అంతర్గానం నవల వెలువరించారు





https://www.facebook.com/gourilakshmi.alluri
Ph: 9948392357


లోకం లో నవ్వులు విరబూయాలని ..
విశ్వంలోని ప్రేమనంతా రంగరించి ఇవ్వాలని
ఓ అంతర్గానానికి  ఆరాటం..
వ్యవస్థాహంకారంపై కోరుతుందీ కలం..
విస్ఫోటనాగ్రహాల పోరాటం
ఆత్మసాక్షిగా..
వాస్తవ వ్యధల్లో కలల్ని
నంజుకుంటూ జీవించే అమ్మ..
కఠిన నిజాలు ఆత్మని చేదు చేసినా
ఆమె చేసేది ఓ తీపి హెచ్చరికే..

కలనూ ఇలనూ జోడెడ్లుగా మలిపి..
సమ తూకం చేస్తూ
బతుకు బండిని నడిపే
జన్మ జన్మల విస్తృత యాత్ర ఈమెది..
చిరునవ్వు ఈమె చిరునామా
ఆ నవ్వు కోసమే కాదుటోయ్
ఆత్మీయంగా మాటలల్లుకునేది...
ఆజన్మాంతం..
మధురంగా స్నేహించేది...
అంటుంది.



కవితత్వాలు

కవి సంగమం

ఒక్కమాట

## గుబ్బల శ్రీనివాస్


పుట్టినది: ఏప్రిల్ 29, 1977
వృత్తి: దర్జీ
1994 నుంచి కవిత్వం రాస్తున్నారు
మానసవీణ 1999
అంతర్మథనం 2013 వీరి
కవితాసంపుటాలు
స్వస్థలం: గుడిమూల, సఖినేటిపల్లి
మండలం, తూర్పుగోదావరి
వ్యాసాలు, కవితలు
ఆంధ్రభూమి, మయూరి
వారపత్రికలలో ప్రచురితం





https://www.facebook.com/gubbala.srinivas.752
http://writersrinivas.blogspot.in/
Ph:095 02 276777


ఎన్నాళ్ళు ఎన్నేళ్ళు? మీకీ కన్నీళ్లు ?
అంటూ యుద్ధం ప్రకటించమంటాడు..
తెరచాప పరదాలను చీరగ చుట్టి..
ఏటవాలుగా ఏటినీటిలో ఎదురీదే నావలా
సాగిపోమంటాడు..

ఆకలిని మించిన ఆయుధం లేదంటాడు ..
మాట్లాడే జంతువులకే
అంటరానితనాల మంటలంటాడు..

కట్టడాలకు జీవంపోసే
కార్మికదేవుళ్లను పూజిస్తున్నాడు..
'బాధలన్నీ గొయ్యి..తీసి పాతి పెట్టెయ్ ..
కష్టాలన్నీ..ఇష్టాలుగా మలచుకో..
వుంటుంది నీవెంటే హాయి' ..అంటూ..
అంతరాత్మతో కలిసి చెబుతున్నాడు
కోసిన గొంతుల.. అంతులేని కథలు
మా గుబ్బల శ్రీనివాసు.

# ఒక్కమాట జివిఎస్ నాగేశ్వరరావు


పుట్టినది: జూన్ 20
జవహర్ నవోదయ విద్యాలయంలో
SUPW ఉపాధ్యాయులు, విశాఖపట్టణం.
సిలికానాంధ్రా సుజనరంజని పత్రికలో
ఏడాదిపాటు మెరుపు కవితలు శీర్షిక
నిర్వహణ. రెండు సార్లు హంసిని ఉగాది
అవార్డు
2013 సుజనరంజని ఉగాది అవార్డు
కౌముది, పొద్దు, వాకిలి పత్రికలలో
రచనలు చేస్తున్నారు.
పియర్సన్ ఇండియా వారి Special
teacher అవార్డు 2012 అందుకున్నారు





https://www.facebook.com/gvs.nageswararao
mail: gvsnrao008@gmail.com
Ph: 9652192929


కిట్టయ్య నవ్వులా
జగమంత నవ్వాలంటారు
ఆనందంలో..
లేతబుగ్గల మీద 'లావా' చారిక చూసి
బరువెక్కిన బావి గుండెలా
కన్నీరవుతారు.. ఆవేదనలో..

గుండెకి తడి తగలాలని,
సముద్రాన్ని గుండెల్లోకి ఒంపుకుని,
నదితో కలిసి నాలుగడుగులేస్తున్నారు.

వీరి దుఃఖం
ధైర్యానికే.. జన్మనిచ్చిన అమ్మ

ఆడపిల్లల పెదాలమీద కదిలే చిరునవ్వు..
రెపరెపలాడే జాతి పతాకానికి సరి సమానమని
దిక్కులదిరేలా..చాటింపు వేయిద్దామంటారు
పదికాలాల పాటు నిలబడే కవిత్వానికి
దాఖలా వీరు.

ఒక్కమాట

# హరికృష్ణ మామిడి

పుట్టినది: 21, అక్టోబరు 73,
శాయంపేట,పెరిగినది: వరంగల్‌లో
వృత్తి: రాజీవ్ విద్యామిషన్ స్టేట్ కోర్డినేటర్,
ప్రవృత్తి: సాహిత్యం, సినీ విశ్లేషణ
2009 కి గాను ఉత్తమ విమర్శకుడిగా రాష్ట్రప్రభుత్వ నంది పురస్కార గ్రహీత
పలు టీవీ షోల రూపకర్త, రచయిత.
`ఒంటరీకరణ', `మళ్ళీ మొదలయ్యే వాక్యం', `సలిమంట' కవిత్వ సంపుటాలను సిద్ధం చేస్తున్నారు.
.



https://www.facebook.com/harikrishna.mamidi
http://www.harikrishnamamidi.com
manggmoodspoems.blogspot.in
harikrishnam2110@gmail.com
Ph: 9908844222

కన్నీరు... ఓ యూనివర్సల్ లాంగ్వేజ్!
మట్టి...దానిలోని అచ్చులు!
మనుషులు..హల్లులు!
పోరాటం...దాని గ్రామర్!
తిరుగుబాటు...దాని ఛందస్సు!
సాధన...దాని వాక్యం!
నేను ... అది రచించిన కావ్యం... ! అంటారు హరికృష్ణ

దివారాత్రుల శూన్యతని జయిస్తూ..
అనుభవాల అనలంలో..
శతాబ్దాల నుంచి తెలిసిన ప్రయాణమే
సరి కొత్తగా చేస్తున్నారు

కన్రెప్పల వెనుక జ్ఞాపకాల చిత్రాలు
అంటుకట్టిన కలవెన్నెల విల్లు ఇతని బంగారు
ఆ ప్రేమ పరుసవేది !!
అనుమానమో.. అంతర్దర్శనమో
తెలంగాణాయే.. ఆకాంక్ష
కొత్త సాలుకు వెలుగురేక.
జెండాగా ఎగిరిన అచ్చరం యాదితో పాటు,
ఎన్నో సినిమా కతలు చూపిస్తున్నారు
గడిచిన కాలపు మెరుపుల్ని
చేతుల్లో ఒడిసిపట్టుకుని..

కథా సంగమం

ఒక్కమాట

**Humorist N Humanist**

## వర్చస్వి

పుట్టినది: ఆగష్టు 25
పేరు: లక్ష్మీనారాయణ వర్చస్వి
కేంద్రీయ సీమా శుల్కవిభాగంలో
ఉద్యోగం. కార్టూనిస్టు, కవి, కథకులు.
నార్ల ఫౌండేషన్ వారి పురాణవైరాగ్యం
పూరణలో విజేత-1993
వర్చస్వీయం 1997 లో కథా సంకలనం
ఇష్టాలు:అక్షరాలు, అభ్యుదయం,
అరుణోదయం
అయుధాలు: కలం, కుంచె, క్రోక్విల్
ఈ పుస్తకం తొలి పేజీల్లో
నా ఈప్రయత్నాన్ని మీకు వివరించినది..
వీరే



https://www.facebook.com/varchaswi.laxman
varchaswi4u@gmail.com

ఏపిచ్చి పిచ్చుక కంఠం రెచ్చ గొడితే
ఎప్పుడు ఎక్కడ
నాలుగు కవితాచినుకులుగా రాలుతుందో
తెలీని మేఘం! వర్చస్వి.

గద్దలు తిరగని రాజ్యాలని ఆశించే వెర్రి అన్న
హృదయకుహరంలో స్నేహం
హాయిగా వీస్తున్నప్పుడో..
గుండెను చెండాడుతూ
బాధ తీయగా కోస్తున్నప్పుడో..
ప్రభవిస్తాడు కలానికీ, కుంచెకీ తేడాలేదంటూనే..
నవ్య వర్ణంగానో! కొత్త పుస్తకంగానో !!
సాహితీ వినువీధుల్లో విహరించే
నక్షత్ర చాపం, అక్షర గవాక్షం

ఓ సన్నటి కన్నీటి తెర
దృశ్యాదృశ్యంగా
ఎగిరెగిరి పడుతోంది! అదుగో!!

ఇతని చినుకుపాట
ఇప్పట్లో వదిలేలా లేదు



కవితత్వాలు

యశస్వి

## ఒక్కమాట జగదీష్ యామిజాల

పుట్టినది: డిసెంబరు 28, 1954
మద్రాసులో
పుస్తకపఠనం పై మక్కువ ఎక్కువ
నివాసం:హైదరాబాద్
30 సం.లు పాత్రికేయులుగా
అనుభవం,
పిల్లలు, ప్రేమ వీరి కవితావస్తువులు
బుజ్జాయి పత్రిక ఎడిటర్
సమయస్ఫూర్తి పేర
తన ఇంటి చిన్నారి సమయ పై ఓ
పుస్తకం వెలువరించారు



https://www.facebook.com/jagadish.jaya
https://www.facebook.com/pages/Yamijala-Bhaavaalu/328098467334455
Ph: 09704539434

మొదటి బిడ్డ, రెండో అమ్మ, చివరి ప్రేయసి
ప్రేమలో తడిసే ఒక అందమైన వానచినుకు..
దుష్టచర్యలన్నీ ఏదో ఒకరోజు
అంతమవుతాయనే నమ్మకంతోనే ఉంటారు
'ప్రకృతిని చదువు , శాసించక శ్వాసించు ,
అనంతరం రాయడం మొదలుపెట్టు..
దాహమేసినప్పుడల్లా' అంటారు యామిజాల జగదీష్

ఎంచక్కా వీరి కవిత్వపువ్వుల్లోని మకరందాన్ని
జుర్రుకునే తేనెటీగలమైపోదాం..
కన్నీటిబొట్ల ప్రేమలో తడిసే ఒక అందమైన వాన
చినుకు మాత్రమే అనగలదు..
'ఎడబాటు తర్వాతే తెలిసింది..
కలిసుండి..గొడవ పడటమే సుఖమని'
..... అలసిపోని ఈ జీవితాన్ని ఇంకా ఎదుర్కోవాలి
దాని దారిలో పోనిచ్చి
బతుకుని ముగించడమే అసలైన సాహసం కదా!

విత్తనం లాంటి ప్రయత్నాన్ని ఆలోచనల్లో
నాటుతూ..మనిషిగ మాయమై
చిన్నారి మనసై పోదాం అలసిపోక
జీవితాన్ని ఇంకా ఎదుర్కోవాలి పద!

యశస్వి

# జగతి ధాత్రి

Faculty of English, Psychology
in College of education,
Visakhapatnam
Freelance Writer & Translator



https://www.facebook.com/jagaddhatri
dhaathri.dhaathri9@gmail.com
Ph: 9502897614

తనదైన ఒక ముద్ర
మిగాల్చాలన్న స్పృహ తో..
ఆత్మావలోకనం,
సమాలోచన చెయ్యగలిగే
సంసిద్ధతా ప్రయత్నం

ధరిత్రి లోంచి మొలకెత్తిన
జీవన విత్తనాన్ని.. జీవిత కధనాన్ని
పంచుకోవాలనే అంతర్యుద్ధం.
కోరుకున్న ...మనసు
పూజించే అనురాగానికి
అన్యాయం చెయ్యద్దని
ప్రతి హృదయాన్నీ వేడుకుంటూ..
రంగురంగుల పతంగ్ చేసే
జీవిత ధ్యానం !!!

అంతరాంతరాళంలో
ఘనీభవించిన
ఓ మంచినీటి ముత్యాన్నివరించే
ఉదయారుణకిరణాల
సూర్య తిలకం..
ఆమె జగద్ధాత్రి

# జయారెడ్డి బోడ

ఒక్కమాట

ఊరు: పోరుమల్ల , మేడిపల్లి,
కరీంనగర్ జిల్లా
వృత్తి: వ్యవసాయం
ప్రస్తుతం: UAE లో ఉంటున్నారు

ఉపాధి అవకాశాలు లేక గల్ఫ్ దేశాల వెతలు ఇతని కవితల్లో ఎడబాటు ఎడారులతో తొంగిచూస్తుంటాయి.



https://www.facebook.com/jayreddyboda
jayreddyboda@gmail.com.
Ph: 00971557813847

చెదరని చిరు నవ్వే
దేశం వదిలిన స్నేహం పెదవులపై
ఉదయించాలన్న ఆశ..
రెక్కల కష్టాన్ని నమ్మినవాడు
శ్రమకు వారసుడన్న వాస్తవం..
కలిసి మోస్తున్నాడు.

కలనైనా ప్రేమతో కలిసి
అజరామరమై జీవిస్తున్నందుకు
అనంతానుభూతి వ్యక్తం చేస్తున్నాడు.

సోమరుల్లేని రాజ్యాన్ని,
భ్రూణహత్యలు లేని నవభారతాన్ని చూడాలని..
వేయి గుండెల ఊపిరిని
నిలిపి ఊదిన శంఖారావంలో
కొత్త తేట 'తెలుగు వంతెన' నిర్మించుకుందామని..

కవిత్వాన్ని అమృతంలా సేవిచుకుంటూ..
హృదయాన్ని రసభరితం చేసుకుంటున్న
జయరెడ్డి ఎవరి నూకలు వాళ్ళే
పండించుకోవాలంటాడు

ఒక్కమాట

# నాయుడుగారి జయన్న


పుట్టినది: 5 ఏప్రిల్ 75
ఊరు : గద్వాల్, మహబూబ్‌నగర్
వృత్తి: ఉపాధ్యాయుడు,
స్కూల్ అసిస్టెంట్ (తెలుగు)
జిల్లాపరిషత్ హైస్కూలు, ధరూర్
వచన కవిత్వంతో పాటు
ఆటవెలదులను రాసి
ఆలపించే కలం, గళం





https://www.facebook.com/jayanna.naidugari
http://naidu9962.blogspot.com
jayanna9962@yahoo.com
Ph:098 85 217819


చూపుడు వేలును
ఎదుటివాడి గుండెలోకి
కస్సుక్కున దించె కవిత కాదితనిది..
కడపు లోన పేగులు మెలిపెట్టి,
కడుపులోకి కాళ్ళు ఉండ జుట్టి,
పస్తుపడుకున్నవాడికి
తన గిలుక చప్పుడు గీతంతో
మేల్కొల్పే ఊట బావి.

కవిత్వాన్ని తిని, తినిపించి
ఆకలి తీరుస్తాడు.
'కంటిలోన గింత కరుణలేని మనిషి..
మనసులోన కొంత మంచి లేక మనిషి యెట్లు యవును
మానుయవును గాని' అంటాడు.
మంచిని పంచే మనుషులు కొందరే ఈ జగాన..
నీలా జయన్నా!
జయుడి మాట నిజమని
జాబిలమ్మేనా ఒప్పుకునేది!!
నడక నేర్వాలని తపించే పసివాడివి కావు !

కవిత జెప్పి
దుఃఖ కడలి దాటించడానికి
చీకటి పై విసిరిన ఆటవెలది వెలుగువి.

యశస్వి

కవి సంగమం

ఒక్కమాట

# జయశ్రీ నాయుడు


పుట్టినది: ఆగస్టు 29
ఆంగ్ల భాష అధ్యాపకురాలు
నారాయణ జూనియర్ కళాశాల,
నారాయణగూడ,హైదరాబాద్





https://www.facebook.com/jayamurli
jayasmurali@gmail.com
Ph: 9030012030


ఎన్ని రాతలకో
సిరా ఐన ఆలోచనలు
పోగేసిన అక్షరాల్లోంచి
అనుభవాల్ని కొలుస్తున్న జీవితం
భావాల్ని మోస్తూన్న హృదయం

ఊహల మేడలు కట్టే మనసూ
మేఘాల కొమ్మల్లో
ఆలోచనల లేత పరిగల్ని పోగేస్తూ..
ఉలికిపాటైన అనుభవాలూ..
నిశ్శబ్దాన్ని చెల్లాచెదురు చేసుకుంటూ
నిశ్శబ్దాన్నే వెతుక్కుంటూ..
జయశ్రీనాయుడు

పదాలతో నేస్తం కట్టి
ఈ మనసు
పంచదారలో మునిగినట్టుంది

All colors of emotions
on her canvas..

కవితత్వాలు



యశస్వి

కవి సంగమం

ఒక్కమాట

# జిలుకుర శ్రీనివాస్


పుట్టినది: ఏప్రిల్ 1, 1976
ఉద్యమకారులు
Post-Doctoral Fellow,
Dept. of Telugu, University of Hyderabad

కలల గొలుసు -2003 కవితా సంకలనం
గవాయి- వ్యాస సంకలనం ఎడిటర్ 2013, `పొతం` మూలవాసి విమర్శ- 2012 వెలువరించారు
పలు పురస్కారాలతో పాటు
సోమనాథ సాహితీ కళాపీఠం, వరంగల్ ప్రతిభా పురస్కార గ్రహీత, 2003




https://www.facebook.com/jilukara
jilukara@gmail.com
Ph: 7306313033


చేపకి ఈదొద్దని
నెమలికి ఆడొద్దని, కోకిలకి పాడొద్దని
పిట్టకి ఎగరొద్దని, పిల్లాడికి ఏడ్వొద్దని,
మీ మాట వినొద్దని షరతులు పెడితే..
అది ప్రకృతి విరుద్ధం.

ఎంత ఉగ్గపట్టుకున్నా గుండె సొద ఆగదు;
మిగిలినరాతల సముద్రమేదో నడిచొస్తున్నట్టుంది ..
జీవితాన్ని రగిలించి రంగరించి
రచించిన పరుసవేది మాటల్లో
పిచ్చిలోకం గొంతు నొక్కుకొని చచ్చిపోతుందా ఇక!!

ప్రేమగా ఓటమిని చేతుల్లోకి తీసుకోక..
ఎన్ని జ్ఞానగింజలు నాటితే..
ప్రభవించాడో.. మీలో కవి!!

మాల్కంఎక్స్‌కు అంబేద్కర్‌కూ
మిమ్మల్ని పరిచయం చెయ్యాలనుంది..
మీతో కలిసి రక్తపాతం లేని సమాజాన్ని
ప్రసవించాలని ఉంది.
సముద్రాన్ని కళ్ళలో దాచుకొని తిరగడం
చేపపిల్లలకు తప్పదు కదా!!

యశస్వి

కవితత్వాలు

## ఒక్కమాట జాన్ హైడ్ కనుమూరి


పుట్టినది: ఫిబ్రవరి 8
వివాహం: అక్టోబరు 23

కవితా సంపుటాలు: హృదయాంజలి
హసీనా (దీర్ఘ కవిత)
అలలపై కలలతీగ

అముద్రితాలు: ప్రేమాంతరంగం
(లఘుకావ్యం)
మోకరించిన వేకువ
దావీదు విజయం





https://www.facebook.com/jhkanumuri
john000.in@gmail.com
Ph:9700631132
Ph: 9912159531


ప్రవాహమవ్వాలని ..
నదులను తలపోస్తూ
కాల్వల్లోకి, సెలయేర్లలోకి.. ఎదురీదాలని
అలలపై కలలతీగను పట్టుకొని
బల్లముందు కూర్చుంటారు.

ఒకనాడు..
అమృతరాత్రుల్ని మథించి
మరీ సురాపానంచేసిన.. మనిషేనా..
ఇప్పుడు మధుప్రవాహంలో
పాదం మోపినట్టు
నచ్చినపని చేస్తున్నాడు..

ఇతని తడిసిన కన్నూ,
రాసిన పెన్నూ
అబద్ధం చెప్పలేదు..
ప్రేమించడం తెలిసినవాడు కదా..
కవిత్వమే..
ఆలింగనం చేసుకుంది ఇతనిని..

మరెందుకో!!
నిజాల నిషాని మనకీ ఎక్కిస్తారు!!

యశస్వి

కవితత్వాలు

కవి సంగమం

ఒక్కమాట

# జ్యోతిర్మయి మళ్ళ


పుట్టినది: ఆగస్టు 22
వివాహం : ఏప్రిల్ 25, 1984
విశాఖపట్టణం
గాయని,

తెలుగు గజల్స్ ,లలితసంగీతం,
కార్టూన్లు, పెయింటింగ్, హస్తకళలు,
రంగోలి ప్రవృత్తి, వ్యాపకాలు





https://www.facebook.com/jyothirmayi.malla
jyothirmayiprabahakar@gmail.com
Ph: 9296356220


ఆకలి బాధకో మందు..
సరికొత్త విందు.
పళ్ళెం నిండా జ్యోతక్క వేడివేడి కవిత ..

చదివావా రాఖీ కట్టించుకున్నట్టే..
తనపాటని మళ్ళా వినకుండా ఉండగలమా!

గడ్డకట్టిన అనుభూతుల పొరల్లోకి
ఏస్మృతో చొచ్చుకుపోయి చీల్చినపుడు
దొర్లేవి జ్ఞాపకాల దొంతరలే ఐనా ..
పొంగిపొర్లేవి కన్నీటిప్రవాహాలు.

వరదపాలయిన హృదయం..
అయినా ఏమీ తెలియదంటుంది.

ఈమె డిక్షనరీలో
ప్రతిపదానికీ
వాత్సల్యమే పర్యాయపదం

# కవితా చక్ర

ఒక్కమాట

స్వస్థలం: కామారెడ్డి
జర్నలిజం చేసి కొంతకాలం
ఇటీవల మధురిమ కవితా సంపుటిని
ప్రచురించారు
గతంలో సాక్షి లో ఉపసంపాదకీయం,
లోకల్ చానల్ లో ప్రోగ్రాం ప్రొడ్యూసర్,
స్క్రిప్ట్ రైటర్
కొన్ని సినిమాల్లో పాటలు రాసి, పాడారు
నవల రాస్తున్నారు,
మ్యూజిక్ కంపోజ్ చేస్తున్నారు



https://www.facebook.com/kavitha.chakra

హృదయాలు ఉప్పొంగినప్పుడు,
పొందామన్న తృప్తి కన్నా..
పొందాలి అన్న తపనే అద్భుతం!!
గాయం తరవాత మిగిలేది బాధ కాదు..
ఒక అనుభవం అంటుందీ మధురిమల కవితాచక్రవాకం.
ఒక ఓదార్పు మణి దీపమై..
నిర్లిప్త హృదిని...ఉత్తేజపరుస్తుందనే ..
అనురాగపు జడివాన కురుస్తుందనే ..
జీవిత సాఫల్యం సాధిస్తాననే ఆశ..!!

సాగే యానం లో అకస్మాత్తు మలుపులెన్నో!!
మనసులో ఎన్ని వర్ణాల మేళవింపో!!
జీవితం మాత్రం.. రాగరంజితం..

మూల్యమైన అశ్రువులని అనవసరంగా జార్చకు,
నీ విలువైన నయనాలని తడి బారనీకు!! అన్న మాటల్లో
నిగూఢంగా దాగున్న ఆనందం
రెక్కలు కట్టుకని నిద్రాణగా ఉన్న తపన
రెప్పలు విప్పారి ....
మనోల్లాసపు అంతరిక్షంలోకి
రివ్వున ఎగిరిపోయే తరుణం
ఈమె కవితా సమయం



కవితత్వాలు

యశస్వి

ఒక్కమాట

## కాశిరాజు

పుట్టినది: అక్టోబరు 3, 1988
స్వగ్రామం: నేరేడులంక
2014 ఆంగ్లసంవత్సరాది తన ఊరి మట్టివాసనను పుస్తకంగా మోసుకొచ్చే పని ఎప్పుడు మొదలెడతావా అని అడుగుతుంది; తన వేలు ఉగాది వేపు చూపించి నవ్వుతున్నాడు



https://www.facebook.com/kaasi.raju
kasiraj1988@gmail.com
Ph: 9701075118

తన ఏకాంతాన్ని
ఎరగావేసి..
బాల్యాన్ని, యవ్వనాన్ని,
విషాదాన్ని,స్నేహాన్ని
నేల మాళిగలోంచి
కాల నాళికలో
చూపించగల దిట్ట.

'నన్నుచూసి నవ్విన
ఆ పలానా రోజు' అంటూ
చెమర్చడంలో మన కళ్ళకూ..
కొత్తకుండకూ పోటీ పెట్టగలడు

కవి సంగమం

ఒక్కమాట

# కన్నెగంటి వెంకటయ్య

పుట్టినది: ఆగష్టు 15, 1972
తెలుగు పండిట్, జిల్లాపరిషత్ పాఠశాల
ముదిగొండ, ఖమ్మం
`చిగురాకుల సవ్వడి`... తన స్కూలు
పిల్లల కవిత్వంతో.. సంపుటి
వెలువరించారు
జనజీవనరాగంలో.. వీరి గేయ కవితా
సంపుటి
తెలుగు సాహితీ చరిత్ర పై, శ్రీ శ్రీ సినిమా
పాటలపై.. వ్యాసాలు రాసారు
ప్రస్తుతం గజల్స్ రాస్తున్నారు



https://www.facebook.com/kanneganti.venkatiah
venkataiah.kanneganti@gmail.com
Ph: 9885657582

'కవిత్వం రాయక మునుపు
నా మస్తిష్కపు కుటీరంలోకి
భావనలు బహుదూరపు చుట్టంలా
అప్పుడప్పుడు వచ్చిపోతుండేవి!
తీరా నేను కవనం మొదలేసాక
నా కుటుంబ సభ్యుల్లా
నాతో అనుబంధాన్ని పెంచుకున్నాయి!'
అని కన్నెగంటి భావనల పరితపన.

మల్లెపూలు తేలేక
బావతో మరదలిని తిట్టిస్తున్న
ద్రవ్యోల్బణం వైనాన్ని హృద్యం చేస్తారు.
మనుషులు ఆదరించలేకపోయినా
చెట్టుతల్లి చేరదీసినట్టు
చదువుతో బతుకు దిద్దుకోమని
మంచి మాట చెబుతున్నారు.

పుస్తకం తిరగేస్తేనే
మస్తకం విరబూయునులే..!
అనుభవాల అద్భుతగ్రంథం
కన్నెగంటి గీతం కాదా!!



యాకూబ్

ఒక్కమాట

# కపిల రాంకుమార్

పుట్టినది: జనవరి 31, 1952
ఎం.ఏ., బి.యిడి, బి.వి.కె.
గ్రంథాలయ నిర్వాహకుడు,
సాహితీ స్రవంతి ఖమ్మం జిల్లా
మాజీ అధ్యక్షుడు,
సుందరయ్య భవన్, ఖమ్మం



https://www.facebook.com/kapila.ramkumar
http://kapilaramkumar.wordpress.com
kumar.kapilaram@gmail.com
Ph: 9849555033

ఆత్మ హత్యల తోరణాలతో
పర్వదినపు తర్పణాలను
పాటలోన రాయలేక
శిరసునింక వంచలేక...
శాంతి శూన్యం జాతి దైన్యం
రూపుమాపే రోజుకోసం ..
నడుంకట్టిన నగారా.

తిరుగుబాటు అదునుకోసం
ఎదురు చూసిన పల్లెవాసం
ఊసులేవో చెప్పటానికి
మనసు నీతో విప్పటానికి
చేరవచ్చే మంచినేస్తం
–చెలిమి కోరే పుస్తకం!..
ఈతని మస్తకం..

ఈ మాట వినుకోరా!!

ఒక్కమాట

# కర్లపాలెం హనుమంతరావు

పుట్టినది: ఏప్రిల్ 15
సిండికేట్ బ్యాంక్ మేనేజరు గా
పదవీ విరమణ
వివిధ పత్రికలలో, వెబ్ సాహిత్య
పత్రికలలో వీరి వ్యాసాలు, కధలు,
వ్యంగ్య గల్పికలు, ఈనాడు
ఆదివారం-సంపాదకీయం, తెలుగు-
వెలుగు పత్రికలలో



https://www.facebook.com/karlapalem.hanumantharao
http://karlapalemhanumantharao.wordpress.com/
Karlapalem2010@gmail.com

మాటల మీద నుంచి మాటల మీదకు దూకటం కాదు..
మంత్రకవాటాలను ఒక్కక్కొక్కటే తెరుచుకుంటూ
పోవటం కవిత్వం అంటారు కర్లపాలెంవారు.

మనసు సరోవరంలో.. కొన్ని వాక్యాలు
అతుక్కుపోతాయి,
కొన్ని అలుక్కుపొతాయి, కొన్ని అడుక్కుపోతాయి

ఆలూ మగలు పాలూ నీరు
ఎవరి పాలు ఏదో తేలకే పోరు అని చురకలు;
ఆకాశం నిండా తారలైనా వెలుగు లేదు..
నా దేశం నిండా మేధావులే, ఐనా భావి: చేదు అని
అగ్గిపుల్లలు..గీస్తారు
ఈ హనుమంతుడి విన్యాసాల్లో
ఎన్నో భావ, ఆలోచనాశకలాలు.
మనసు చెప్పిన మాటవినడం
మొదటి నుంచి వీరికి అలవాటు
మనమాట వీరికి మదిలో దాచుకునే గులాబి ముల్లు.
ఏమి పండాలో, ఎలా వండాలో, ఎంత మింగాలో,
ఎవరు మిగిలుండాలో ఎజెండా ఎవడిదో
తెలియనితరం తనను చుట్టుముట్టినా ..
పనిపిల్ల ను ప్రాతఃస్మరణీయురాలు చేసిన
పెద్దమనసు

కవితత్వాలు

ఒక్కమాట

## కట్టా శ్రీనివాస్


పుట్టినది: జనవరి 1
వివాహం: మార్చి 5
స్వస్థలం: సత్తుపల్లి, ఖమ్మం
రచనలు: మూడుబిందువులు -2001
హైకూ సంకలనం,
మట్టివేళ్ళు- 2012 కవితా సంపుటి
వృత్తి: ఉపాధ్యాయులు,
ప్రస్తుతం ప్రొ. నాగేశ్వర్,హైదరాబాద్
శాసనమండలి సభ్యులు వ్యక్తిగత
కార్యదర్శి, బాల సాహిత్యం (ఖమ్మం)
సంపాదక వర్గ సభ్యునిగా బడిమెట్లు''
మాసపత్రికను విడుదల చేసారు





https://www.facebook.com/nivas.katta74
http://antharlochana.blogspot.in/
http://vivekapatham.org
nivas.katta74@gmail.com
Ph: 9885133969


భుజం పై చెయ్యేసినంత సహజంగా..
మనసులో స్నేహం వేళ్ళై
ఎప్పుడు పాతుకుపోతాడో!!..

తల్లకిందుల సమాజంకోసం
కీర్తిని కాలదన్నిన ఒకనాటి చిటారుకొమ్మ
మా మట్టివేళ్ళ కట్టా.

'హార్ట్' డిస్క్ సరిచేసుకుని,
రెండు లెన్సులు నలుపుకుని చూసుకుంటే..
కనిపిస్తాడు స్నేహమే సమస్తమై.
వందలో ఒకరైనా నీలా
వందనీయులు కాకపోతారా..అన్నా!

చినుకులానే ప్రేమను కురిపించేందుకు
విజయానికి హృదయం అద్దుతున్నావా!!.
మనిషిగా నడుచుకుంటూ వెళ్ళేందుకు
చుక్కల్ని కలుపడానికైనా
నీ తోడు కావాలి మాకు.
`రెండు పోరాటాల నడుమ
ప్రవహించే జీవితపు నడక
పంచుకుందామనే'..



కవితత్వాలు

కవి సంగమం

ఒక్కమాట

# కవి సవ్యసాచి


పేరు: ఎం.వి.సత్యనారాయణ
కలం పేరు: "సవ్యసాచి"
పుట్టినది: జూన్ 18,66
ఊరు: సత్తుపల్లి, ఖమ్మం
పుట్టినది: అక్టోబరు 18, 1966
వివాహం: మే 20, 1995
రచనలు: ఆంతర్లీనం, మరీచిక
విడుదలకు సిద్ధంగా ఉన్నవి:
నాలోకి నేను
CEO, జాగృతి కోఆపరేటివ్ బ్యాంక్,
సికిందరాబాద్.





https://www.facebook.com/satya.mullapati
Ph:090 00 314166


శరీరమంతా మొద్దుబారుతుంది
చలించే మనసాక్షటే చరిస్తుంటుంది.
అదే కవి సవ్యసాచిని నడిపిస్తుంది.
సమాజగర్భంలోకి.. గర్భంనుండే
విసిరేయబడ్డ'ఎంబ్రియో'ని
కుల-మత-జాతి విద్వేషాలేవీ సోకని
అస్తమించే స్వచ్ఛమైన సూర్యుడ్ని
ఒకేరకంగా చూస్తాడు.

బాధాతప్త హృదయాల చీకటి కోణంలోకి
అనంత శోకసంద్రపు తీరంలోకి
విరిసీ విరియని పూలబాలలు
రాతిగుండెల నడుమ నలిగే కథల్నిగాంచి,
చెప్పులు తుడిపించుకుని తొడిగేవాడి బాధ్యతల
సంచివేపు కన్నెత్తయినా చూడని
మనిషివైనాన్ని చూసి నిట్టూరుస్తాడు.

"రహదారులెంట కాదు నా పయనం...
పల్లెదారుల్లో...ముళ్ళబాటల్లో..నా గమనం"
అని ధ్వనించే
సవ్యసాచి ప్రుదిలయ నుండి
మనం చూసేవెన్నో..సూర్యోదయాలు

యశస్వి

కవితత్వాలు

కవిసంగమం

ఒక్కమాట

# కవియాకూబ్


పుట్టినది: మార్చి 2, 1962
విహాహం: మే 10, 1991
Anwarul – Uloom Degree College
లో అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగు ·
కవితాసంపుటాలు:
ప్రవహించే జ్ఞాపకం (92),
సరిహద్దురేఖ(2002),
ఎడతెగని ప్రయాణం (2009)
కవిసంగమం నిర్వాహకులు
నివాసం: సూఫీ ఘర్, చైతన్యపురి,
హైదరాబాద్





https://www.facebook.com/kaviyakoob
http://kaviyakoob.blogspot.com
kaviyakoob62@gmail.com
Ph: 9849156588


కవిత్వ మధువు కోసం
పుప్పొడిని సమీకరించుకునే
పువ్వుల సంద్రమితడు.
నచ్చిన వాక్యం వెంట
వినవచ్చే 'జయహో'ల హోరు

శరీరపు బుట్టనిండా కవిత్వపు పూలే !
అతడిని అలుముకున్న తేనెచుక్కలన్నీ
ఒలుకుతూ వాలుతూ తూలుతూ
కవిత్వమే పలుకుతున్నాయి .

ఇతని కవిత్వమొక దివిటి
సాహిత్య సాంప్రదాయాల నిప్పుసెగల మీద
కాగి కణ కణ మోగే కవిత్వపు డప్పు.

నంగితనాలు
నజరానాలు
మొహమాటాలు లేని
పడిలేచిన కెరటాల సారథి.



కవితత్వాలు

యశస్వి

## ఒక్కమాట కవితాప్రసాద్ రాళ్ళబండి


పేరు: రాళ్ళబండి వెంకటేశ్వర ప్రసాదరాజు
పుట్టినది: మే 21, 1961
వివాహం: మార్చి 12, 1986
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉన్నతోద్యోగి
సంచాలకులు, సాంస్కృతిక విభాగం
అవధాన విద్యపై పరిశోధన, డాక్టరేట్;
అవధాన విద్యావాచస్పతి బిరుదు
వెలువరించిన పుస్తకాలలో
ధ్వని,
దోసిట్లో భూమండలం,
అగ్నిహంస.. కవితాసంపుటాలు





https://www.facebook.com/kavithaprasad.rallabandi
+91 - 9949492626


అర్థం కాని నగరం లాంటి
పదాలకుప్పలలో
ఆడపిల్లల లాంటి కవిత్వ అన్వేషకుడు..

చెట్టు మీద
ఒంటరి పువ్వు –
పిట్టకి సైదోడు..

సూర్యోదయానికి
హామీ ఇవ్వ లేనప్పుడు..
రాత్రిని నిలదీసే కవి;
సున్నిత మైన చిరునవ్వును
హత్య చేసిన చప్పుడు..
ఈ మనస్సుకే వినిపిస్తుంది
అక్షరాలన్నీ చెరిపేసుకున్నతర్వాత,
కాగితం మీది కవిత్వం

పద్యం తారాజువ్వ గా మారి ఎగిరినా..
ఒక పాట పాము బిళ్ళ లా ఎగిసినా..
ఒక పదం టపాకాయ లా మోగినా..
ఒక గేయం విష్ణు చక్రమై తిరిగినా..
మనసు రాల్చుకున్నా..
ఈ కవితాప్రసాదమే

ఒక్కమాట

# కిరణ్ గాలి

పుట్టినది: అక్టోబరు 8
CEO, TalentMoon Human Capital Solutions provider.
ఉపాధి కల్పనారంగం
కవి పరంపర పట్ల నిబద్ధత ఉన్నవాడు
సామాజిక సమస్యల పై స్పందనని,
కవిత్వాన్ని విడదీసి చూడలేడు



https://www.facebook.com/kiran.gali
Ph:9618537678

సిరాచుక్కల ఎర్రదనాన్ని
బందూకులో దట్టించి పేలుస్తాడు
ఇజాలు మరచిన నిజాన్ని
అహాన్ని మించిన స్పృహని పంచుతున్నాడు
నిర్మలత్వంమేమిటో ఆచరణలో చూపే ఈ నేస్తం.
స్పైట్ తాగి చెబుతాడు.. సూటిగా..
లోనవున్న సైతాన్ని జయిస్తే
దేవుడే గులామవుతాడు ప్రపంచమెంత...ని!!

కన్నీళ్ళంటే..నీరు ఉప్పు తెలుసుండక్కర్లే!!
గుప్పిట కష్టం పట్టుండాలి
గుక్కెడు బాధను మింగుండాలి అంటాడు
నేను నేనుగా నువ్వు నువ్వుగా ఉన్నప్పుడే!
మనమొక సారి మాట్లాడుకోవాలి
ఈ గాలి.. కళ్ళసంద్రంలో అలలను
పెదవుల పడవలపై
చిరునవ్వుల చుక్కానితో దాటించగలదని...”
ఒక్కోసారి
పరిగెత్తటం మానేసి
ఆయాస పడుతున్న కాలాన్ని..
కుదురుగ కూర్చొని చూస్తుంటాడు..
ఇక ఈ గాలికోసమే
లోకం ఎదురుచూడాలనేమో

యశస్వి

కవితత్వాలు

ఒక్కమాట

## కోదండరావు


పుట్టినది: జూన్ 12
వివాహం: ఏప్రిల్ 17
Larsen & Toubro
Construction Manager ·
పారాదీప్, ఒరిస్సా





https://www.facebook.com/kkrao123
https://soundcloud.com/kodanda-rao/
k.kodanda.rao@gmail.com
Ph: 07894400251


కవ్విస్తూ,
నవ్విస్తూ...
శోధిస్తూ,
ప్రశ్నిస్తూ.
చీకటి మనసుల్లో
రహస్యాల్ని విప్పుతాడు..

గుప్పెడు మల్లెల గుబాళింపులు
ఉతికి ఆరేసుకున్న మనసుతో
రాస్తాడు.. పాడతాడు

పురోగతి దిద్దే
తొలి అక్షరం జాగృతి అని..
గట్టిగా నమ్మినవాడు
తట్టి లేపుతాడు నవమానవుడిని
గజళ్ళైనా.. హైకూలెన్నైనా
ఊరిస్తాడు
జీవన సత్యాల దిగుడుబావిలా..
ఇక మనిషంటారా..
మల్లె మనసులు కలిపి అల్లే దారం
నిండు గుండెలు కలిసిపాడే రాగం
మంచి,చెడులని ఎంచిచూపే అద్దం

యశస్వి

కవితత్వాలు

ఒక్కమాట

# కోడూరి విజయకుమార్

వాతావరణం, అనంతరం ,
అక్వేరియంలో బంగారుచేప
వీరి కవితా సంపుటాలు
ఇంజనీరింగ్: (REC) (NIT)
వరంగల్
ఏపీ ట్రాన్స్‌కో లో విధినిర్వహణ

అనంతరం` కు 2011 సంవత్సరం
తెలుగు విశ్వ విద్యాలయం సాహితీ
పురస్కారం లభించింది.



https://www.facebook.com/vijayakumar.koduri
http://bangaaruchepa.blogspot.in/
Ph: 8330954074

అందమైన చిరునవ్వుకే కాదు
అన్నమ్ముద్దకు చలిస్తారు..

'కాలం మాన్పిన గాయాలు'
పురా స్వప్నాలు కరిగీ, కరిగీ
వెన్నంటే తిరుగుతోన్న అనాది వేదన
మా పరం చేసారు కదా..
విజయ్ కుమార్ గారూ!

స్వప్నించిన నేలను
అలంకరించడానికి అయినా
వికసించి వుండాలని..
రాలుపూలకి మీ విన్నపాలు...
ఏ బంధమో..
పోగొట్టుకున్న ప్రతిసారీ
దిగులు మేఘం కమ్మిన నేలతల్లిలా
తల్లడిల్లే మనసు..

గాల్లోకి తేలిపోవడాలు ఉండవు
ప్రపంచాన్ని పంచరంగుల్లో చూపిస్తారే!.
ఒక్క కిటికీని మాత్రమే తెరిచా..
మిమ్మల్ని చూపడానికి



కవితత్వాలు

యశస్వి

ఒక్కమాట

# కొంతం వెంకటేశ్

పుట్టినది: జూన్ 1, 1968
ప్రధానోపాధ్యాయులు,
నిజామాబాద్



https://www.facebook.com/kontham.venkatesh.77
http://venkatesh-kontham0.webnode.com/

చేతనాచేతనల ఆవర్తిత
ఆలోచనా అంతరంగ ధారలో..
వీరికి గురువనే భావన అమరం
అది తిమిరంపై సమరమని జీవితానుభవం.
హరిచందన ప్రసూనాల పరిమళాలు
బింబాధరపు జుంటి తేనియలు
మాధుర్య పల్లవపు పొదరింటిన విహారాలు. .
ఈ కవి కలలు, కాలాలు.

సుమ సరోజాల
సౌందర్యపు అనురాగంలో
ఓలలాడాలని ఆర్తి
చందన సోయగాలను
ఏక దీక్షన తిలకించిన
అనుపమాన కల్పనా సౌందర్యం
మృగతృష్ణను వెంటాడే దాహం
రెండూ కొంతం వెంకటేశ్ గారివే..

వన్నెలబ్బిన కెంజాయల కిరణాలలో
ఒదిగిపోయిన మదనుని సుమ శరమై..
ప్రబంధ కాలపు పద పారిజాతాలతో
మత్తెక్కిస్తున్నారు.

యశస్వి

ఒక్కమాట

# కొప్పుల వసుంధర

స్వస్థలం: అనంతపూర్
6tv లో ప్రోగ్రామ్ ప్రొడ్యూసర్
తెలుగు సంరక్షణ సమితి ద్వారా
వర్ధమాన కవయిత్రి గా గుర్తింపు
(జాతీయ వికలాంగుల అందాల పోటీ-
Miss wheelchair India- 2013 లో
పాల్గొన్న ఏకైక తెలుగమ్మాయి



https://www.facebook.com/koppula.vasundhara
koppulavasundhara@gmail.com
http://naakavithvam.blogspot.com/

కొన్ని జన్మల నుండి
ఫలించని ప్రేమభావన
రూపం దిద్దుకుని నుంచుంటే ఆమె.
వంకరగీత గీసిన విధిరాతని ఎదిరించి నిలుచుంది.
కొన్ని యుగాల నిరీక్షణను..
హద్దు దాటనీయని సంస్కారాలతో  పెనవేసి..
నిస్సహాయతను కవిత్వం చేస్తుంది

దేవుడ్ని ఎదిరించి నిలబడ్డ మొండితనం బాధ
ఎప్పుడూ పాతదే
నొప్పి మాత్రం కొత్తగానే ఉంటుంది.
అది కప్పేందుకే వయసు వేదనో ఒంటరితనపు రోదనో
ఈ కలం పలుకుతుంది.
భవిష్యత్తు కిరణాలను వెంటాడి
సమాంతర రేఖపై సాగాలనుకుంటుంది..
నింగి నేలను చూడకుండా...
తావి పువ్వును తాకకుండా
ఎవరాపగలరు ?
గుండె బావిలో ఉబికే కన్నీరు
వసుంధర అంతరంగపు లోతుల్లోంచి..
మనల్ని ముంచాలని కాదు..
సౌహార్ద్ర తను పెంచాలని.



కవితత్వాలు

ఒక్కమాట

# క్రాంతి శ్రీనివాసరావు

పేరు: మువ్వా శ్రీనివాసరావు
కవితా సంపుటి: సమాంతర ఛాయలు

విద్యావేత్త, క్రాంతి రెసిడెన్షియల్
జూనియర్ కాలేజి లంకపల్లి ,ఖమ్మం

యువకలాలను సాహితీ సంకలనాల
ప్రధాన ఒరవడిలోకి..తీసుకొస్తున్న తీరం
వీరు



https://www.facebook.com/kranthi.srinivasarao
kranthisreenu.muvva@gmail.com
kranthisrinivasarao@gmail.com,
Ph: 9948099900

నిలువెత్తు మనిషి
నిండైన గుండె ..
కార్యదీక్షితుడైన కవి తలచుకుంటే
సాహిత్యాన్ని, సమాజాన్ని
ఎంతగా ప్రభావితం చేయగలడో
అనేదానికి ఆయన
ఒక గొప్ప ఉదాహరణ

తనని తాను
తెలుసుకునేందుకు చేస్తున్న
చిన్న ప్రయత్నం
కవిత్వం రాయడం
అంటూంటారు

సామాన్యుల చైతన్యానికి
చోదకశక్తి వీరి కవిత్వమని
సమకాలీన ప్రపంచం భావిస్తుంది

వీరి రాతల్లో,
కవిత్వంలో చరిత్ర అనేది
ఒక కొత్త సందర్భంగా
రూపుదిద్దుకుంటోంది.

కవితత్వాలు

ఒక్కమాట

# కృపాకర్ పొనుగోటి

పుట్టినది: జనవరి 24
MRPS వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి



https://www.facebook.com/krupakar.ponugoti
http://madigadandora.blogspot.com
Ph: 9948311667

సహోదరత్వంలో చిచ్చు రేపిందని,
అభద్రత పుండయ్యిందని,
అల్పజీవి మీద ఎత్తిన
ఓటుస్వామ్యపు బల్లెపుపోటుని
నిలువరిస్తాడు.

కులం కొలిమిలో మాడినోడిని చూచి
విలపిస్తాడు.
ఊరి అలుగుల్లోంచి జారిపడ్డ
కలల కన్నీటి జాలిని కవిత్వీకరిస్తాడు.

నిండిన సల్ల కుండల్లా ఉండలేక...
నంగి దొంగ పెద్దరికాల మీద
మండుతానే వుంటాడు.

పూడికలోంచి లేస్తున్న
కర్దమ ప్రజాపతి ఇతడు..

ఆడబిడ్డలు
ఫూలన్ దేవిలవ్వాలని ప్రకటించాడు.
చిమ్మచీకట్లో ప్రయాణం మొదలుపెట్టి..
వెలుగు వేటలో ఉన్నాడు

కవితత్వాలు




యాకూబ్

కవి సంగమం

ఒక్కమాట

# కుమార్ వర్మ

ఆగస్టు 22,
స్వస్థలం: పార్వతీపురం
వృత్తి: వి.డి.వో
ఆంధ్రజ్యోతి ఆదివారంలో మొదటి కవిత:
దృశ్యం.. (ఏప్రిల్ 19, 1998 న )
కవితా సంపుటాలు:
వెన్నెలదారి 2005
రెప్పల వంతెన 2013




https://www.facebook.com/kcubevarma
http://www.sahacharudu.blogspot.com
http://sanghamitran.blogspot.in/
http://venneladaari-v.blogspot.in/
venneladaari@gmail.com
Ph: 9493436277


వెన్నెలదారిన కలల యామినితో కాసేపు..
సంధ్యావస్థలో,  అలసట తీరని పయనంలో మరికాసేపు..
జీవితమే నడకైన ఓ బాటసారి.

మెలుకువని మింగిన రాత్రుల్లోనూ..
చినుకై రాలి బీడు వారిన మనసుమట్టిని తడిపే జలమై,
వెలుతురొచ్చేలోగా సుఫలం చెయ్యాలని..
తన రంగుల కలల్నిఆకాశానికి అద్దే సహచరుడు.
ఎక్కడో ఒరిగి పోయిన
వీరుని చివరి పిలుపు
కలాన్ని ఎర్రగా చెక్కి
లోలోపల మంటను రగులుస్తుంది

గోడలకన్నీ మళ్ళీ గొంతునిచ్చి నినదించే
వేకువ కోసం ఆత్రంగా ఆర్తిగా...
రాస్తునే ఉంటారు
మాటల వారధిగా కన్నీటి కడలిని
ఒంటి చేత్తో ఈదేస్తూ...
ఆలోచనల దారాలలో ఒక్కో పోగుకూ
జ్ఞాపకాల పరిమళాన్ని అద్దుతూ..
అక్షరం చుట్టు పరచుకున్నవెలుగు వలయంలా
మనసున వేలాడుతూ ఉంటారు

యశస్వి

కవితత్వాలు

కవి సంగమం

ఒక్కమాట

# లలితాప్రసాద్ తల్లావజ్ఝుల


పుట్టినది: జనవరి 28, 1956
స్వస్థలం: ఒంగోలు
Freelance Journalist
వానవెలిసింది.. పేర కథల పుస్తకం వేసే ప్రయత్నాల్లో ఉన్నారు





https://www.facebook.com/lalithaprasad.tallavajhula
lalitprasadt@gmail.com
Ph: 9246507736


మనసులోకి దూరి
ప్రయాణం ప్రారంభాన్ని
కొలిపించిన మార్గాన్ని అన్వేషించే యత్నం..!

సుదూరంగా లాక్కెళతారు చిన్ని కవితలతో..
బాల్య చాపల్యం నుంచి ..ఆలోచనల్లోకి
వీరి వెన్నెల ఝరిని ముద్దాడుదాం
దోసిట్లోకి తీసుకుని..
సహనం అలవడుతుందేమొ కాస్తంతయినా!

జీవిత చదరంగం లో కొన్ని పావులు ,
కొన్ని ఏనుగులు తొక్కేసిన కాలంలో
అలలు అలలుగా కదలాడే కథలు
జ్ఞాపకాలంత తీపి.. జ్ఞాపకాలంత బాధే.. కదా!!

జీవితమంటే..మరేదయినా ఉంటుందా
వీరి కవిత్వంలో!!
ఎలా సేదతీరాలి!! మరి!!
చెట్లు నరికేసి చల్లగాలిని
దూరం చేసుకున్న వాళ్ళం కదా!!

కవి సంగమం

ఒక్కమాట

# లక్ష్మణ్ స్వామి సింహాచలం


పుట్టినది: జనవరి 2, 1973
వృత్తి: అనువంశిక ఆయుర్వేద వైద్యులు
హైందవ సంస్కృతి అంతర్జాతీయ మాసపత్రిక ఆధ్వర్యంలో కవితాభూషణ్ అవార్డు- 2013 పొందారు
జగిత్యాలలో వీరాంజనేయ ఆయుర్వేద వైద్యశాల నిర్వహిస్తున్నారు

పలు పత్రికలలో కవితలు, వ్యాసాలు..





https://www.facebook.com/dr.laxmanswamy
axmanswamykavithalu.blogspot.com
laxman_swamy33@yahoo.com
Ph: 9440511239


అమ్మ వెంట పరిగెత్తే పసిదనం,
మనిషిలోని మానవత్వపు
మైనపు దీపం వెలిగించాలనే తపనా
మానవ సంబంధాల హననం పై
కలం కత్తుల్ని నూరేకసీ.
.
చెక్కిలిపై జారే కన్నీ టి చుక్కకు మాత్రం
జగిత్యాల కున్నంత స్వాభిమానం...
వెరసి లక్ష్మణస్వామి సింహాచలం.

సూత్రాల సుడి గుండాల్లో ఇమడలేక
ప్రాసను...మత్తును గమ్మత్తు ను వదిలేసి ..
అక్షరాలకి మమతను, మానవతను
పూసి,రక్త మాంసాలిచ్చాడు
వెనక చెప్పనలవి కాని చీకటి జాడలు
దాచి... పన్నీటిని నింపి ఉంచాడు
భౌతికం నుండి అభౌతికం లోకి
అంధకారం నుండి అనంత కాంతి లోకంలోకి
కాలుతున్న పూల తోటల్లోకి వీరి పయనం.

మాటలకందని, భాషకందని
అభౌతిక మానసిక తృప్తి కవిత్వం —
అంటున్నారు

యాకూబ్

కవితత్వాలు

ఒక్కమాట

# లింగారెడ్డి కాసుల


పుట్టినది: జనవరి 12, 1966

"ఇరువాలు " కవిత్వ సంపుటి
'ఇడుపు కాయిదం "
కవితా సంకలనం-(2013)
Pediatrician and Managing డైరెక్టర్,
APEX HOSPITALS ఉప్పల్,
హైదరాబాద్





https://www.facebook.com/lingareddy.kasula
dklreddy1966@gmail.com


ఉగ్రవాదం, రాజ్యమూ ఒకే నాణానికి
రెండు ముఖాలని తెగేసి చెబుతారు. .
ఒంటరితనం మెదడు సందుల్లోంచి
బుసకొడ్తున్నప్పుడు కవితలతో కుట్లు కుడుతున్నారు

కోసుకుపోయిన తెలంగాణ గాయానికి.
ప్రశాంత ఉషోదయాల ఆంగనాల్లో
ఒక జలపాతం ఆలోచనల ద్వారాల్ని తడుతుంది.

నేనున్నానంటూ చేతులు కలుపుతుంది
లోపలి పాటల కోయిల.
కథల్లోంచి,కలతల్లోంచి, కర్తవ్యాల్లోకి నడుద్దామనే
వాస్తవాల్లోకి వాహ్యాళి చేస్తారు.

కలం కార్చిన సిరా అలలమీద
తనని తాను చిత్రించుకోలేక
అద్దంలాంటి హృదయాన్ని
మన ముందు పరుస్తున్నారు
కాసుల లింగారెడ్డి.
జ్ఞాపకాల గులకరాళ్ళు
ఏరి దాచుకుందామనే..

కవితత్వాలు

యశస్వి

కవి సంగమం

ఒక్కమాట

# లుగేంద్ర పిళ్ళై


పుట్టిన తేది :10-12-1970
వివాహం: జూన్ 1, 1997
పేరు : కరణం లుగేంద్ర పిళ్ళై
ఊరు: జగ్గయ్యపేట (కృష్ణా జిల్లా),
స్వస్థలం : తిరుపతి (చిత్తూరు జిల్లా)
వృత్తి : అసిస్టెంట్ మేనేజరు ,
సీతాపురం పవర్ లిమిటెడ్
(కె.యస్.కె ఎనర్జీ వెంచర్స్ లిమిటెడ్)
ప్రచురించిన పుస్తకాలు : చైతన్య
కెరటాలు కవితా సంపుటి (1992)





https://www.facebook.com/lugendra.pillai
klnath08@gmail.com
www.lugendra.blogspot.com
Ph:9177103112


అదే జీవితం –
కవి తన కవిత్వంతో స్పృశించే సరికి
పరవళ్ళు త్రొక్కి చైతన్యగీతమై దిక్సూచవుతోంది..
చీకటిని చీల్చుకుని సూర్యుడిలా ఉదయించడం..
లోని శత్రువును మట్టుపెట్టడం
ఇతని యుద్ధ తంత్రం.
లుగేంద్ర కవిత్వం ఓ వ్యక్తిత్వ వికాసమే..

మహోన్నత విజ్ఞాన చూపులకోసం
దుర్భిణీ పడుతున్నాడు..
మంచి ఆశయం కలిగి వుండటం ఇతని నైజం

మనో ప్రతిబింబాల్లో అప్పుడప్పుడు
ఆత్మ ముక్కలైన చప్పుళ్ళు.. వినిపిస్తున్నా..
ఎద సంద్రంలో ఎగిసిపడే
అలల కెరటాలను అదిమి పట్టడం
చేతకాక, అక్షరం మొలకెత్తి
శిరస్సు ఎత్తి నిలబడిన సూర్యుడిలా
ఉదయిస్తున్నాడు
నీరుగారిన వాడిని నింగిన నిలబెట్టాలని..
దేశాన్ని అంధకారంలో వదల్లేక.
సామాజిక చైతన్యం కల్పించాలని తపన



యశస్వి

కవి సంగమం

ఒక్కమాట

# ఎమ్.ఎస్ నాయుడు


పుట్టినది: ఏప్రిల్ 20, 1971
రచనలు: 1994 నుంచి..
'ఒక వెళ్ళి పోతాను'- 2001
 కవితా సంపుటికి అజంతా అవార్డు,
కవితలు ఇతర భాషల్లోకి అనువాదం.
నామాడి శ్రీధర్, అఫ్సర్, బమ్మిరమేష్
బాబు, పెద్ది రామారావులతో వీరు
కలసి రచించిన దీర్ఘకావ్యం 'అతడు-
ఆమె- మేము' అనువాదం "The
Little Magazine" లో
ప్రచురింపబడింది.





https://www.facebook.com/emes.naidu
msnaidu.blogspot.in
Ph: 9491439739


తడిలేని తలపులని
తుడిచేసుకోవాలని
పదాల్ని బయటే వొదిలి వొస్తాడు..
బర్వుగా లోనికి జారిపోతాడు.

నిరాశ్రయుడి గృహంలో
ఎడారి గాలిని తింటున్న
ఒక అక్షరం తో జతకట్టాడు
వొడిలిన వ్యాకరణాన్ని వొప్పుకోని వాడు..
పిచ్చుకల సమాధిపై
నీడల సీతాకోక చిలుక....
మా నాయుడుగారు.
యోధుడు కాని వాడెవడు
కవికాగలడు!!
ఉండగలడా!!
హాయిగా గాయాల్తో గేయాల్తో

కవి సంగమం

ఒక్కమాట

## మాదాల వేణు

విశ్వ వీధుల నుండి
చాందస చారిత్రిక ఒరవడిని ఖండిచే
గొంతుకతో తన గొంతు కలపాలని
పదును పెట్టిన అక్షరాల వేణుగానం.

ఎన్నో రంగులను పరిచయం చేసిన
నడకలముద్రలు వెలిసిపోకుండా
జీవితపు ఆనవాళ్ళను పోగేసుకుంటున్నాడు.

అరుణ కిరణ ఉదయంతో మెరవాలనీ,
ఊహల విరితోటలో వర్షధారలు కురవాలనీ,
సకల కళా సమ్మేళన భూతల వేదికపై
శాంతి కోరు వైతాళిక గిఇతం తానే కావాలని..
తన జాతి పదిలపరుచుకున్న అజరామర పీఠికలో ఆది
పలుకులన్నీ తన ఘంటమే రాయాలని ఉవ్విళ్ళు.

ఈ వేణువూదితేనే కరిగే శిలలెన్నో ..
లోకంలో.

పుట్టినది: నవంబరు 3
సినీరంగంతో అనుబంధం
దృశ్య మాధ్యమంలో ఉన్నారు



https://www.facebook.com/madala.venu
http://madalavenu.blogspot.in/

కవితత్వాలు

యశస్వి

కవి సంగమం

ఒక్కమాట

# మద్దాలి శ్రీనివాస్

పుట్టినది: డిసెంబరు 26, 1967
స్వస్థలం: గుంటూరు



https://www.facebook.com/maddali.srinivas.5

ఇక్షు సాగర రవి వచ్చేసాడు...
పద్య, వచన కవితామృదంగం వాయిస్తూ
యేదో మామూలు మనిషి సణుగుడు అంటూ

గురువును లఘువుగ మార్చిన
విష సంస్కృతిని నిలదీస్తాడు
ఇజాల బట్టలూడదీసి
దిగంబరాన్ని చూపిస్తున్న నిండు గుండెల భువి..
ఈ కవి.

అధోజగత్సహోదరులకు దివి..
పారాహుషార్!
నోటమాట తెలుగై ఉన్నంతకాలం
మనమంతా ఒక్కటంటాడు
సింహాల మధ్య తగువుకు కమిలి ఉన్నాడు

కలిపి కుడుతున్నాడు సమతా పతాక రంగుల్ని

ఒక్కమాట

# మాధవి అన్నాప్రగడ


పుట్టినది: ఆగస్టు 23

వివాహం: ఏప్రిల్ 23, 2004

ఊరు :  కుత్బుల్లాపూర్,

హెచ్.ఎమ్.టి టౌన్ షిప్, హైదరాబాదు

గృహిణి





https://www.facebook.com/annapragada.madhavi


వెన్నెలింట ..
ఆశల దీపాలు వెలిగించి
కొమ్మ కొమ్మకూ ...
పూల రాగం వినిపించి
ప్రేమ పొదరింట్లో .. అనుబంధాల పంటలెన్నో
పండాలని..!!!
దిక్కు-దిక్కు కు మొక్కుకుంటుంది...

ఆప్యాయతల జల్లు కురిస్తే
చాలనుకుంటుంది.
మనసుకు గుబులొచ్చి ...
ఆలోచనలకు..
ఆచరణకు మధ్య  నలుగుతున్నప్పుడు
ప్రశ్నలడుగుతూ
సమాధానపడుతుంది.
చావని ఆశ..
ఆగని తలపు..
తీరని మమతల
మాధవి..
సంతోషాన్ని, బాధని
అక్షరాల రూపంలో వ్యక్తం చేసుకుంటూ
బాధకి మాత్రం కొంచెం ఎక్కువగా
స్పందించే అక్షరాలు .

కవి సంగమం

ఒక్కమాట

# మధు ఇరువూరి


పుట్టినది: జూన్ 23
ఊరు: అశ్వారావుపేట,
ఖమ్మం జిల్లా


10వ తరగతిలో స్కూల్ పిల్లలు రాసిన కవితలతో "చిగురాకుల సవ్వడి" పుస్తకం వేసారు కన్నెగంటి వెంకటయ్య మాస్టారు.
ముందుమాట రాసిన ప్రొఫెసర్ బూదాటి వెంకటేశ్వరావు "కరువు"అనే కవిత రాసిన మధుని సన్మానించారు




https://www.facebook.com/madhueruvuri
madhueruvuri@gmail.com
Ph:9959446868


చిరునవ్వుకు నిర్వచనం ఎవరైనా అడిగారంటే..
చిరుపల్లవి అని చెపుతాడు..
ఏదో అజ్ఞాత జలపాతం
ఇతడ్ని కదిలిస్తోంది,
హర్షించిన మేఘం నుండి వర్షించినా..
రెక్కలు విరిచి, పక్కలు పొడిచి
పంజరంలో బంధించిన పసివయస్సును చూసినా..
సంభాషణలు సాగుతునే ఉంటాయి
అంతరంగంలో సంక్షిప్తంగా, సంక్లిష్టంగా....,
చీకటిని కూకటివేళ్ళతో సహా పెగల్చాలన్న ఆరాటంలో
రాతి గుండెల రాపిడికి రాలే ఈ మట్టి మనస్సు..
కాసింత కష్టమైనా కాగడపు రాత్రులే
బాగున్నాయంటుంది.
భానుడికి ఉన్నంత ఓపికా ..
బతుకు సంధ్యలో కలిసిపోతుందన్న దీనుడి బాధా..
ఇరువురివీ ఉన్నాయి మధులో.

గుండె బండలా మారినపుడు,
బంధాలు బందీలైనప్పుడు ఆత్మీయతలు
అణగారిపోతున్నప్పుడు
మానవత్వపు కన్ను మసకబారినప్పుడు
మనిషితనం చచ్చిపోతున్నపుడు
తన కలం కవనమై రవళిస్తుంది అంటున్నాడు

యశస్వి

కవితత్వాలు

ఒక్కమాట

# మన్సూర్

పుట్టినది: అక్టోబరు 23, 1988

వృత్తి: 'కంపోజ్ ఇంప్రెషన్స్' యాడ్ ఏజన్సీ లో

స్వస్థలం: నెల్లికొండి, మహబూబ్‌నగర్



https://www.facebook.com/mansu173
mansu173@gmail.com
Ph: 9701562909

నవ్వడం, ఏడ్వడం,
పరుగెత్తుతూ ఓడిపోవడం,
లేస్తూ పడిపోవడం,
తడబడుతూ అల్లుకోవడం-
నా వల్లకాదంటాడు..

ప్రేమించక ఉండనూలేడు.
మనసులోని మగువలోకి...
తప్పక చెయ్యని సంసారంలోకి..
లావా రగిలిన లోయల్లోకి,
తడి తగలని గాయాల్లోకి
చిన్న చిన్న గేయాలతో!
ప్రేమ ప్రయాణానికే సిద్ధం అవుతాడు
జ్ఞాపకాలతో...

ఎండినా, తడిసినా, వణికినా,
ఐదువేళ్ళు నోటికి అందాకే కదా!!
ఏమాటైనా..మన్సూర్ భాయ్!
తలదించుకుని గేర్ మార్చక తప్పుతుందా..
జీవితం పచ్చలైటు చూపిస్తుంటే..



కవితత్వాలు

యశస్వి

ఒక్కమాట

# మెహదీ అలీ

పుట్టినది: ఆగస్టు 20
ప్రభుత్వోద్యోగి, హైదరాబాద్



https://www.facebook.com/mehdinaghma
Ph:9553138488

ఏం నేర్పావో.. తెలియదు గాని
నేర్పించలేనిది ఒకటే ...
మర్చిపోవడం ఎలా అని .....
నిష్ఠురమాడినా శిలాప్రతిమలా ఉంటావు
కనుమరుగయ్యాక ఎలా సంకేతమిస్తావు?
అని ప్రశ్నించినా అది అలీ భాయ్ కీ జబాన్

భావుకతను శ్వాసించే ఈ మనసు..
ఏ తూఫాన్ నిన్ను కదిలించలేనంత దృఢంగా ..
నీ ఆకృతిని నువ్వే మల్చుకోమనీ ప్రబోధిస్తుంది

నిశీధి వలువలు ఒక్కొక్కటిగా జారవేస్తుంటే
అస్పష్టంగా బహిర్గతమయ్యే తొలి సంధ్యలా ....
నువ్వు ఎలా ఉన్నా ... నా జీవితానివి ...
అంటూ చెరిపేసిన అక్షరాలన్నింటినీ
మూట కడుతున్నాడు..
నేలమీద పడేవాడికి ఆసరాగా..

ఒక్కమాట

## మెరాజ్ ఫాతిమా


పుట్టినది: జూన్ 22, 1960
నివాసం:హైదరాబాద్
2013 లో అంతర్వేదన
కవితాసంపుటి వెలువరించారు
బాలికల వికాసం కోసం విద్యాసంస్థను
నడుపుతున్నారు




Fathimameraj3@gmail.com

ప్రతిరాత్రీ  జ్ఞాపకాలతో,
కన్నీటి కడలిని  దాటే యత్నం  చేస్తూనేఉంటుంది
ప్రస్తుతం.. చీకటి చిట్టిచేతుల్లో  చిరుదివ్వెనైనా
కావాలని..,
అక్షరకిరణమై  అంకితమయ్యింది.
అనుభవ జ్ఞాపకాలన్నీ  వెన్నాడుతుంటే..
అమ్మలా  అక్కున చేర్చుకున్న ఆత్మీయునికి
గువ్వగానో.., గులాబి పువ్వుగానో..,
నవ్వుగానో..,నడిచే దివ్వెగానో..,
అక్షరాన్ని మలచి అందించే కవితా సుమహారం

ఏదో ఒక రోజు
ఈ నిరంతర శ్రమ,
ఆ అంతర ప్రేమ  గుర్తించేరోజు వస్తుందని,
అంతర్మధనం శాంతించి ఆశల మేఘం వర్షిస్తుందని,
సృష్టి సమతుల్యమవుతుందని, నింగే కిందికి వంగి,
ఈజీవిని ఆర్తిగా హత్తుకునే రోజుకోసం
ఎదురుచూస్తూ.. కవితామాలలల్లుతుంది

అస్థిరబంధాలనుండి
అప్రమత్తంగా  ఉండాలని తెలిపే అంతర్వేదన
గాయమైన గేయం .. కన్నీరు తుడిచే చేయి..
ఆర్తనాదాల బాసటగా తన చేత.. రాత

ఒక్కమాట

# మెర్సీ మార్గరెట్


పుట్టినది:ఆగస్టు 23, 1983
వివాహం: ఫిబ్రవరి 14, 2013
వర్ధమాన కవయిత్రి గా ఖ్యాతి

కవిత్వశాల ఫేస్ బుక్ గ్రూప్ ద్వారా
సాహిత్య ఉపాసన చేస్తున్నారు.





https://www.facebook.com/bmercymargaret
mercydachiever@gmail.com
Ph: 9052809952


రాలిపొయిన ఆకులన్నీ గాలికి కొట్టుకుపోయి
తొలకరి వర్షం ఆసాంతం తడిపి గాలి గుస గుసగా
కొన్ని ఊసులు మోసుకొచ్చి
మెత్తగా తడుముతున్నప్పుడు
చినిగి పొయిన గుండెకు కుట్లేసుకుంటూ
మనసుకు అంటుకున్న మాటల మసి
తుడుచుకుంటూ
ఆకాశం వైపెత్తిన కళ్లు
కన్నీళ్ళ భాష మాట్లాడుతుంటే ..
అది మెర్సీ కలవరమే..

మెదడును మనసును
నిండుగా నింపే
ఏదో రసాయన చర్య
ఈమెలో ఎప్పుడు జరగాల్సిందే
జీవిత ప్రయోగశాలలో
ఎప్పుడు ఎదో ఒక కొత్త సృష్టిని చేయాల్సిందే

లోలోపలి సముద్రాల్ని ఈదుతూ
అనంతాలకావల ప్రశ్నల్ని వెలిగించి
ముందు నడిచిన వారి అడుగుజాడల్ని వెతుకుతూ
సుదూరతీరాలను చేరుకోవాలని
కలం పట్టింది

ఒక్కమాట

# మోహన్ రావిపాటి

పుట్టినది: సెప్టెంబరు 30
ఊరు : ఒంగోలు
ప్రస్తుతం:హైదరాబాద్ లో
వృత్తి : సినీ రచయిత , దర్శకుడు
"అంతర్ముఖం" అనే లఘు చిత్రానికి
దర్శకత్వం వహించారు.
"రిపోర్టర్' అనే సినిమాకు ఎక్సిక్యూటివ్
ప్రొడ్యూసర్



https://www.facebook.com/ravi.mohan.35
mail: ravi.mohan1979@gmail.com
http://somemohanam.blogspot.in/
Ph : 9700598799, 8977023929

జనాలందరికి కూడు పెట్టే
రైతన్నను భుజానవేసుకుని
భూమిని మింగే గద్దలను అదిలిస్తూ..
అద్వైత సిద్ధిని అనుభవించాలని
వడివడిగా అడుగులేస్తూ
యోజనాలు నడుస్తున్నాడు

భవిష్యత్తు గురించి కలల్లో,
ఊహల్లో తనను తాను ఊరించుకుంటూ
ఉడికించుకుంటూ, ఉపేక్షించుకుంటూ
ఆపేక్షించుకుంటూ,
సంసార కక్ష్య లో
పరిభ్రమిస్తూ, పరిక్రమిస్తూ ,
పరిశ్రమిస్తూ విశ్రమిస్తూ
సగటు మనిషికి ఊతమిస్తూ..
ముందుకు సాగటమే కదా
తనకు తెలిసింది!

మోహనరాగానికి
అక్షర సేద్యానికి..
చిరాయు ప్రాప్తిరస్తు

ఒక్కమాట

# మోహన్ రుషి


పుట్టినది: సెప్టెంబరు 12
స్వస్థలం: మిర్యాలగూడ
ప్రస్తుతం:హైదరాబాద్‌లో
వృత్తి: ‘కంపోజ్ ఇంప్రషన్స్’ యాడ్ ఏజన్సీలో
కాపీ ఎడిటర్

`సామోత`, `ధిమాక్ కరాబ్` ల
వ్యంగ్యాలతో.. లోకానికి చురకలంటిస్తాడు.
రాతల్లో తెలంగాణ ఆత్మను పట్టి
చూపిస్తాడు.




https://www.facebook.com/mohan.rishi
mohanrishi.73@gmail.com
Ph: 8897053093


తేపకొకసారి తేమను నిరూపించడం
ఇతని వల్ల కాదు!
జేబులో రాళ్ళుంచుకుని
పూల గురించి మాట్లాడడు..

అలజడి సృష్టించి మాయమవడం
తన నైజం...
తన బుక్‌పాత్ ల నిండా
బాధాసప్తశతుల్ని బండకేసి బాదిన గుర్తులే.
కానీ..ఎవరి సాహచర్యపు పరిమళం
ఈ ప్రపంచాన్ని ధిక్కరించే దిశగా
తన్ను సిద్ధపరుస్తుందో...
ఆ తోడుకోసమే ఇతడి అన్వేషణ.
మానవత్వపు కొరడాల్తో..నిబద్ధత నిప్పుల్తో..కలిపి
నిను మోస్తూనే నడుస్తున్నాం!
మోహనా!! ఎక్కడ వెతుకుదాం!! మళ్ళా!!
అక్షరాల్లోంచి తొంగిచూసే వాడిని
గుండెల్లోనా? గురుతుల్లోనా?

నీవా ఋషివి,
పై గుండీ విప్పి, అంగీ  వెనక్కి లాగితే,
తగిలే చల్లని గాలి చాలు నీకు.
మాకు.. నీ రాతలు కావాలింకా!

ఒక్కమాట

# మొయిద శ్రీనివాసరావు


పుట్టినది: జూన్ 1, 1980
వృత్తి: ఉపాధ్యాయుడు
మొయిద శ్రీనివాసరావు (టీచర్),
నెల్లిమర్ల-విజయనగరం జిల్లా.





https://www.facebook.com/srinivasarao.moida
moidasrinivasarao@gmail.com
Ph: 9908256267


ఆకలి లేఖలు రాసే ఆ కలం
పట్నం పాకెట్లో కూలాసాగా కూర్చున్నది కాదు.

చిందిన చెమటచుక్క
అక్షరాలా పూలై విచ్చుకున్న జీవనచిత్రం..
నోరుతెరిచిన శ్రామిక భాష

కార్మిక కొండచీమలను నడిపించే నిప్పుల శ్వాస.
గద్ద తలను సైతం ఎగిరెగిరి తన్నడానికి
సిద్ధంగావున్న కత్తెరపిట్ట!!

ఫ్యాక్టరీ పొగగొట్టంలోంచి
పొడుచుకు వచ్చిన
సరికొత్త సూర్యోదయం
కాకులమిల్లు సైరన్ మోతతో
నిత్య చైతన్యం కోరే నెల్లిమర్ల
తన ఊపిరి.. ఊరు.

సామాన్యుల పక్షం కాని
ప్రభుత్వాలను కూలదోసే
ఎర్ర చందమామ ఘాటు నీ కలం పోటు

ఒక్కమాట

# నాగేంద్ర భళ్ళమూడి

పుట్టినది: అక్టోబరు 19, 1974
స్వస్థలం: విజయనగరం



https://www.facebook.com/nagendra.bhallamudi

వ్యధలన్నీ అలల సవ్వడి
జీవితమో నది తప్పని పయనం
సుమ్మి అంటారు. నాగేంద్ర.

వెలుగు రేఖల పునరాగమనం కోసమే ..
ప్రతి సుర్యాస్తమయం
కవిత్వ సాగరాన్ని మథించే హృదయం,
శోధించే మార్గం వీరిది.

మనిషి కోసం ఈ మనసు పయనం
మానవత్వం అసలు తత్వం
అంతేలేని అంతర్మథనం..
పెనునిద్దర లేపే అక్షర శూలం.

అలసిన మనసును ఓదారుస్తూ..
రుతువులు చాటే
సత్యాన్ని చిగురింపజేస్తూ...



కవితత్వాలు

యశస్వి

కవి సంగమం

ఒక్కమాట

# నంద కిషోర్

ఓ ఫిబ్రవరి 19 న
విజయమ్మకు సదానందానికీ పుట్టాడు
'నీలాగేఒకడుండేవాడు ' పేరున తన
తొలి కవిత్వ సంపుటిని
10.11.13 న
పసి చేతుల మీద ఆవిష్కరించాడు
వయసుకి, విద్వత్తుకి, వృత్తికి కళ్ళాలేసి
జీవితరథాన్ని ఇప్పుడే
ఆధిరోహించాడు..
సారథి కాడిప్పుడు.. రథి
అస్త్రవిన్యాసం చేయబోతున్నాడు



https://www.facebook.com/1234nandakishore/
https://www.facebook.com/groups/186797008120946/
Ph: 8712829212

చిక్కటి అమావాస్య పూట
కాకరపువ్వొత్తులవలే పూసినోడు..
అనంత మేఘం ప్రియనేస్తం వీడు..
ఏ అమృత ధారల్నిఅందుకున్నాడో దోసిట్లోకి!!

గుండెపగిలే చప్పుడు చేస్తూ..
గుక్కపట్టే సహచరి గానాన్ని ఒడిసిపట్టాడు
వెచ్చని కన్నీటి భాషను కవిత్వ కాలవలకు మళ్ళించి
కండ్లారెబెట్టుకుంటున్నాడు.

వెన్నెల యేటిలో స్నానం చేసి
విచ్చుకున్న లేలేత పువ్వులా
వీడెప్పటికీ కవిత్వంలో నిలచిఉంటాడు!!

నెలవంక నెత్తిమీద నక్షత్రానికి అసూయగా ఉంది..
బహుశా అది విరహమేమో బుల్ బుల్!!

ఒకడుగు వేయమన్న
మన్ను మాట వినిపించుకున్నాడు..
'నీలాగే ఒకడుండేవాడు' అనిపించుకున్నాడు.
ఆశ్చర్యానికి పదాలులేని చలిలో
జీవితాన్ని వెలిగించుకుంటున్నాడు.
ఇక ఏకాలం ఈ ఏకాంతాన్ని వెక్కిరించేది!!

కవితత్వాలు

ఒక్కమాట

# నారాయణశర్మ మల్లావఝ్జల

పుట్టినది:అక్టోబరు 24, 1971
సీనియర్ సంస్కృత లెక్చరర్,
కవితా సంపుటాలు: ఉప్పెన 1997,
తమోచిత్రాలు 1999
ప్రగతిబాల శతకం (ఆటవెలది)- 1999
డా. ఎన్. గోపీ నానీలు-పరిశీలన
(విమర్శ -2005)
డా. సినారె నాగార్జునా సాగరం కళా
సాహితీ చందః పరిశీలన -2013
అనేక సాహితీ విమర్శల వ్యాసాలు
వార్త మొగ్గ లో మన శతకాలు -మంచి
పద్యాల శీర్షిక సం. న్నర పాటు నిర్వహణ



https://www.facebook.com/narayanasharma.mallavajjala.7
Ph: 9848348502

కవిసమయాలను వెదుక్కుంటున్నప్పుడు
సజీవ జీవన ప్రవాహం
పట్టుకొచ్చే పువ్వులన్నీ
అనేకానేక పుటల్లోంచి వీరి దోసిలి చేరతాయి.

పిడికిలెత్తిన మట్టికళ్లకు
వెలుగులద్దే అక్షరాలను
చేతులడ్డం పెట్టి మరీ కాస్తారు

చూస్తున్న దేన్నో పాగొట్టుకుని
వెదుకులాటలో రాస్తున్న చిన్నోడికి
`శక్తిమాన్'లా వీరే..
ఐస్ క్రీంలా కవిత్వం పంచడానికి
గాల్లో ఈదుతూ మోగే దోసిలి శబ్దం.

నవ్వుతున్న మౌనం వెనక
రహస్యంగా పారుతున్న
కన్నీరునీ కనిపెడతారు.
ప్రదర్శించే దర్శనంలో
కొత్తదనాన్ని చరిత్రకెక్కించి
పన్నీరు చిలకరిస్తారు

ఒక్కమాట

# నారాయణ స్వామి వెంకటయోగి


పుట్టినది: ఆగస్టు 12, 1965
వివాహం: ఆగస్టు 12, 1989
ప్రస్తుతం: Princessville, New Jersey
United States
స్వస్థలం: సిద్దిపేట్
విరసం సభ్యులు 1984 - 1997
(Cityunit Convenor)
పుస్తకాలు: ‘కల్లోల కలల మేఘం’,
(ఫ్రీ వెర్స్ ఫ్రంట్ అవార్డు లభించింది)
‘సందూక’ ప్రచురించారు
ఎడిటర్: విజృంభణ, ప్రాణహిత
సాహితీ విమర్శలు, వ్యాసాలు రాసారు





https://www.facebook.com/narayanaswamyv
swamyv@gmail.com
www.pranahita.org/


నిన్నటిని చెక్కుతున్నప్పుడు
రాలుతున్న నక్షత్ర ధూళి:
వెల్తురు సోకని మైదానాల్లో,
చేప కళ్ళల్లో కన్నీళ్ళను
దోసిళ్ళలో పట్టుకుని,
దారితప్పిన వెతుకులాట

పారిపోతున్న పక్షుల తలల కింద,
తుంచేసిన రెక్కలమీద,
గుచ్చుకుంటున్న పూల ముళ్ళపై
చెరిగిపోయిన ఆనవాళ్ళ పై..
వీరి కవితా పాదాలు
కళ్ళను పొడుస్తున్న
వొక నిరాకార కాంక్ష.
నిశ్శబ్దపు నినాదం-
యుగాలుగా వీస్తున్న ఆర్తి-

“నూరేండ్లు నిండుగ బతుకు బిడ్డా”
అని దీవిస్తున్న వెర్రి కోరిక..
ఎప్పుడవుతుందో తెలీని ఉదయంలో
వీరివే.. ‘హజారే ఖ్వాయిషే ఐసే’



కవితత్వాలు

యశస్వి

ఒక్కమాట

# నరేష్ కుమార్

పుట్టినది: జనవరి 24, 1986
స్వగ్రామం: గోదావరిఖని
సర్వీస్ ఇంజనీర్, ఎల్&టి



https://www.facebook.com/naresh.kumar.58555
Ph: 9581392840

అంబానీ... గట్ల సూతవెమ్రు బద్మాష్...!
కార్ల దిరుగుడుకాదు..కత్తివట్టుడంటె..
ఈ మాటెవడన్నా అన్నాడంటే.. అది నరేషే...

కలం తో కాదు
ఆకల్తోరాస్తున్నాడితడు
పేగుల్లో అగ్గిని పదాలకు పూస్తున్నాడు..

గుప్పెడు అగ్ని అంటుకోకముందు
అంతా వేడేనా అంటే..
మండుటెండలో
చలికాలాన్ని అమ్ముకునే ఐస్ వాలా లా..
సూర్యుడు కూడా
ఓ చీకటి ముద్దే కదా అంటాడు

అప్పుడప్పుడు
దేవుడితో దమ్ము లాగుతూ ..
నిన్ను కాదు..
నేను కవిత్వాన్ని నమ్ముకున్నానంటాడు..



కవితత్వాలు

యశస్వి

ఒక్కమాట

# నవీన్ కోటి


పుట్టినది: జూన్ 2, 1978
మహబూబ్ నగర్





https://www.facebook.com/naveen.koti.71
naveenkoti78@gmail.com


మిగుల్చుకోడానికేమీలేని
ఏళ్ళకేళ్ళ ప్రయాణం కన్నా
మనల్ని మనుషుల్ని చేసే  మిత్రులతో
ఓ గంట ప్రయాణం గొప్పదంటాడు.

గుప్పెడు మట్టిని చేతుల్లోకి తీసుకొని
తన గుండెకాయనుకుంటాడు.
జేబుల్లోకి వేసుకొని శ్రీగంధం చెట్టవుతాడు.

ప్రజలంతా సామూహికంగా
మట్టికోసం ప్రాణాలిచ్చే స్వప్నం.
మట్టిని ప్రాణవంతం చేసే స్వప్నం
ఇతని కళ్ళల్లో దాచుకున్న కోహినూర్ వజ్రం.

ప్రతి ఇద్దరి మధ్య కూలిన వంతెనల్ని
పునర్నిర్మించాలి పునః సృష్టించాలని
కోటి ఆశలతో ఉన్నాడు.
ఎర్రటి ఎండలాంటి మాటల్తో
వడదెబ్బలు కొట్టేవారినుంచి కాపాడాలని
బతుకు పుస్తకంలో
వాడిన చెట్టుకు ఆకులు గీస్తున్నాడు



కవితత్వాలు

యశస్వి

కవి సంగమం

ఒక్కమాట

# నవీన్ కుమార్ గడారి

పుట్టినది: ఆగస్టు 10, 1991



https://www.facebook.com/profile.php?id=100000462243203

ప్రేయసికి తన ప్రేమ తెలపాలని
ఓ అందమైన అక్షరం కోసం వెతుకుతుంటాడు.

మనుషులకు దూరంగా..
మనసులు మాత్రమే కనిపించే తీరానికి
చేరుకోవాలని తపన!
ఆలోచనలు అక్షరాల్లాగా మారి
ఏరులై పారుతున్నా..
చెమట వాసన నుండి దూరమవుతున్నందుకు
విలవిల్లాడుతున్న పదినోటు లా కంపిస్తున్నా..
అది నవీన్ కుమార్ గడారినే.

నాన్న లేని క్షణాలని నరికేయడానికి
ఒక్క ఆయుధమన్నాలేకపాయే..నని కలత..

అందుకోవాలనే రాస్తున్నాడేమో
ఇంకా అందని కొమ్మని!!

అక్కడెక్కడో నాన్న నవ్వుతున్నట్టున్నాడు
ఇతని కవిత్వం వింటూ మళ్ళీ.. !

కవి సంగమం

ఒక్కమాట

# నిర్మల శ్రీనివాస్

పుట్టినది: నవంబరు 13,
విజయనగరం లోని నర్సిపురం
గ్రామంలో..
ఊహ తెలిసింది ధవళేశ్వరంలో..
ప్రస్తుతం: అసిస్టెంట్ డివిజనల్
ఇంజనీర్ గా APTRANSCO లో
కొలువు..హైదరాబాద్ లో
మరచిపోలేని అనుభూతి:
పూణే లో జరిగిన మహిళా విభాగ
chess టోర్నీలో ఆంధ్రప్రదేశ్ తరపున
ద్వితీయ స్థానంలో నిలవడం



https://www.facebook.com/nirmala.srinivas.75
Email ID: m.nirmala.happy@gmail.com

గల గల కబుర్లు చెప్పేస్తూ ఉంటాడు
ఈమె.. చందురూడు...
తనతోనే కథ చెప్పిస్తుంది..
రంగుల కలలకు సాకారం,
అందని ఆశకు ఆకారం
కావాలంటే.. మనల్ని తనతో రావాలంటుంది..
నక్షత్రాలపై నడిపించి,
కాలం ఒడిలో వుంచి .. అలసే వరకూ జో కొట్టేసి,
దుప్పటి కప్పేసే నిర్మలాకాశం

కలత చెందింది కనులేగా అని..
పెదవులు పడి పడి నవ్వేనా...
ముళ్ళు గుచ్చింది పాదానికేలే అని..
నడకలు వడి వడి సాగేనా ..
గాయపడింది నీ హృదయమేలే అని..
గుండె చప్పుడు చేసేనా...అంటూ

ఊహా ప్రపంచం పంచుకున్న
కొన్ని క్షణాలు మనపరం చేస్తూ...
ఎప్పటిలా మనసున ఊసులు..
తనతో పంచుకోమని..
కవిత్వ వెన్నెల కురిపిస్తుంది నిర్మల



కవితత్వాలు

యాకూబ్

కవి సంగమం

ఒక్కమాట

# వర్మ కలిదిండి

పుట్టినది: జూన్ 11, 1975
స్వస్థలం: భీమవరం
వృత్తి: ఇంపోర్ట్ & ఎక్స్‌పోర్ట్స్ కన్సల్టెంట్;
Propritor, Pathfinder trading & Consultancy, Ayyappa Tranport; Domestic Logistics
`నేనుమాత్రం ఇద్దరిని` పేర సంపుటి వెలువరించే ప్రయత్నాల్లో ఉన్నారు




https://www.facebook.com/nvmvarma.kalidindi
Ph: 9948943337


తెలవారక ముందే
సంధ్యావందనం చేసుకోవాలని ఉవ్విళ్ళు...
పున్నమి మబ్బులు కమ్మి వెన్నల లేని రాత్రిన
ఆపసోపాలు..
చావని ఆశని బతికించుకోవాలనే.. అంటారు.

ఏ కాలంలోనైనా..
కలిదిండి వర్మ గారంటే.. విశ్వమానవులే.....
వారి వెంట నడిచామా!!
మనల్ని మనం పారేసుకోవాల్సిందే..

వీరికీ కవిత్వానికీ తేడాలేనట్టే....
వీరి ఉలికీ శిల్పానికీ తేడాలేదు..
ఆయినా తను మాత్రం ఇద్దరంటారు..


తడబాటులో తడిసి నవ్వుకోవడమే కాదు..
గడ్డి పరక ఊగుతూ చెప్పే ఊసుల్నీ వింటారు
వినిపిస్తారు..
సౌందర్యం పులకరించేలా..
బీభత్సం జలదరించేలా..

కవి సంగమం

ఒక్కమాట

# పద్మా శ్రీరామ్


పేరు: పద్మ కుమారి వంగర
పుట్టినతేదీ : 22 సెప్టెంబరు
ఊరు : ప్రస్తుతం :- భాగ్యనగరం
వృత్తి: సివిల్ ఇంజనీర్
1992 లో మొదలైన అక్షర యానం
ఒడిదుడుకులు లేకుండా కడవరకు
సాగిపోగలిగితే జన్మ ధన్యమనుకునే
చిన్ని సిరా చుక్క


https://www.facebook.com/sphoorty1
http://sphoorty1.blogspot.in/
vpadma39@yahoo.com
Ph: 9391357134


ప్రేమ స్వచ్ఛమైనదైతే
జ్ఞాపకం చాలు..
మమతలో నిజాయితీ ఉంటే
నేనే నీవై ఉంటే చాలు.
ఈ అద్వైతభావన
పద్మా శ్రీరాం అనే
అమాశజాడతెలీని జాబిల్లిది.
కనురెప్పల మైదానాలపై
కలల విత్తనాలు జల్లి
ప్రేమ మొలకలతో లోకాన్ని చూస్తుంది.
అనురాగాన్ని మాత్రమే శ్వాసించి
ఆత్మీయతను పంచే లేమల్లి.
మనసు కొమ్మ భారమైనప్పుడు
వసంతకోయిలలా వచ్చి
కలతల చిగుళ్ళు మేసి
ఓ పలకరింతతో  ఎద బరువు తీరుస్తుంది..
అమ్మ బొజ్జలో చీకటితోనే
కబుర్లు చెప్పి వచ్చినట్టుంది.
అందుకేనేమో..ఆదమరుపు భుజాన్ని చరచి
నీకోసం నువ్వే నిలవాలంటుంది

కవిత్వాన్ని ప్రేమించే ఈ కమ్మని అక్షరం,
చినుకు సాహిత్యాన్ని కురిపించే చిరుజల్లు

యశస్వి



కవితత్వాలు

కవి సంగమం

ఒక్కమాట

## పార్థసారథి ఉటుకూరు


పుట్టినది: సెప్టెంబరు 14, 1967

బ్రాహ్మణ సేవాసంఘం,
కోశాధికారి, విజయవాడ





https://www.facebook.com/pardhasaradhi.vutukuru


వద్ద వున్న పది రూపాయిలు
లేని వంద తో సమానం

ఆనందం అలజడి బయట లేదు
అంతా నీలోనే వున్నది
మంచి రూపం వుంటే ఏమి లాభం!

మంచి మనసు వుండాలి కదా నేస్తమా!! అంటూ..
మనుషులను నిజానికి దగ్గరగా బతికే విధంగా
చైతన్యం చేయాలని దారి తప్పిన కృష్ణులకు,
మేధావులకూ ఉపదేశిస్తున్నాడు ఈ పార్థుడు.

గుర్తుంచుకోవాల్సిన మాటల్లో మకుటం:
మంచి వ్యక్తుల చేతిలో
అంతా మంచి జరుగుతుంది...
మనం ఎక్కడ వున్నా సోదరులమే
మడిసి గా పుట్టినందుకు
కనీసం మానవత్వం వుంటే చాలు
అది మరువ వద్దనే.

ఒక్కమాట

# పట్వర్ధన్ ఎమ్.వి.


పుట్టినది: జూలై 31, 1969
వృత్తి: తెలుగు ఉపన్యాసకులు,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, (-లక్షెట్టిపేట)
స్వగ్రామం: చెనూరు, ఆదిలాబాద్.
రచనలు: శ్రీ వాసర జ్ఞాన సరస్వతీ శతకము, శ్రీ షిరిడీ సాయి మహిమామృతము (పద్య కృతులు). జనాంతర్గామి (తెలంగాణా ఉద్యమ దీర్ఘ వచన కవిత)





https://www.facebook.com/patwardhan.mv
email: rasajhari@gmail.com,
Ph: 9393751540


సందిగ్ధ సంధ్యారావం
పిల్లన గోవినంతా కలవరపరిచిన వేళ
మిత్రుల్ని మునివేలు పట్టుకు నడిపించే
అనురాగ వాయువులు కమ్మని కోరతాడు.

మనం చూస్తున్నది అర్థంకాని సమయాల్లో
మనం మనుషులమని సాక్ష్య మివ్వమంటాడు.

కాలం కప్పిన అగ్నిపర్వతాన్ని కదిలించి
గడ్డకట్టిన కన్నీటి కడలి గుండెను కరిగించి
స్వరాన్ని భాస్వరంగా మార్చి
ప్రశ్నలను మర ఫిరంగీల్లా పేల్చి
ఆశకు యాసకు పటం కట్టిన
దార్శనికుడి తరుపున నిలబడ్డాడు.
అతడి ఉద్దేశం ఏమైతేనేం!
వొంటరి తనంలో మనసు గిరికీలు కొడుతూ మునిగి
పోతున్న వేళ కవిత్వాన్ని రికార్డు చేసి తేలికపడతాడు.

అందరిలోనూ అమ్మనే చూడాలనే నిత్య బాలుడు.
నాలుగు అక్షరాల పొగడ పూల చెట్టు
జీవితాశయం:
మనిషి తనాన్ని కోల్పోకుండా బతుకాలనే

కవి సంగమం

## ఒక్కమాట బహుదూరపు బాటసారి

పేరు: ఫణికుమార్
నివాసం:హైదరాబాద్



https://www.facebook.com/baatasaari.bahudoorapu
pho : 8106 12 96 12

వాడిన మొక్కకి తెలుసు
మరో అంకురం ఈ పుడమి పై ఉదయిస్తుందని...!
ఓడిన మనసుకే తెలుసు
ఆ కసిలో గెలుపు పుడుతుందని!
నిన్నటి అమావాస్య ని చూసిన కళ్ళు
నేటి పున్నమి చంద్రుని చూడక తప్పదుగా!

మబ్బుల్ని వీడి పుట్టిన వసంతానికి
కనపడ్డ స్నేహ చంద్రుడు
బహుదూరపు బాటసారి ఫణికుమార్.

మల్లెల, వెన్నల ఆటకి
ఈ రేతిరి అతిథిని ఆహ్వానిద్దామా!
నిట్టూర్పుల ఆవిరిని
మల్లెల పాన్పుకు విందులు చేస్తూ
మనసు పుస్తకం తెరిచి ఉంచాడు.
దయలేని దేవుడ్ని
పాపీ చిరాయువు అంటాడు..
కులంతోక ఏదైనా
మనమంతా ఒకే తాను ముక్కలమంటాడు.
జీవిత రహదారుల్లో
శుభ యాత్రలే జరగాలని
ఆకాంక్షిస్తున్నాడు.

యశస్వి




కవితత్వాలు

కవి సంగమం

## ఒక్కమాట ఫణీంద్రరావు కొనకళ్ళ

పుట్టినది: సెప్టెంబరు 26, 1951
వివాహం: ఫిబ్రవరి 4, 1976
ఊరు : రాజమండ్రి; నివాసం :
గాంధీపురం 2,
AP PAPER MILLS లో
Dy. General Manager (Rtd.)
"కొనకళ్ళ తేజస్ కుమారి" అనే పేరుతో,
కథలు, వ్యాసాలు వ్రాసేవారు.
హాబీలు: ముగ్గులు, ఎంబ్రాయిడరీ
డిజైనులు, పాటలు పాడటం,
ఫ్లూట్,బాంజొ,కీబోర్డ్, మౌత్ఆర్గాన్
వాయించటం




https://www.facebook.com/phanindrarao.konakalla
https://www.facebook.com/groups/krkvphanindrarao/
krkvphanindrarao@gmail.com
http://phanindrakonakalla.blogspot.in/


చందమామ..వెన్నెల వలలో మైమరచినా,
బాధతో కళ్ళుమూసుకున్నా ఎదురుగా ప్రియ సఖే!
సుడిగాలిలో ఆరని దీపం.. వీరి మనో ధైర్యం.
హృదయరాగాలు పంచుకుంటూ,
ప్రేమకి ప్రతిరూపంగా నాటిన,
ఆ లేత చిగురుల చిన్ని మొక్కను
తనివితీరా చుసుకుంటూ.. కవిత్వమై జీవిస్తున్నారు.

కొక్కొరోకో లెక్కలకు,
కావ్ కావ్ ల ముందుచూపులకు, చీమల కవాతుకూ
నిశతదృష్టి డేగలకూ, గోధూళి వేళ..
గూళ్ళకు చేరే పిట్టలకూ సలామ్ చేస్తూనే..
సాయం తలవనివేళ జాలిచూపులెందుకని,
మాటలు మాత్రమే వచ్చిన మనుషులని ప్రశ్నిస్తారు

ప్రేమకు, జీవితానికీ మధ్య
సమ్యమనం కనబరుస్తారు.
తన ప్రపంచం తనదన్నా,ప్రేమే పరిమళమైన శ్వాసని
ఆస్వాదనకు దూరం చేయగలమా!!
వీరికి మావిడి చెట్టుమీదికోయిల
కో..అంటే ఊరిచివరి కొండల్లోంచి..
కో..అని
సమాధానం విన వస్తూనేవుంటుంది.

యశస్వి

కవితత్వాలు

క్షేత్ర సంగమం

ఒక్కమాట

# పోతగాని కవి


పేరు: పోతగాని సత్యనారాయణ
పుట్టినది: ఆగస్టు 20, 1976
స్వస్థలం: గంపలగూడెం
జిల్లాపరిషత్ హైస్కూల్, భీమవరం,
ఎర్రుపాలెం మండలం ఖమ్మం జిల్లా
పుస్తకాలు : 2005:
ప్రవాహ స్వర్శ 2010 అనల సమీరం
ఎక్స్ రే అవార్డు(2007) మానస
అవార్డు(2008) వేమన సాహితీ కళా
వేదిక అవార్డు(2010)





https://www.facebook.com/potagaani
Ph: 9441083763


నాగరికాన్ని మెడకు వేళ్ళాడేసుకున్న నగరం
పల్లెతనాన్ని పొలిమేర వెలుపల
నిలబెడుతుందన్న బాధ..

క్షేత్ర సంగమమైన బీజం
కలల పంటకు ప్రాణం వేణువూది
జీవననాదాన్ని పలికిస్తుందన్న ఆనందం..

నెర్రెలిచ్చిన జీవిత చీకటి మైదానంలోకి
వర్తమాన శిఖరాన్నెక్కి చకోరమై నిరీక్షించే కవి
పోతగాని..

సరదాల వరదలై సాగే కవితాప్రవాహం...
మైకం ముసరని వేకువ కోసం
జనం పూనిక అనివార్యమని
ఈ కవి కోడై కూస్తున్నాడు..

ఆగని శ్వాస ..
పోరాటాన్నే ప్రేమిస్తుంది కదా!!



యశస్వి

ఒక్కమాట

# ప్రసాద్ అట్లూరి

వృత్తి : బిల్డర్ (నిర్మాణరంగం)
నివాసం : నిజాంపేట్,హైదరాబాద్
జన్మస్థలం : ఉనికిలి , కృష్ణ జిల్లా

సాహితీ ప్రయాణం :
ఫేస్బుక్ లో 'మణిమాలిక' గ్రూప్ నిర్వహిస్తున్నారు



https://www.facebook.com/prasad.atluri
http://www.telugulokavithalu.com/
సెల్ నెం : 500087000

ఊహలు ...
మనసును మోసే గుర్రాలయితే
వాస్తవాలు...
ఎగిరెగిరి తన్నే గాడిదలన్న మాట
ఓ బాణమై గుచ్చుకుంది.
ఏ సాహిత్యపు మొలకైనా సామాజిక
రుగ్మతల్ని నయంచేయగలిగే ఔషధ గుళికైతే
ఎంతబావుణ్ణు...అనుకుని కవిత్వం వెలువరిస్తున్నారు.
విధికాలం మీదపడేసిన
వృద్ధాప్యాన్ని కప్పుకొన్న అవ్వపైనా..
సినీ ఆకాశం నుండి వినీల ఆకాశంలోకి
రాలి ఎగిసిన తార పైనా,
కనుమరుగైన పిచ్చుక పైనా.. ఒకే జాలి..వీరికి..

తోడైనందుకు...ప్రతి అడుగుకీ నీడైనందుకు
అక్షరంతో కాలగమనాన్ని నిలువరించే ప్రయత్నం
ఏం సాధించావనేదానికి పోయేలోపు మనం
తెలుసుకున్న పదాల అర్థాల సారమే కొలమానం
అంటున్నారు .... ప్రసాద్ అట్లూరి.
గుండె గదిలో భద్రంగా ఉన్న గతం పునాదులపైనే
నిలబడ్డారు.. హృదయం ధనస్సును వంచి
భావాల బాణాలు ఎక్కుపెడుతున్నా రు

కవి సంగమం

ఒక్కమాట

# ప్రతాప్ కత్తిమండ


పుట్టినది : జనవరి 21, 78
పగిలిన అద్దం కవితా సంకలనం
ఊరు: మలికిపురం, రాజోలు
తాలుకా, తూర్పు గోదావరి జిల్లా
వృత్తి :జర్నలిస్ట్ & వికాస్ వొకేషనల్
కాలేజి ప్రిన్సిపాల్
ప్రచురించిన పుస్తకాలు:
దెయ్యం బాబోయ్! (నవలిక ),
పగిలిన అద్దం (కవితా సంకలనం)





https://www.facebook.com/pratap.kattimanda
pratapkathimanda@gmail.com
http://kathimanda.blogspot.in/
Ph :9000343095


ఆలోచిస్తే...అరణ్య రోదనే!
కానీ ఉండలేరు..
అన్వేషిస్తే ప్రసవ వేదనే!
కానీ ఆగలేరు
కిరణాల కోసం వెతుకులాటే బతుకు బాట!
అనుకుంటారు ప్రతాప్

పగిలిన అద్దంలో ప్రతిబింబాలే వీరి కవితలు..
అక్షరాల పిలుపులు

కారుతున్న కన్నీరు,
జారుతున్న మనసు..
కెరటాల సముద్రం కన్నీటి హృదయం
కష్టాల జీవితం సాగే పయనం..
అలల గమ్యం బతుకు నావ తెరచాపలా
దరి కోసం ఆరాటం జీవిత పోరాటం!

లక్ష్యం, గమ్యం ఒక్కటే!
ఓటమిని
లక్షల మైళ్ళ దూరంలో ఉంచాలని;
సామాజిక చైతన్యం కవిత్వం ద్వారా కూడా
సాధించవచ్చనే.

యశస్వి

కవితత్వాలు

ఒక్కమాట

# ప్రవీణ కొల్లి


పుట్టినది: మే 15
నివాసం: దుబాయ్
స్వస్థలం: విజయవాడ
వృత్తి: యూనివర్శిటీలో బోధన





https://www.facebook.com/praveena.kolli
http://alochanalu.wordpress.com/
email: Praveena_kolli@yahoo.com


కడుపులో దాచుకున్న ఎన్నో ప్రశ్నలు..
మెదళ్ళలో కదలిక తీసుకు రాకపోతాయా అని
ప్రశ్నించి నలుదిక్కులా ప్రతిధ్వనిస్తుంది

కురిసే ప్రతీ చినుకు అద్భుతమే
ఈ ఇంద్రధనుస్సు రంగుల కథకి..
అనుభూతి కోసమే జీవించే క్షణాలను
మనసు కెమేరాతో ఫోటోలుగా తీసి
మది ఆల్బంలో
భద్రంగా దాచేసుకుందామని...

ఆశారసహీన జీవితాలో వెన్నెల లేవని బాధ..
నల్ల మబ్బుల నీటి భారం మోస్తున్న బలశాలి
కడవల కొద్దీ తోడినా
ఊట బావిలో ఊరే ఆలోచనలు ప్రవీణవి

అమ్మ కౌగిలి, కాగితం పడవ
నెమలీక, ప్రేమలేఖల స్మృతి రాగం
అంతర్గుహ లోనూ
తనను వెతుక్కునే ప్రయత్నమే
ఈమె కవిత్వం..
మార్జిన్లో రఫ్ వర్క్ మర్చిపోదు..
రాయటం ఒక అనుభూతి కదా!

కవి సంగమం

ఒక్కమాట

# పులిపాటి గురుస్వామి


పుట్టినది: మార్చి 31, 1970
ఆయుర్వేద వైద్యులు
నివాసం:హైదరాబాద్
చెమ్మ – 2001
జీవగంజి - వీరి కవితా సంపుటాలు
మరొక కవిత్వ పుస్తకం ముద్రణలో
తీసుకువచ్చే ఆలోచనలో ఉన్నారు





https://www.facebook.com/pulipatiguruswamy
anandudu@gmail.com
http://pulipatikavithvam.blogspot.in/
Ph: 098 48 887904


పూల రెమ్మల లాంటి
మృదువైన కవిత్వం,
సెలయేటి గలగలల
కమ్మని సంగీత శబ్దం

మనసును పరవశం
చేసే మార్మికత
ఈయన
కవితలలోని ప్రత్యేకత.

వీరి కవిత్వం చదవడం
ఒక అనుభూతి,
ఒక అదృష్టం.
ఒక పరిచయం,
ఒక ఆనందం

అద్దానికి మర్యాదలెందుకని..
ఉన్నదున్నట్టు చెబుతున్నా.
`అంతా పసి హృదయం తో మొదలు పెట్టాలి
మనసును శుభ్రంగా నడిపించాలి
అదే కొత్త'
అంటారుగా మీరు!!

యాకూబ్

కవితత్వాలు

కవి సంగమం

ఒక్కమాట

# పూర్ణిమ సిరి


పుట్టినది: నవంబరు 7
వివాహం: ఆగస్టు 28, 2005
నివాసం:హైదరాబాద్





https://www.facebook.com/poornima.siri
Ph: 8019447576


ప్రణయ ప్రహేళికలో..
ఎన్ని నిశిరాత్రులకి
వేకువలను నివేదించాలో
ఎన్నిమార్లు కాలంతో కరిగిపోవాలో
ఆత్మలోకి ఇంకెన్ని అక్షరాలు
ఇంకించుకోవాలో..
మునివేళ్ళతో లెక్కించుకునే
తెలుగమ్మాయి.

కాల పరీక్షకి ఎదురునిలచే
ఒక్క వాక్యం కోసమే
రాస్తున్నట్టుంది

అంతరంగావిష్కరణలో
శాశ్వతత్వం చేకూరే దారిన
ఈ కవయిత్రి సాహితీ ప్రయాణం

నిశ్శబ్దం గుండెపగిలే రొద చేసినప్పుడు
పెదాలు మనసు మువ్వ ను మోగిస్తాయి
నిరాశ హత్తుకున్న వేళ
పదాలలోంచే  ప్రాణవాయువు
పీలుస్తుంది
ప్రాణశక్తి వేర్ల నుండే ప్రసరిస్తుంది

యశస్వి

కవితత్వాలు

కవి సంగమం

ఒక్కమాట

# పుష్యమి సాగర్


పుట్టినది: సెప్టెంబరు 1, 1982
వివాహం: 10, నవంబరు 2013
కవిత్వం పట్ల అనురక్తితో
కవిసంగమంలోనూ, కవిత్వశాల లోనూ
విశ్లేషణలు, రచనలు చేస్తున్నారు,



https://www.facebook.com/profile.php?id=100004224340688
Ph: 9010305324


వెన్నెల వదిలేసిన కిరణాలను
ముద్దాడుతూ .....
వంటరితనపు గొంగళి కప్పుకొని ..
ఈ శ్రామిక సూరీడు రోజొక మబ్బవుతున్నాడు..

దారి చూపే తోడు లేక..
రాసుకున్న అనుబంధాల పుస్తకాల్లో
కొట్టివెయ్యబడ్డ రాత..వీరి గీత

కడుపుకొట్టిన కొత్త సంస్కృతిపై
రెక్కలు తెగిన తుమ్మెదరొదలా
ఈ సాగర ఘోష

మట్టితో మమేకం అయిన విత్తనమైనా,
నిప్పులా రగిలే నరమైనా
వీరి నోట ప్రశ్నై ఎండగడుతుంది

అప్పుడప్పుడు..
వలపు బిందువులని అద్దుకున్నట్టు..
గడపన కిరణం గుచ్చుకున్నట్టు..

# ఒక్కమాట ఆర్ రామకృష్ణ మూర్తి

పుట్టినది: డిసెంబరు 21
పిట్టంపల్లి, నల్లగొండ జిల్లా
ప్రజారోగ్యం , అంగవైకల్యం అంశాలలో
నిపుణులు,
పరిశోధనా పత్రాలు, పుస్తకాలూ రాసారు
'నాయకత్వం - సంస్థాగత సామర్థ్యం '
అనే అంశంతో Ph.D
ఆరోగ్యం, విద్య, పేదరికం అంశాలపై
శిక్షణ , పరిశోధన
'ట్రాన్స్ ఫాం' అనే సేవా సంస్థను నెలకొల్పి
ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలతో కలిసి
పనిచేస్తున్నారు.



https://www.facebook.com/rrkmurthy
http://murthyrrk.wordpress.com/
http://transformtrust.wordpress.com/
Ph: 9963811996

ఉండుండీ గుండెను తాకుతున్న
ఉరుముల చప్పుడు చెబుతున్న నిజం
చేదు సుఖమే హాయి అని..
పగిలిన సిపాయి మోకాటి చిప్ప
స్రవిస్తున్న రైతు పాదం సాక్షిగ..
పేదవాడి కన్నీటిని
నేలరాలనీయవద్దని ఒక అన్న ఆన..

అదుగో అమ్మకడుపులో
తమ్ముడు అభిమన్యుని అదిలిస్తూ..
ఆర్. ఆర్. కె. మూర్తి .

నక్షత్ర మండలాలను చిరు గీతలతో కలిపి
చీకటి రహదారుల వెలుగుచుక్కలు వేసి
మొండి మొదళ్ళకు ఆకు రవ్వలు దిద్ది
ఒక రోజు ఓనమాలే
దిగ్దిగంతాల పూలు పూయిస్తాయన్న
ఆశతో..రాస్తూ..

మనో నిర్మిత గాంధర్వ శిల్ప మూర్తి



కవితత్వాలు

యశస్వి

ఒక్కమాట

# రావి రంగారావు

పుట్టినది: జూలై 10, 1952
ఆంధ్ర జాతీయ ఉపాధ్యాయశిక్షణా
కళాశాల విశ్రాంత ప్రధానాచార్యులు
పిల్లలతో కవిత్వ రచనా నైపుణ్యాలు వీరి
Ph.D.పరిశోధనాంశం. Education
research director, NU;
2007 కవితాసంపుటి: ‘కుంకుడుకాయ’
40 పుస్తకాలు ఇప్పటివరకు..
7 వచనకవితాసంపుటాలు, 6- సాహిత్య వ్యాస
సంపుటాలు, పద్యకవితా..-4, బాలసాహిత్యం-
4, మినీకవితాసంపుటాలు-7



https://www.facebook.com/raavi.rangarao.5
raavirangarao@gmail.com
Ph:9247581825

పెద్దలమాటను
"మనసులో నాటుకో, పచ్చని చెట్టుగా బతుకుతావు,
కమ్మని భవిష్యతు పొందుతా"వంటారు రావి రంగారావు
దీపం వీరి ఆదర్శం..
సందేశ సూర్యగ్రంథాలు వీరి కవితలు
నిజంతో ప్రతి ఇంటిని వెలిగించాలని,
విద్యుత్తుతో చీకటిని నలిపేయాలని ఆరాటం.

కవిత్వం వీరికి ప్రసరిస్తున్న గాలి,
ప్రవహిస్తున్న నది,
ఉబికొస్తున్న బడబానలం,
ప్రజ్వలిస్తున్న ఆకాశం,
పరిభ్రమిస్తున్న భూమి

“పనికిరాని మిణుగురులకోసం
మనలో మనం చెండాడుకోవటం ఘోరం..
మన చేతు లన్నీ కలిపి ధ్వజ మెత్తితే
అదే దేశమాతకు కొత్త సూర్య హారం.. “
అన్నదే వీరి సందేశం



కవితత్వాలు

ఒక్కమాట

# రాఘవరెడ్డి రామిరెడ్డి


పుట్టినది: జూన్ 1, 1974
ఉపాధ్యాయులు, జిల్లాపరిషత్
అలవలపాడు, ఒంగోలు జిల్లా
రచనా వ్యాసంగం: కథలు, కవితలు
కవిత్వంలో శివారెడ్డి,
కథల్లో పతంజలి గార్లను ఇష్టపడతారు





https://www.facebook.com/raghavareddy.ramireddy
Ph: 9652902192


వేచి ఉండే ఓపిక తానై..
పాఠం చెబుతున్నాడు ఎర్రగానే..
జీవితం గురించి
అడవి పాడే పాటలుంటాయని..
నిషిద్ధగానపు నిజాలుంటాయని..
మరణంతో ఆగని రణాలుంటాయని ..

వీరుల గాయాల నెత్తుటి పంట లాంటి మంటలో
పదానికి పుటం పెడుతూ..
శివుడాజ్ఞ ను ధిక్కరించే చీమలకు జై కొడుతూ..
విశాల వనసీమల్లోకి
అగాధ జలరాశుల్లోకి
నీరవ నిశీథుల్లోకి
కవితా దేవేరి వెంట నడుస్తాడు..

ఇంటి దగ్గర కొన్ని కన్నీటి చుక్కల
ఎదురుచూపుల్ని మర్చిపోడు..
స్నేహ పరిమళంతో జీవించవచ్చని
తెలిసినోడు ఈ రాఘవుడు

కవి సంగమం

ఒక్కమాట

# రాజ్ కుమార్

పుట్టినది: డిసెంబరు, 10
వృత్తి: లెక్చరర్, APTWR Soceity,
రాజేంద్ర నగర్,హైదరాబాద్

వీరి కవితలకు రంజని కుందుర్తి
అవార్డు రెండుసార్లు
మధిర సాహిత్య సంఘం వీరి
మట్టివేళ్ళు కవితకు బహుమతి,
అధికార భాషాసంఘం తెలుగు భాషపై
వ్యాసపోటీలో బహుమతి
కొన్ని సాహిత్య వ్యాసాలు రాసారు




https://www.facebook.com/rajkumar.madipalli
http://rajkumar-madipalli.blogspot.in
Ph: 9949699215


అనంత అనుమానాల
అపార నీరవ పారావారాల
చూపుల ఈదులాట.. ఇలా ఎన్ననీ..? ఎంతనీ..?

మనసున పెంచుకున్న ముళ్లకంప
ఏదో తీరుగ బయటకు పొడుచు కొస్తుంటే...
ఎట్ల అలాయ్ బలాయ్ చేసుకుంటం!! అంటడు
రాజకుమార్ మడిపల్లి.
ప్రశాంతంగా పాఠాలు చెప్పుకుంటున్నాడు ..
అయినా కిచ కిచలు లేవని దుఃఖం..!
అలముకున్న స్నేహం, ప్రేమ,
బంధుత్వాల రంగుల గాఢతలో వెలసిపోయే
లోకపు రంగులు, మనుషుల వర్ణాలు
చీకటి మూసిన రెప్పల్లో
సుప్తచేతన లిఖించిన కంటిజీరలే..

ఏ అద్దానికి అందని కవిత్వభాష నవ్వు
ఒక మంచి భావనకు ఉప్పొంగే మనసు కనబరిచే చేష్ట.

మనిషి మనిషిగా నిరూపితం కావడానికైనా
మనస్ఫూర్తిగా నవ్వాలన్నది ఇతని మాట.



కవితత్వాలు

యశస్వి

ఒక్కమాట

# రాజశేఖర్ గుదిబండి

పుట్టినది: మార్చి 16,
రాజశేఖర్ గుదిబండి (చంద్రం)
వల్లభాపురం, కొల్లిపర మండలం;
గుంటూరు జిల్లా
నివాసం: విజయవాడ



https://www.facebook.com/rajasekhar.gudibandi
graajasekhar@gmail.com
Ph: +91 9441176674

అన్నార్తుల ఆవేదనలు
పేదవాళ్ళ మండే డొక్కలు
కూలి వాళ్ళ చిరిగిన నిక్కర్లు
నడివీధిలో దిగంబర రూపాలు.
పేవ్ మెంట్ల మీద పాపాలు.. ఇదే కవిత్వం..
జన జీవన సారం ఇదే వీరి కవితా సారం.

కాలంతో కలలతో , కన్నీళ్ళతో ఆశలు ,
ఆశయాల కోసం యుద్ధం చేయాలని..
ఒడ్డున పడ్డ చేప పిల్లకి కొంచెం కన్నీరైనా ఇవ్వమని
జనమంతా ప్రవహించే జ్ఞాపకమవ్వమని..,
శతాబ్దాల నిశ్శబ్దాన్ని భరిస్తున్న
హృదయం రోదన వీరిది.

సజీవమైన జ్ఞాపకాలు
అవ్యక్త అగ్నిజ్వాలలైన చంద్రుడు రాజశేఖర్ గుదిబండి.

వసంతాలు, సూర్యోదయాలు కాదు.. ఎప్పుడో
పోగొట్టుకొన్న హృదయం తిరిగి రావాలంటారు.
మనస్సుని హృదయాన్ని ఏకం చేసేదే కవిత్వం
అన్న శ్రీశ్రీ మాటల్ని విశ్వసిస్తాడు.



కవితత్వాలు

యాకూబ్

ఒక్కమాట

# రాజ్ కుమార్ బుంగా

పుట్టినది: 18, మే

వృత్తి: Software

ప్రవృత్తి: నిన్నటికంటే ఈ రోజు దేవుణ్ణి ఎక్కువుగా వెదకడం



https://www.facebook.com/rajkumar.bunga
email: vodharpu@gmail.com
http://www.vodharpu.com
Ph: 088 86 548889

సాయంసంధ్య వేళ లభించే
కవిత్వపు విందుకు ...
ఉదయాన్నే హృదయాన్ని
ఉతికి సిద్ధం చేస్తాడు.
నిర్భయ కన్నీటి వ్యధను
రాసుకున్న అన్న ..

ఎండిన పేగుకు అందిన మెతుకు
మండుటెండలో అమ్మ చెంగు
ఇదిగో ఇప్పుడు ఇతని కవిత్వం..

రాత మీదైనప్పుడు..
పతితగీతం
పరమగీతం తేడా ఏమిటి!!
గోడకు వేలాడుతున్న ఫోటోయేనా ?
..ముందు తరానికి గొప్ప పాఠం..
మీ త్రీ-జి పద్యం కాదా!!
త్రాహిమాం నీ కవిత్వ స్పార్క్ కు..
ఆర్కే!!

ఒక్కమాట

# రక్షిత సుమ

పుట్టినది: జూలై 10
ఇంకా చదువులతల్లి ఒడిలోనే
కూర్చునే వయసు
తండ్రి లక్షణమేమో..
ఆధునిక లక్షణగ్రంథమనుకుని
జీవితాన్ని కవితలల్లోనూ
చదువుతుంది



https://www.facebook.com/rakshita.suma
rakshitasuma.blogspot.in
nivas.katta74@gmail.com
Ph:73969 36246

డౌటుంటే డాడీనడిగే ..
అనుమానముంటే
అమ్మనడిగే వయసులో
గురివైపు సాగాలని గుర్తెరిగిన పసిమొగ్గ..

మసిబారని ఆలోచనల మెరుపు
వెన్నెల సహనం చిందించే ఈ చిరునవ్వు
చీమను కూడా కుట్టనివ్వదు..

పాపా! చేప ఎందుకెండలేదంటే..
బోనాల పండక్కి
చీమ చిందేసింది కదా
అంటుందీ సిసింద్రీ.

బట్టీలు పట్టడమే కాదు
ప్రపంచంతో కుస్తీలు పట్టడం
నేర్పండయ్యా సార్లూ..
అంటూ చైతన్యాన్ని కట్టగడుతుంది
మట్టివేళ్ళ పాఠాలు నేర్చిన ఈ లేచిగురు.

ఒక్కమాట

# రాం కిషన్ ధర్మపురి


పుట్టినది: మే 9, 1963
వృత్తి: దక్కన్ గ్రామీణ్ బ్యాంక్,
మంచిర్యాలలో
పాటల రచయిత, స్వరకర్త





https://www.facebook.com/raki9dharmapuriAPindia
http://www.raki9-4u.blogspot.com/
http://www.rakigita9-4u.blogspot.com/
rakigita9@yahoo.com, rakigita9@gmail.com

Ph: 098 49 693324, 094 91 041606


మనసు..ఒక జీవనది...
చినుకు చినుకును
కలుపుకోవడం...తెలుసు..
ఆనంద సాగరమే పరమావధి...
గడ్డి పూవు కవిత–
గాలి పాట గానం
తన పసిపాపలు..కనుపాపలు..
గీతాలు సుతులు...సద్గతులు...
కవితలు..కూతుళ్ళు.. ఇంటి లోగిళ్ళు...
నానీలు... చిన్నారులు.. తోట విరులు..

కవిత్వం పేగుముడి..
పేరు రాఖీ ఊరు ధర్మపురి.

చిగురించే రోజొకటో స్తే..
బీడైనా..వనమౌతుందని
ఇతని చరణాలు చేస్తున్నాయి
నిత్య రణాలు

కడుతున్నాడు..
మంచిరోజుకి తోరణాలు

కవితత్వాలు

ఒక్కమాట

# రామకృష్ణ


పేరు : పూల రామకృష్ణ
వృత్తి: గ్రాఫిక్ డిజైనర్
నివాసం: నెల్లూరు





https://www.facebook.com/ramakrishnarao.98
Ph: X98 85 50095X


మీ కవిత మొదలు.. అందమైన బొట్టు బిళ్ళ
తుది.. పాప గీసిన జాబిలి బొమ్మ ..
మా మెలకువ లో మొదలౌతుంది..
కలొచ్చేదాకా మెదులుతూనే ఉంటుంది.
కలలోనూ పసిపిల్ల ముద్దవుతుంది

చిన్ని మాటలతో మా ధ్యానాన్ని చెడగొడతారు
మీపేరు తలిస్తేనే వెన్నెల లోపలికి వస్తుంది.
మా చింపిరి ఆలోచనలను మూసేస్తుంది
మీ కవిత మనసును వెలిగిస్తుంది.

దోగాడే పిల్లకేకాదు..
పేజీలు నింపే పెద్దలకు
మీరు అశ్చర్యపరచే నిఘంటువు.

మీ కలలకే కాదు
కళ్ళకు సీతాకోక చిలుకల
రంగులేలా మొలిచాయి!!

మీ తోటలో పాటలు పువ్వులంత చిన్నవి..
ఐతే ఏంటి!!!

ఒక్కమాట

# డా. రామబ్రహ్మం వారణాసి

పుట్టినది: నవంబరు 27, 1953
నివాసం: పాండిచ్చేరి
అక్కడ గవర్నమెంట్ పి.జి.సెంటర్ లో భౌతికశాస్త్ర బోధన
సంస్కృతం ద్వారా పలు భారతీయ భాషల్లోంచి కథల అనువాదాలు, వ్యాసాలు.
జర్మన్, ఫ్రెంచ్ భాషల్లోనూ నిష్ణాతులు
ప్రస్తుతం ఉపనిషత్తుల ఆధునిక శాస్త్రీయ భాష్యాన్వయం పై పరిశోధిస్తున్నారు



https://www.facebook.com/ramabrahmam.varanasi
http://www.poemhunter.com/varanasi-ramabrahmam/
www.venetiaansell.wordpress.com.
Email: rbvaranasi@gmail.com.
Ph: 9894897932

కిన్నెరసాని  నా కైతల కొండవాగు!
ఎండి పోదు ఈ ఆర్ద్రత ఏ వేళా..
తాత్పర్యము ఒక్కటే!.. పలికే భాషలు ఎన్నైనా
ప్రతిఫలించే తెలుగుదనంవాడిపోతున్నది
చేతకాని వారి చేతుల్లో ఎండిపోతున్నది
వివిధ రీతుల్లో
అన్న ఆవేదన రామబ్రహ్మం వారణాసి వారిది

మళ్ళీ "మనం" మనుషుల్లా వ్యవహరించకపోతే
"మన" మనుగడే అవుతుంది
ఓ గుండుసున్నా! అంటారు.

నేటి అవసరాలు, సంస్కృతులు వేరు
ఇప్పటి అవసరాలకు తగ్గ
రచనలు చెయ్యాలి; కవితలల్లాలి
అని ఉపదేశం చేస్తున్నారు

నలుగురి మంచీ కోరి
కవితలల్లే కమనీయ జీవి



కవితత్వాలు

యశస్వి

కవి సంగమం

ఒక్కమాట

# వెంకట రామశాస్త్రి సంకిస

ఫుట్టినది: జనవరి 2, 1961
స్వస్థలం: పాలకొల్లు,
ఫైన్ ఆర్ట్స్ లో డిప్లమా చేసారు
వృత్తి: సిండికేట్ బ్యాంక్
నివాసం: జంగారెడ్డిగూడెం, ప.గో. జిల్లా
ప్రవృత్తి:చిత్రకారుడు, చిత్రకళా
ప్రదర్శనలు హైదరాబాద్, బెంగళూర్లలో..
కవితాసంపుటాలు:
సప్తవర్ణ స్వప్నం 2005
నిరంతర ప్రవాహం-2011




https://www.facebook.com/ramasastry.sankisa
sastrisvr61@gmail.com
Ph: 098 66 458290, 9493848455


కనికట్టు చేసైనా..
మనస్సుకు తగిలించుకున్న సంకెళ్ళను
మనమంతా తెంపిపారేయచ్చు కదా!
మనో భూమిపై కాస్తంత ప్రేమ విత్తనాలు జల్లి
మొలకెత్తించచ్చు కదా!.. ఇదీ వీరి కోరిక.

ఆశల హరివిల్లు జీవితమవ్వాలని
ఈక్వేటెడ్ మంత్లీ ఇన్స్టాల్మెంట్స్ రోజులకి
చెల్లుచీటీ ఆశిస్తారు

మరో రోజుకి..
యుద్ధ సంసిద్ధతలో నలికిన చోట చిగురవుతారు..

జీవిత పియానో మెట్లపైన
ఆవిష్కరించాల్సిన కలల సింఫనీ కోసం
కొన్ని కలల్ని దాచుకోవాలంటారు
రామశాస్త్రి గారు

ఒక్కమాట

# రమాసుందరి


పుట్టినది: ఏప్రిల్ 28
ఊరు: ఒంగోలు
వృత్తి: సీనియర్ లెక్చరర్ ఇన్ ఇ.సి.ఇ
నివాసం:  రమానగర్, ఒంగోలు


సాహిత్య ప్రయాణంలో మైలు రాళ్ళు:
ఆంధ్రజ్యోతిలో ఒక కథ (మనిద్దరమే ఉందాం అమ్మా) ప్రచురించబడింది. ప్రింట్ మీడియాలో, ఎలక్ట్రానిక్ మీడియాలో కొన్ని వ్యాసాలు, పుస్తక పరిచయాలు వచ్చాయి.




https://www.facebook.com/ramasundari
manavi.battula303@gmail.com
kadhalu.wordpress.com
Ph: 9478624250


కప్ బోర్డ్ లో కొలువైన వారి జ్ఞాపకాలు
ఎద లోతులను తాకుతున్నాయి
అంచుల చీర చుట్టుకోడానికీ
తీరిక దొరకలేదన్న. . బుంగమూతి మా పరమా !!

ధిక్కార స్వరం అలసిపోతుంది
ఎదురీత ఎగశ్వాస అవుతుంది
పాత దివ్వె మలుగుతున్న రవ్వ
చేయూత నడుగుతున్నాయి

పాత యుద్ధం ఎలుగెత్తిన స్వరం
పదునెక్కి పిలుస్తున్నాయి... నిను రమ్మని..
మాట వినని మానవీ!
ఆత్మ బంధం తెంచుకోలేనిది కదా!!
జీవించు చల్లగ! నీకిష్టమైన జగానా!
అని వదల్లేముగా!!

ఇష్టంగా కొనుక్కున్న
పుస్తకాల ఆత్మహత్యా బెదిరింపుల్లో
మేమూ చేరాలిక
దీన్నే ప్రేమంటారని అన్నావు కదూ!
మీ దృక్పథమే
మీ కవితలకు శిల్పం, ప్రాణం కదా!!

యశస్వి

కవి సంగమం

ఒక్కమాట

# రమేష్ కటుకోజ్వల


కకోర..
పుట్టినది: జూన్ 30, 1969
నివాసం: కవితాకుటీరం, ఇల్లెందు,
ఖమ్మం జిల్లా.
ఉపాధ్యాయులు
ప్రవృత్తి: వచన కవిత్వం, వ్యాసాలు పలు సంకలనాల్లో
2005 రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కార గ్రహీత... ఇంకా...అనేక పురస్కారాలు పొందారు
...2013 లో సాహిత్యరత్న అవార్డు





https://www.facebook.com/ramesh.katukojwala
rameshkatukojwala@yahoo.com
katukojwala999@gmail.com
Ph: 9949083327, 8008573729


కొన్ని మనసులు  ఒక్కటి లా వుంటాయని..
కొన్ని హృదయాలు ఒక్కటై వుంటాయని..
అవి అక్షరమై పూస్తుంటాయని..
ఆయుధమై జ్వలిస్తుంటాయని..,
బతుకుపోరులో మన చేతుల్ని మనమే బిగించుకుని
పిడికెలెత్తి నినదించాలని.. తెలుసుకున్నాడు.

రమేషన్నా.. కవిత అన్నా.. అక్షరాలు మూడే..
ఆలోచనలే అనంతం.

ఆకులన్నీ రాలినా..
కొమ్మలన్నీ ఎండినా..
మరో వసంతం వరకూ నిరీక్షిస్తున్నాడు..
ఓ పచ్చని చెట్టయ్యేంత వరకు..!
ఓర్పును కూడగట్టుకుంటున్న
బాటసారి మిత్రుడు
వర్ణమాలల్ని మల్లెపూవులు చేసి
నల్లబల్లపై చల్లుతున్నాడు
భావోద్వేగాల బలమైన రూపం
కవిత్వమేనని..
కష్టజీవికి రక్షణగా నిలబడి
అక్షర శరాలు సంధిస్తున్నాడు

యశస్వి

ఒక్కమాట

# రామ్మోహన్ రావు తుమ్మురి


పుట్టినది: మార్చి 23, 1953
విశ్రాంత ప్రధానోపాధ్యాయులు
నివాసం: సిర్పూర్ కాగజ్ నగర్,
అదిలాబాద్




https://www.facebook.com/rthummuri

‘నిశీథి ఋషి పుంగవులు
మెలకువ కలల మంత్రాలు వల్లిస్తూ
కలాలతో కాగితాలతో
కవితా యజ్ఞాలు చేస్తుంటారు..
వీడకు విశ్వాసం.
జరిగే ప్రతి పనికీ ఉంటుందో కారణం .
రేపటి రోజు నీకేం తెస్తుందో
నీకెన్నటికీ తెలియదు ఇది నిజం’
అంటాడీయన మాటల పిసినిగొట్టులా ..

మువ్వలు మోగిస్తూ
అలోచనలు విప్పుకుని నర్తిస్తున్న కవనం.
వదన పుస్తక భామినీ అంటూ
కవిసంగమానికి చదివిన పద్యాలప్పజెబుతూ
వరహాలదండ వేస్తున్నాడు.

విడివిడి చినుకుల్ని
ధారగా చేసినందుకు
చూరుకున్న సంబరం
తుమ్మిరి వారి కలానిది.

కవితత్వాలు

యశస్వి

ఒక్కమాట

## రత్నశ్రీ

పుట్టినది: మార్చి 2
పేరు: శ్రీనివాస్
ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు,
టి న్యూస్,డెస్క్ సారథి హైదరాబాదు



https://www.facebook.com/ratna.shree.7

చర్మ చక్షువులకు అందని
యక్షుల స్వగ్రామాలు దాటి వచ్చాడు
రస హృదయులకు మాత్రమే దర్శనమిచ్చే
అప్సరసల అంతఃకోణాలు చూసి వచ్చాడు
ప్రాచీన స్మృతుల సలపరింతలో
కాలం గావుకేక పెట్టింది
ముందుగా పుట్టేశాడని..

భావధారలో అచంచల సౌందర్యం..
విద్యుత్ వాహకంలో సాంద్ర కవిత్వం ..
గుండె నిలువుకోత పటాన్ని సైతం అక్షరాలలో
సూపేత్తాడు..
మరి మత్తొదిలిపోదా!
పట్నం పొగ మొగానికి కమ్మినందుకైనా..
మళ్ళీ మళ్ళీ తాగాలి ఇతని రెండు రుచుల పదాన్ని.. .

పైకి పసివాడ్ని అంటాడు కానీ
ఇప్పటికే..
రెండడుగులేసేసిన
త్రివిక్రముడు



కవితత్వాలు

యశస్వి

ఒక్కమాట

# రెడ్డి రామకృష్ణ

పుట్టినది: 25 జూలై
స్వగ్రామం: పిరిడి,బొబ్బిలిమండలం,
విజయనగరం జిల్లా;
నివాసం: విశాఖపట్నం
చదువు: ఎం.ఎ(తెలుగు),డిప్లమో ఇన్ మెకానికల్ ఇంజినీరింగ్.
ప్రచురించిన పుస్తకాలు: గొడిముక్క (దీర్ఘకవిత),పినలగర్ర (కవితా సంపుటి),బీల భూమి సముద్రం (దీర్ఘకవిత) కథలు,గల్పికలు, పాటలు
మొదటిరచన: ప్రజాసాహితి పత్రికలో(1983)




https://www.facebook.com/ramakrishnagodimukka
ramakrishnagodimukka@gmail.com
Ph:: 9440 175 465


జాలువారే పత్రహరితంపాట రెడ్డి రామకృష్ణ
వీరి అక్షరాలు ఆల్ట్రా వైలెట్ కిరణాలు.
అంకెల తొక్కిసలాటలో అభిమానం ఆత్మీయత
పశువుల మందల మధ్యన చిక్కుకున్న
పసిపిల్లలైపోతున్నాయని ఆవేదన చెందుతున్నాడు..

మెతుకంత మెత్తనైన
కష్టజీవి మనసును కళ్ళకద్దుకుంటూ..
రూపాయికాసంత గట్టి గంగిరెద్దులను
అదులుస్తూనే ఉన్నాడు.

అక్షరాలతోనిండిన కాగితాలకు
భవిష్యత్తుంటుందన్న నమ్మకాన్ని నిజం చేస్తు...
అమ్మ అనుభూతి భార్య అలంకారం కలగలిపి..
జీవన కావ్యం రాస్తున్నాడు.
రాయగలిగినంత కాలం రాస్తూపోదామంటాడు.
భుజాన చేయి వేసి నడిచే స్నేహితునిలా..
అయినా, నడిచే దారిలో ఎదురుపడ్డ మైలు రాయి
దాటిపోగానే
ఎప్పుడైనా మరణిస్తుందా.
దళిత శ్రామిక జీవితాన్ని
జీవన సంస్కృతిని
అక్షరబద్ధం చేయాలని ఆశిస్తారు.

కవితత్వాలు

ఒక్కమాట

# రేణుకా అయోల


పుట్టినది: జనవరి 17,
వెలువరించిన పుస్తకాలు:
'రెండు చందమామలు' కథల సంపుటి,
కవితా సంపుటాలు:
పడవలో చిరుదీపం, లోపలి స్వరం
రంజని కుందుర్తి అవార్డు వరుసగా 3 పర్యాయాలు.. ఇంకా..

ఆంధ్ర సారస్వత పరిషత్ పురస్కారం
2013 ఇస్మాయిల్ కవితా పురస్కారం



https://www.facebook.com/renuka.ayola
renuka.ayola@gmail.com


మమ్మల్ని అల్లుకున్న
మీ మాటల మంత్రంమేమిటో గాని..
అల్లుకున్న తీగల్నీ
మోహన రాగపు నేపథ్యంలో
వినిపిస్తారు.

యవ్వనం
వికసిస్తూ వాడిపోతున్న
బంగారపు సూత్రాలు చేసే
చప్పుళ్ళలో
గుండె మెలేస్తారు
మీ తోటలో
మాటలకు నిత్య వసంతం..

మోడు వారిన జీవితాలను
మంచుశిలలా చెక్కుతారు.
కరిగిన దారులు కంటివెంట.. మీవెంటే..

అక్షరాలు వెన్నెలదారుల్ని వెతుక్కుంటూ
పావురాళ్ళై.. మా ఎదపై వాలతాయి
మేమింక నిద్రరాని గూటిలో దీపంలా..
మీ అక్షరాల రజను మిగిల్చిన పదచిత్రాలను
తలపుల్లోకి తెచ్చుకుంటూ..

యాకూబ్

కవి సంగమం

ఒక్కమాట

# రియాజ్

పాత్రికేయులు
నివాసం: నెల్లూరు



https://www.facebook.com/riyaaz.riyaz
riyaazatk7@gmail.com
Ph: 8985520500
http://riyathejournalist.blogspot.in/
http://veagam.blogspot.in/
http://riyazatk7.blogspot.in/

ఓ పదం పుడుతున్నట్టుంది..
ఊహలో పదంకోసం పురిటినొప్పులు.

విశృంఖల స్వేచ్చా ఆదిమ రాగంలో
ఐక్యతా గానాన్ని ఆలపిస్తున్నదో కలం.

స్వప్న భగ్నతను కోరుతున్నదెవరు!!
వేడెక్కుతున్న ఏవేవో కవితారహస్యాలు,

సామాజిక చలనాలు రియాజ్!
మీ అక్షరాల్లో.

తళుకుబెళుకులను
తమ కన్నుల పెన్నులతో బంధించేందుకు
పోటీపడుతున్ననాలుగో స్థంభానికి
భుజం కాసినిలుచున్నాడు..
నిలబెట్టాలనే

పచ్చని దేహం చుట్టిన
ఫెన్సింగ్ ముళ్ళను
తొలగించే పనిలో
రాస్తున్నాడు

యశస్వి

కవి సంగమం

ఒక్కమాట

# సాయిపద్మ


Global AID ట్రస్ట్‌కి
ముఖ్య సంచాలకురాలు
విశాఖ నివాసి.
M Com CA, MBA(Fin.), LAW
పూర్తి చేసి, వికలాంగుల శ్రేయస్సు
కోసం, హెచ్.ఐ.వీ.బాధితుల
పిల్లలకోసం సేవా కార్యక్రమాలు
చేస్తున్నారు



http://thammimoggalu.wordpress.com
http://www.globalaid.in
http://lotusbeats.wordpress.com
http://accesseverywhere.wordpress.com
email: saipadma@gmail.com
Ph: 9052627070


మనసున సెలయేటి తుంపర..
జలతారువాన ఐనప్పుడు
ఆనందం ఆ కవిత..
అదే చురకలంటించేవేళ 'అకవితా' వ్యాఖ్యానం

మెరమెరలాడే ప్రేమైక తృష్ణలో
సహగమనం ఈమె ప్రజ్ఞ.

ఎటూపోలేక విచలితమయ్యే
కన్నీటి చుక్క గురించి రాసినా,
సుప్రభాతాల స్తుతి స్తోత్రాలను ఛీత్కరించినా
అది సహేతుక తర్కంతోనే.
.
నిత్య వివక్ష లేని సంఘం కోసం
విశ్వ రాగాన్ని పుట్టించిన స్వరం..
సాయం వెలుగుల్లో
ధైన్యాన్ని దరిచేరనివ్వని వెన్నెలమ్మ..
ఈ సాయి పద్మ;

ఈ మేధో చిద్విలాస మహిమ
అర్థం కాదు..
ధైర్యానికైనా.

యాకూబ్



కవితత్వాలు

కవి సంగమం

ఒక్కమాట

# సైఫ్ ఆలి గొరె

పుట్టినది: జనవరి 1, 1978
Director,ALIFI INDIA
MULTIMEDIA WONDERS
నివాసం:హైదరాబాద్



https://www.facebook.com/directorgoreysaifali

ఖాళీతనం తో
కాలి పోతున్న మనుషుల చేతులకు కూడా
తన చెయ్యిని అందించమని..
మనందరి ప్రేమికుడిని.. దువా అడిగే భాయి.
ఆదివారం స్కూల్ గ్రౌండ్‌లో ఎగిరే
తుమ్మెదల గుండె అలారం
జుగల్బందీ వినే ప్రేమికుడు.

మూసుకుపోయిన బుర్రలు
తెరుచుకోవాలని..
అద్దం ముందు నిలబడి
`ఖుల్జా! సింసిం!!"
అంటాడు..అనమంటాడు
అత్తరు రాసే బదులు
సీసా ఒంపేసే ఉక్కిరిబిక్కిరి పోరడు.
ఇతని మాట విని..
వంద రూపాయల మందు బాటిల్ బదులు
ఓ రంగు పెన్సిళ్ల డబ్బా
ఇంటికి పట్టుకెళ్లి చూద్దామా!!
బాధ్యతల్లో బాధలుండవని తెలుస్తుంది..
ఓ కొత్త ఒప్పందం జరుగుతుంది..
జిందగీ తో!!
బేషరంగా.. బే షరతుగా

యాకూబ్



కవితత్వాలు

కవి సంగమం

ఒక్కమాట

# శాంతిశ్రీ శాంతి


పుట్టినది: జూన్ 26, 1969
వృత్తి: సబ్ ఎడిటర్, ప్రజాశక్తి
నివాసం: ముషీరాబాద్,
హైదరాబాద్



https://www.facebook.com/santhisri.santhi
santhi.praja@gmail.com,


'తలపులు తరంగణిలా ప్రవహిస్తుంటే
ఎన్నిరోజులు గడిచినా
నీస్థానం అలాగే ఉంటుంది.
నువ్వు దూరంగా ఉన్నా!!'
అంటుంది చెలికాడితో..

'ఎంత దూరముంటే ఏమిటి!
మన మధ్య పిల్లతెమ్మెరలా జ్ఞాపకాలు తాకడానికి
ఆ దూరం ఏమంత భారమవుతుందని?
ఆ మధుర స్మృతులు
మన మనస్సుల్ని వదలవు కదా!'
అంటుంది తమ్ముడితో..

పక్షుల గుంపుల్లా తోటివారితో పయనించి
ప్రపంచం పిక్కటిల్లేలా నినదించమని
తోడుంటుంది పిడికిలికి

వివక్ష విముక్తికి నడుంకట్టి
అంతరాల అగాధాలు పూడ్చే
రహదారి కవిత శాంతిశ్రీది



యశస్వి

కవి సంగమం

ఒక్కమాట

## శశిశ్రీ

ఫుట్టినది:జనవరి 7
W/o R.V.హర ప్రసాద్, Scientist
'G', D.L.R.L
అభిరుచులు:
సంగీతం,సాహిత్యం,చిత్రలేఖనం,
జ్యోతిష్యం,
స్వస్థలం: గుడివాడ, కృష్ణాజిల్లా



https://www.facebook.com/sasi.sri.54
Email: rsasisri@yahoo.com, rsasisri@gmail.com
Ph: 7416399396

రసరమ్య భావనల
హృదయ సంద్రాన
పలికే మోహనరాగాన్ని
శృతిబద్ధం చేసుకుంది జీవన పరిపూర్ణతకి

ఈ శశి మనసున
భావామృతాన్ని చిలుకుతున్న వేళ
ఎగసిపడిన ఆనందకెరటం కవిత్వం.

వెన్నెల అందాలలో తడవాలని
మేఘాలతో పోటీ పడుతూ
వినువీధుల విహరిస్తున్నాయి.. ఈమె అక్షరాలు

చకోరాల్లా కాలంతో.. మౌనంగా;
జీవితంతో.. వేదాంతిలా
సంభాషించే స్థితప్రజ్ఞ .



కవితత్వాలు

యశస్వి

కవి సంగమం

ఒక్కమాట

## శశిబాల


జూన్ 16, 1960
స్వస్థలం: గుంటూరు
నివాసం:హైదరాబాద్
లలిత సంగీత పాటల రచయిత్రి
బిరుదు: గీతబాల
రాగామృతవర్షిణి-1,2
లలితసంగీతబాల శశిబాల
పాటల, కవితాపుస్తకాలు
వెలువరించారు



https://www.facebook.com/sasib2
http://sasilalithakavithalatha.blogspot.in
Ph: 9849507991


కవి హృదయం భావ జలధి వంటిదే.
ఊహలు వచ్చినపుడు కెరటాలుగా ఎగిసి పడుతుంది
ఆలోచన వచ్చినపుడు
అంతరాంతరాల అగాధం లోకి
చొచ్చుకు పోతుంది.
అందులో నుండి
ఆణి ముత్యాలు వెలువడుతాయి.
ప్రత్యూష కాలాన శశిబాల మనసు పాడే
మౌన రాగపు చిందులూ .
.సొగసులూ అందులోనివే..
మాటలకందని పసిదనపు ప్రేమలోకాన్ని గుర్తు చేస్తూ...
మనసారా మెచ్చుకోలేని
పిసినారి గుండెల, ఓర్పులేని
కరకు స్వార్థాన్ని నిలదీస్తారు.

పెంచుకున్న మమతా నీకు మరపు అన్నదే లేదా?
వదలి వెళ్ళిన మనసా తిరిగి రావటం తెలీదా? .....
అని అడుగుతూనే..
మీ రెక్కలు తెగిన నాడు మీ డొక్కలు మాడునాడు
ఆదరించి అనునయించి ఆకలి తీర్చేవారు.
నేనున్నా మీకంటూ
ధైర్యం చెప్పేవారు ఉండాలని కాంక్షిస్తారు.



కవితత్వాలు

యాకూబ్

కవి సంగమం

ఒక్కమాట

# సత్యనారాయణ ఈరతి


పుట్టినది: మార్చి 7
పుట్టిన ఊరు నేరేడుమెట్
రంగారెడ్డి జిల్లా





https://www.facebook.com/sathyanarayana.erathi
e mail:erathisathyanarayana@gmail.com
Ph: 9290762092 , 9989450682


ప్రజాస్వామ్య బారులో
రాజకీయ కాబరె సాగుతున్నప్పుడు..
మేలిముసుగు వేసుకున్న శూర్పణఖ కౌగిలిలో
నలిగే జీవుడికి పచ్చడే తప్ప
ఉగాది ఎక్కడని వీరి ప్రశ్న!

ఉద్యోగాలకై ఊళ్ళకు పోయిన
తన వాళ్ళు కానరాక..
మబ్బుల సందుల్లో ఆడుకుంటున్న చుక్కల్ని
అక్కున చేర్చుకోవాలనుకుంటున్నారు..
శిలల నిరీక్షణలో తపిస్తూ అన్వేషిస్తూ జీవిస్తున్నారు.

జీవేచ్చను వీడిన జీవుడి
వేదనాభరిత నిట్టూర్పులకూ
నిర్వచనాలెందుకని..
హరితపత్ర రసాస్వాదనలో
ప్రాణోత్కర్షక మధురిమను
ఆస్వాదించే మనసుతో పలుకుతున్నారు.
బుడగంత ఆరాటంతో
ప్రేయసి ప్రార్థనలో
అంజలి ఘటించి
కాలప్రవాహంలో నిలుచుని ఉన్నారు.

కవితత్వాలు

యశస్వి

కవి సంగమం

ఒక్కమాట

# సత్య నీలహంస


పేరు: వీర మూర్తి (సత్య)
పుట్టినది: ఏప్రిల్ 22న
ఊరు: మహబూబ్ నగర్
వృత్తి:బోధన
నివాసం: లింగంపల్లి, హైదరాబాదు.





https://www.facebook.com/viramurthy
neelahamsa9@gmail.com
http://neelahamsa.blogspot.in


ఒక్కొక్క జ్ఞాపకం లెక్కపెడుతూ
అలసి, తన ఒడిలో తానే వాలి పోతుంటాడు.
పొద్దెక్కితే లేచి సాగిపోతుంటాడు.

క్రాంతి నిండిన కాంతి కిరణాల నుండి
నినదించిన నినాదాల జయభేరి వినవొస్తున్నప్పుడు;
విరిగిన మనసుల విడిపోయిన చిత్రంతో
సాకారం కానున్న కల
కళ్ళముందు కానొస్తున్నప్పుడు;
బాధకి సంఘర్షణ తానై
ఓదార్పు మనకిచ్చేవాడిని..
ఎడబాటుకి అనుభూతి తానై
సానుభూతినందించేవాడిని.
మహిలో  రవిని; మనసులో  కవిని..
ఒకరు మేల్కొలపాలా!
పాళీ – రాత, రుధిరం– చరిత
కలగలిసిన ఆలోచనే  సత్య నీలహంస కవిత
ఆచరణే మన భవిత.
నిజాలు మాట్లాడిన తర్వాత
బతుకున ఎంత బర్వు దిగుతదో
అంతరంగం ఎంత తేలికవుతదో!!
కలల ప్రపంచలో
నిజాన్ని కలగనే ప్రయత్నం వీరి కవిత్వం!


యాకూబ్

కవితత్వాలు

ఒక్కమాట

# సత్య శ్రీనివాస్


పుట్టినది: మార్చి 20, 1964
పుట్టిపెరిగిన ఊరు-హైద్రాబాద్
వృత్తి: గిరిజన,గ్రామీణులతో కలిసి పనిచేయడం,
సాధ్యమైనంత పచ్చదనాన్ని నేలకి అల్లడం
ప్రచురించిన పుస్తకాలు:
ఇంకా సగం -2000
నేల కన్ను-ఇబుక్ 2011


https://www.facebook.com/satyavalleti
satyasrinivasg@blogspot.com
http://wwwpatrablogspotcom.blogspot.in
Mobile-09963220467
Landline-08415, 244525


ఇల్లుని
కవిత్వ పొదరిల్లుగా అమర్చాలని
రోజూ కొన్ని అక్షరాల్ని ఏరుకుంటుంటారు.
పచ్చదనానికి పట్టం కట్టమని
కిటికీ తట్టి మరీ గుర్తు చేసే పిట్ట వీరి పాట.

కలలను కనే తీగ
పూల గువ్వ
గడ్డి పూల గుండె సవ్వడి.

వీరి పాదముద్రలలో
అడవి వెన్నెల కాస్తుంది.
కనురెప్పల మధ్య
హృదయం ఉదయిస్తుంది.

నేలగంధంలేని తార్రోడ్డును వదిలి
ఆకులంటుకున్న మట్టిబాటన
సాగిపోయే..ఊపిరి ఉనికి

గుండె గూట్లో పిట్టకూత..
జీవిత సత్యమే కదా!
పచ్చని దృష్టిని అన్వేషించడం,
వీరి కవిత్వం

ఒక్కమాట

## షాజహానా బేగమ్

పుట్టినది: జూన్ 14
'నఖాబ్' కవిత్వం- 2005
స్కైబాబాతో కలిసి
'అలావా' ముస్లీం సంస్కృతి కవిత్వ
సంపాదకత్వం-2006;
'చాంద్‌తార' మినీ కవిత్వం 2009
'దర్ది' కవిత్వ సంపుటి 2012
రంగవల్లి మెమోరియల్ కథా అవార్డు,
సంస్కృతి పురస్కారం,
రంగినేని ఎల్లమ్మ అవార్డు.
ఫ్రాంక్‌ఫర్ట్ బుక్‌ఫేర్ (జర్మనీ), మాస్కో
బుక్‌ఫేర్ (రష్యా) లలో కవితా పఠనం



https://www.facebook.com/shajahana.begum.1

పంచుకున్న ఊహాలు..
రాసుకున్న ఉత్తరాలు గంపెడున్నా..
బడికెళ్ళేటప్పుడు
పుస్తకాల సంచిలా
మనసుని సర్దుకు కూర్చుంటుంది..

ఎక్కడికెళ్ళినా
జ్ఞాపకాలను మూటకట్టుకునే లోకం
రేగు ముల్లైనా కాకున్నా;
కళ్ళవెంట జారే బాల్యం..
రెక్కలు వేలాడేసుకునే
ఈ రాత్రి పువ్వుకి తెలుసు
తెల్లారితే పరిమళాన్ని తానే అవ్వాలని

ప్రేమికుడిచ్చిన తొలి ముద్దంత గాఢంగా
పుట్టిన చోటు మట్టివాసనను
గుర్తుపెట్టుకుంటుంది

నెలవంకల్ని రోజూ.. పోగేసి..
'అలీఫ్, బే, తే' లను సృష్టించాలన్న తపన
అంతరంగపు లోతులనుండి
వెల్లువెత్తి అక్షరీకరింపబడిన ఆవేదన
చంద్రతార షాజహానా.

యశస్వి



కవితత్వాలు

ఒక్కమాట

## శోభారాజు


వృత్తి గతానుభవం:
Webdunia.com. లో
Junior Sub-editor · చెన్నై,





https://www.facebook.com/shobharaju.b
sobharaju.b@gmail.com
Ph: 9025029430


నిజం చెప్పాలంటే
లిపి లేని భావాలెన్నింటినో
కంటితో చదవలేం
హృదయమై స్పందించటం తప్పఅంటారు

నిజమే..అర్థమయ్యేలోగానే
అర్థంకాని బ్రహ్మాండమై
అణగదొక్కేస్తోందీ మనసు భారం

మరో మనిషిలా జ్ఞాపకాలు తులసీ దళాలై...
జీవితాంతం పొగచూరులో బతకడం కన్నా...
ఒక్క క్షణమంటే ఒక్క క్షణం..
దేదీప్యమానంగా వెలిగితే చాలు.. అంటూ
లయ తప్పిన గుండె సడి వినిపిస్తారు

వాన వెలసిన ఆకాశంలా స్వచ్ఛంగా

ఒక్కమాట

## శిలాలోలిత

పుట్టినది: జూలై 12
వివాహం: మే 10, 1991
తెలుగు లెక్చరర్,హైదరాబాద్
కవితా సంపుటాలు:
ఎంతెంతదూరం 2005,
గాజునది 2013



https://www.facebook.com/Shilalolitha

మంచుకన్నా స్వచ్ఛం..
అనంతమైన అనురాగం.
ప్రేమమట్టిని తొలుచుకుని
బతుకుమొక్కపై మొలిచిన
కుసుమం ఆమె..

వేదనార్తిలో కనలి
కవిత్వం చిప్పిల్లే అక్షరం ఆమెది.

మనోకాశం నుండి
జారిపడిన కన్నీటి చుక్క

ఘనీభవించిన పారదర్శక గాజునదిలో
లోకం వ్యధై కనిపిస్తుంది.

శాంతం ఆమె గుణం.
పంజరం, పక్షి రెండూతానే ఐన
ఆమె పరిధి విస్తృతం
సాంత్వన..
ఆ కవిత్వపు నైజం.



కవితత్వాలు

యాకూబ్

ఒక్కమాట

# సిరి వడ్డే

నివాసం: Cambridge, UK



https://www.facebook.com/priya.821
siri.leena@yahoo.com

సిరి వెన్నెలా, పైర గాలి,
మబ్బుచాటు జాబిలి
కానరాని చెలిమిరూపం
ఈ కవిసమయాలు.

ఎందుకో ఏమో ?
మనసు ఆరాటాలు.. విన్నపాలు,
కమ్మని రాగాలు ఎదగిల్లే వర్ణ చిత్రాలే.,
మనోప్రతిబింబాల తపనల
కవితలవుతున్నాయి.

భాషై.. భావాన్ని పలికించినా,
కలతై.. కన్నీరుగా కరిగిపోయినా
జ్ఞాపకమై నిలువెల్లా అల్లుకుపోయినా..
గుప్పెడంత గుండెలో
ఉప్పెనంత ప్రేమతో

తన ఆత్మీయ నేస్తానికి..
కట్టిన గుడి..
సిరి వడ్డే

ఒక్కమాట

# శివకుమార్ వేముల

పుట్టిననది: ఫిబ్రవరి 13

ఊరు : తిరువూరు, కృష్ణా జిల్లా
వృత్తి : Software Engineer
(SAP Labs, Bangalore).



https://www.facebook.com/sivakumarvemula

'నువ్వేమీ క్షీరసాగర మథనం చేయట్లేదు,
అమృతం వచ్చి నీ ముందు వాలడానికి!!
అశ్వమేధ యాగం కాదు, అప్పనంగా రాజ్యాలను
ఆక్రమించుకోడానికి!!
నీ బతుకు, నీ ఒక్కడి బతుకు మాత్రమే !!!'
అంటారు వేముల శివకుమార్.

'జెండా పెట్టిన ప్రతి ఒక్కడి ఎజెండా ఒక్కటే తమ్మి!!
హైకులైనా స్టైకులైన మనకే నష్టం!' అంటూ..
మానవ, ప్రకృతి విలయతాండవాలను
శాంతించమని వేడుకుంటున్నారు.

కుప్పకూలిన జ్ఞాపకాల శిథిలాల కింద
ఈ మనసు కాలంతో పోరాడుతుంది.

"కల" కాక మరేంటి?
పేదవాడి కడుపు నిండటం.
"రేయ్! లే లే తెల్లారింది
కలలు కన్నది చాలులే..
పని చూసుకో" మంటున్నారు.

ఒక్కమాట

# స్కై బాబా


పాత్రికేయులు,
వృత్తి: ఆంధ్రజ్యోతి దినపత్రికలో
కవి, కథకుడు
సామాజిక, సాహిత్య ఉద్యమకారుడు
అస్తిత్వ వాద కథల సంపుటి 'అధూరె'
రచయిత



https://www.facebook.com/skybaaba
skybaaba@gmail.com
Ph: 98854 20027


భూమి భూమంతా ఒక ఇల్లు కావాలి
ఒక చిన్న ఇల్లు కోసం ఆరాట మెందుకు.
సొంత ఇంట్లోకి ప్రవేశించడమంటే..
నిష్క్రమించడమే..అంటూ
కన్నీటి చారికలు ఉప్పుకత్తులైనందుకు
నల్లగొర్రె కాలేక
వీరులను మర్లేసుకుని
కప్పులేని చిన్న ఇంటికి
మారాలనుకుంటున్నారు
స్కైబాబా.

బేచైనీ... కాయితాల మీద వ్యోమనౌకౌతూ...
నిద్రపోతున్న ప్రపంచాన్ని చుడుతూ...
మనిషిచుట్టే తిరుగుతున్నారు

'మిగిలిన ఇష్టాలూ ఒదులుకొని
తేరుకునే లోపల్నే..
కాలం కన్ను సొనకారిపాయె;
అలాయిబలాయి
తీసుకునే అవకాశమన్నాఉంటే
దిల్ అలజడిని
నీ గుండెలకు చేర్చేటోన్ని గదా...!'
అంటారు

కవితత్వాలు

# ఒక్కమాట శ్రీధర్ బాబు పసునూరు

పుట్టినది: 1969 , జూలై 21
వృత్తి:పాత్రికేయుడు
స్వస్థలం: మోత్కూరు, నల్లగొండ జిల్లా
తొలి కవితా సంకలనం అనేక వచనం 2001 కి
అజంతా అవార్డు, రంగినేని స్మారక ట్రస్టు పురస్కారం, సుమనశ్రీ ఉత్తమ కవితా సంపుటి అవార్డులు
1987 నుంచి వివిధ పత్రికల్లో కవిత్వాన్ని ప్రచురించారు



https://www.facebook.com/sreedharpasunuru
http://www.anekavachanam.wordpress.com
Ph: 8790999333

ఇంటికి పోతుంటే
రాత్రి ప్రయాణం బాగుంటుంది కదా! ..
ప్రేమ చీకటిలా మెత్తగా ఉంటుందో!..
మాటలా మౌనంగా ఉంటుందో !..

బేరీజు వేసుకునే మాటల్లోంచి
రాసుకోలేక దాచుకున్న కవిత్వంలోంచి
చలి చెంచలిని..
పిడికిళ్ళలో దాచుకున్నట్టు..
ఇంద్రధనుస్సును చూపించి
మళ్లీ తీసేసుకున్న ఆకాశంలా
చీకటిని కవితా వస్తువు చేసి
మనల్ని వెలిగిస్తారీయన.
ఇలా ఎంతసేపైనా..

నిద్ర స్రవించిన మెలకువలతో
కలల్లోకి కల్లల్లోకి కల్లోలంలోకి..
అనేక వచనాల పసునూరు శ్రీధర్ బాబు.
తెరవెనుక సంగీతంలా
వాటన్నింటినీ కప్పేసిన ఆకాశ గానాన్ని వినిపిస్తారు.
కొన్ని జ్ఞాపకాలు
గాలిలోనే ఉంటాయి కదా!

యశస్వి

ఒక్కమాట

# శ్రీకాంత్ ఆలూరు


పుట్టినది: జూన్ 1, 1983
HM Tv లో రిపోర్టర్





https://www.facebook.com/sreekanth.aluru
sree.journo@gmail.com
Ph: 099 58 943656


విప్లవం వర్ధిల్లాలన్న నినాదంలో,
వెలుగుతున్న కాగడాలో,
మార్పుకై ఎదురు చూసే కళ్లల్లో
ఎగిరే ఎర్ర జెండాలా ఉంటాడు.

చుక్క నెత్తురు కారకుండా
పేదోళ్ల కుత్తుకలు కోసే కత్తుల్ని
చేతి గీతల్తో ఎదిరిస్తాడు.

మౌనమనే భయంకర విస్ఫోటనం నుండి
బయటపడుతూ..
అనుభూతించిన క్షణాలు మాత్రం
శ్రీకాంత్ లో నిత్యం రగులుతూనే ఉంటాయి

బద్దలైన జ్ఞాపకాల గతాన్ని
ఇస్త్రీచేసి తొడుక్కుని
మరోసాయంత్రం కోసం వెనుదిరుగుతాడు

ఈ తెలంగాణ బిడ్డ హృదయస్పందనలో
మిళితమైపోయిన వెర్రి ఆరాటం
అస్తిత్వ ఆత్మగౌరవాలని
వెతికి తెచ్చుకోవాలనే

యశస్వి

కవితత్వాలు

కవి సంగమం

ఒక్కమాట

## శ్రీకాంత్. కె


నవంబరు 18, 1972
Vivek Vardhini College, Hyderabad
Associate Professor in English
'కొన్ని సమయాలు',
'ఇతర' వీరి కవితా సంపుటాలు



https://www.facebook.com/otobiography
http://blueofmoon.blogspot.com

Ph: 098 48 666846, 097 00 555950


సరే, సరే, ఇదేమిటో నాకు తెలియదు
మీకూ తెలియదు.., అర్థం కాదు కానీ
మళ్ళా మరొకసారి మనం మొదలు పెడదాం..ఇలా
ఈ 'కవితని'..

అరచేతుల్లోకి ముఖాన్ని ముంచుకుని
శుభ్రంగా కడుక్కుని,
ఆపై వీచే గాలితో తుడుచుకుని..
నాలుగు వాక్యాలు రాసుకుందామనే
అంతకు మించి పెద్దగా కోరికలు ఏమీ లేవు
అనుకుంటాడో లేదో..
హత్తుకుంటాడు..

ఏం చేస్తూ ఉంటారని అడిగితే..
సమయపు నల్లని మట్టిలోంచి
మొలకెత్తిన ఉనికిని
చిరునవ్వుతో బయటకు లాగి,
పదాల మధ్య చెమ్మగిల్లుతూ
మృదువుగా ఆవిరవుతున్న ఖాళీ స్థలాలను
చిటికెన వేళ్ళు పట్టుకుని వెళ్ళిపోయేదాకా
నేను మీ మధ్య కూర్చుంటాను అంటాడు.



కవితత్వాలు

కవి సంగమం

ఒక్కమాట

## శ్రీ మోదుగు



https://www.facebook.com/sri.modugu

భళ్ళున తెల్లారింది
కొత్త ఉదయం పేరు శ్రీమోదుగు..
స్వేచ్ఛకోసం ఆరాటం..
వికర్ణుడి పోరాటం
కళ్ళలో బెంగ .. కప్పిపెట్టే
practicality మాటల మూటల
condition uncondition ల మధ్య
నలుగుతూ కూడా
పూలు పూయిస్తుంది

నచ్చని రంగుల్ని పక్కకు నెట్టేయదా!!
ఈవీర పౌరుష నారి..
స్పందించే మనసున
యుక్తికేమీ తక్కువలేదు
ఏదో ఒకటే చెప్పనా!

కల్మషం ఎరుగని కవయిత్రి..
ప్రేములో ఉన్న అద్దానికి
మాటలేల..



కవితత్వాలు

యశస్వి

ఒక్కమాట

# శ్రీకాంత్ కాంటెకార్

పుట్టిననది: జూన్ 25, 1986
రావిరాల, రంగారెడ్డి
వృత్తి: పాత్రికేయ రంగంలో
నమస్తే తెలంగాణా ఉద్యోగి



https://www.facebook.com/srikanthkantekar
Ph: 080 08 668285

కలల వెలుగులన్నీ
హ్యాండ్ బ్యాగులో కుక్కిపెట్టుకొని.
వెళ్ళిపోయిన ప్రేయసి కోసం..

నిశి జాములో విరిసిన
పసితనపు బోసినవ్వులను..
కళ్ల గుండా అమిత అనురాగాన్ని
శ్వాస ద్వారా అజరామరమైన కాంక్షను
నిత్యనిర్మలంగా చిందిస్తూ
అంతర్గీతాలాపిస్తూ..

వాస్తవ గమనంలో లేని తృప్తి..
ఊహాల అల్లికలో
ఆలోచనల పందిరిలో
దొరుకుతుందనేమో లెక్కలు కడతాడు..

సగటుతనం మజా ఉందీ..
పోరాటాల బాటన నడిచే చేవా ఉంది.

కవి సంగమం

ఒక్కమాట

# శ్రీనివాస్ ఈడూరి


పుట్టినది: జూన్ 28

స్వస్థలం: కొత్తగూడెం, ఖమ్మం జిల్లా
నివాసం:హైదరాబాద్
వృత్తి: ఐటీ రిక్రూట్మెంట్ కన్సల్టెంట్
ప్రవృత్తి: కవితలు, ఘజల్లు
రచన, కార్టూన్లు గీయడం





https://www.facebook.com/srinivas.iduri/
nivasb@gmail.com
www.idurighazals.blogspot.in
Ph: 9885277603


చెలి పాద సవ్వడి అదిగో .. ..
సరిచూసుకోవాలి
ఈడూరి శ్రీనివాస్ గుండె లయలో

చెరిగిపోని ప్రణయాలు చరిత్రలో ఎన్నున్నా
తను మరువని మరోకోణం..
'కలం నినదించాలి..వ్యవస్థను ఎదిరించాలి..
యువతను రగిలించాలి..భవితను బతికించాలి.

తెలుగు- ఇంగ్లీషుల్లో
గజళ్ళూ, రుబాయిలూ
మాత్రమే అనుకునేరు..
భాష అడ్డురాని భావుకుడు

ఏ ప్రక్రియకూ వంగకుండా
ఆకలి దప్పులు..ఈతిబాధలు
అన్నీ కూడా మనిషి ప్రగతికే
అని రెక్కల్నీ విదిలిస్తారు

ఇంక జాగేల ఈడూరీ
కదలవోయ్ ముందుకి
చేతితో చేతిని
కలిపే సమయం వచ్చింది

యాకూబ్



కవితత్వాలు

ఒక్కమాట

## శ్రీనివాసరెడ్డి పీచు

పుట్టినది: మార్చి 17
వివాహం: మే 13, 1998
ఊరు : పారువెల్ల , బెజ్జంకి మండలం, కరీంనగర్ జిల్లా
వృత్తి : అకౌంటెంట్‌గా (దుబాయ్‌లో)




https://www.facebook.com/srinivasreddy.peechu
paruvella1703@gmail.com
Cell : 00971509257521 (Dubai)


జ్ఞాపకాలు గాయాలు చేస్తున్నప్పుడు
మొలకల్లా మొలిచిన ప్రశ్నలకు
సమాధానాలకు బదులు జ్ఞాపకాలే అందిస్తాడు.
ఏడు రంగులై విరిగిన దృశ్యాన్ని
ఏడు స్వరాలై పగిలిన శబ్దాన్ని..
మోస్తూ ఉంటాడు..

ఏడవడం చేతకాని తనానికి
దుఃఖాన్ని జ్ఞాపకంగా ఇస్తాడు.
మనమేమనుకున్నా..
పువ్వుల్లో నవ్వుతుంటాడు
ఆకుల్లో గాలై కదులుతుంటాడు
సంగీతం మై వినిపిస్తున్నా ..
నిశ్శబ్ద విప్లవమై కవిత్వమౌతున్నా
అది పారువెల్ల పిల్లవాడే.
ఊరినే కలంపేరు చేసుకున్నాడు.

ఏదైనా కవిత్వమే అంటాడు..
రాసేయ్ అంటాడు..
రాసేస్తాడు..
మాటల్ని దట్టించి
అనుభూతుల్ని దూసేస్తాడు.

యాకూబ్

కవి సంగమం

ఒక్కమాట

# శ్రీనివాస్ వాసుదేవ్

పుట్టినది: జూలై 3
లయోలా కాలేజీ, బెంగళూరులో
ఇంగ్లీషు లెక్చరర్
తెలుగు ఇంగ్లీష్ భాషల్లో కవిత్వం
రాస్తున్నారు వృత్తిరీత్యా బ్రూనై,
సింగపూర్, మలేషియా దేశాలలో
విద్యాబోధన చేసారు
"OUTSTANDING POETS OF THE
YEAR CERTIFICATION-2013
"Green Peace--An entreating Plea"
for 2nd Rabindranath Tagore Award
పొందారు అంతర్జాతీయ కవిత్వ పోటీల్లో..



https://www.facebook.com/adarinandu
Ph: 07731928361

అక్షరాల్లో ఒదిగిపోయి
పదాలు ప్రసవిస్తూ
వాక్యాల్లో విశ్రమిస్తుంటాడు.

గొంతులో పూడిక తీసుకుని
గుండెలో చేరినతడి అప్పు పుచ్చుకుని..
రాస్తూనే ఉంటాడు..
ఓ మంచిమాట ఆస్తిగా ఇస్తూ...
రెప్పలనంటిన కలలకీ బాకీ తీరుస్తూ..
ఓ అక్షరంలో కూర్చుని
మరొకదాంతో చెప్పుకుంటూ ఉంటాడు..

తన మధురోహలన్నీ
మనల్ని ఓదారుస్తుంటాయి

గుడిని పరిచయంచేసి
ఈ ప్రపంచాన్నిచ్చిన అమ్మ ప్రేమకు సాక్షిగా..
మనసు గర్భగుడిలోకి విచ్చేసి
కవిగా దొరికిపోతుంటాడు



యాకూబ్

ఒక్కమాట

# శ్రీనివాస్ యల్లాప్రగడ


పేరు: యల్లాప్రగడ రాజా రవి శ్రీనివాస్

వృత్తి: ప్లానింగ్ మేనేజర్ (ఎల్ & టి)
నివాసం: నిజాంపేట్, కుత్బుల్లాపూర్ మండలం, హైదరాబాద్





https://www.facebook.com/srinivas.yellapragada.9
rajask11@gmail.com
velugurekhalu.com
Ph: 9948595957, 7799992242


పయనంలో పర్వతాలుంటాయి..
మాటల బండలపైనుండి నిన్నుసర్రున
జార్చేయ చూస్తాయి..నువ్ మాత్రం జారి పడమాకు
చిర్నవ్వు తూటాలతో పిండి చేసెయ్ అంటాడు

అరవై ఐదవకళ నేర్పాడితడు..
"జీవించడం" అని పేరు పెట్టుకున్నాడు
బ్రహ్మానంద పవనాల తాకిడికి మనసు దుప్పటి
ఎగిరి పడి జన్మజన్మల వాసన..
బద్దకాల్ని విదిలించి పారేసి
ఉషస్సు వైపు పరుగులెత్తే సమయం
ఆసన్నమయ్యిందని లెమ్మంటున్నాడు
కవిత్వం..
ఏడ్చేవారి కన్నీరు తుడవడం కోసం కాదు
ఏడిస్తే కళ్ళనిండా నీళ్ళతో చూపే కరువవుతుందని
ప్రేమో రక్షతి రక్షితః మంత్ర పఠనం కావిస్తూ
స్వీయ భుజస్కందాల తోడుగా
మనిషి జన్మ సార్థకతకు నిరంతర యత్నం
కొనసాగిస్తూనే ఉన్నాడు.
ఏకత్వం వైపు ప్రయాణం ముగించడానికి!!!
మానవులంతా ఒకటయ్యే
విపత్తు తెచ్చిపెట్టేట్టున్నాడు



కవితత్వాలు

ఒక్కమాట

# శ్రీరామోజు హరగోపాల్


ఉన్నతపాఠశాల గజిటెడ్
హెడ్మాష్టరుగా పదవీవిరమణ
సొంతఊరు: ఆలేరు, నల్గొండ
పుస్తకాలు: మట్టిపొత్తిళ్ళు,
మూలకం, పాడొలని,
అచ్చయినవి: కవితలు, కథలు,
వ్యాసాలు, పాటలు, నాటికలు

మైలురాళ్ళు: 1987 నుండి
'రచనసాహితీకళావేదిక' అనే
సాహితీసంస్థను నడపడం





https://www.facebook.com/haragopal.sriramoju
9949498698


ఆకాశం తలుపులు తీసి ఆమె పలకరించినప్పుడు..
అత్తిపత్తి ఆకుల్లా ముడుచుకున్న చీకట్లని
అత్తారుబత్తెంగా ఎత్తుకుని
పొత్తిళ్ళలో వేసి జోల పాడింది ఈ మాస్టారే..

ఆకుల్ని దూసేసిన
మొండికొమ్మ కథ తనదంటూ..
గుప్పిళ్ళ జ్ఞాపకాలను నింగిలోకి విసిరి..
కన్నీరై మురుస్తారు.

సంతోషం కోసం..
ఎన్ని దు:ఖ పరవశాలనువొదులుకోవాలో
తెలిసిన వారు కదా!!

వాన పడితే పిల్లలు నవనవలాడుతూ
మొలుచుకొస్తారని
తొలకరి వాన కోసం ప్రాణసరం పట్టుకుని
హరగోపాల్ గారు ఎదను పొక్కిలి చేస్తున్నారు..

ఈ తొలకరి కవిత్వంలో మనం చిందేసి
మట్టికణంలా తడిసిపోదాం ..
బడిపిల్లల్లా మురిసిపోదాం

యాకూబ్

కవితత్వాలు

ఒక్కమాట

## సుదర్శన్

పుట్టినది: జూన్ 10
నివాసం: పాలకొండ శ్రీకాకుళం
స్వాతి పత్రిక హాస్య కథల పోటీలో 'పెళ్ళిబూరె' కథకు ప్రథమ బహుమతి-2013
భావకవిత్వం ఫేస్ బుక్ గ్రూపు నిర్వహణ.
ప్రస్తుతం తన తాతగారైన పాలకొండ మొదటి MLA జీవిత చరిత్ర రాస్తున్నారు



https://www.facebook.com/sudarshanproductions
Ph: 9493290290

తలుపు చెక్క.. పాత చొక్కా..
పెట్రోల్ చుక్కా..
శ్రీశ్రీని దాటొచ్చావని చెబుతాయి.

సిక్సు కొడితే ఔటైపోయే క్రికెట్లో
పిట్టగోడ నీ కవిత్వం.
చట్నీ చిట్టిగారె తో కలిపి కొడతావ్..
ఎటు దూకను నేను!!

మనసు గదిలో వలపు ఉరి వేసేసి చంపేస్తావ్
అక్షర సారాన్ని పరీక్షించాలనుకున్న వయసుకి
లక్షల పేజీల సమాధానం నింపే మనసువి

ఎందు'ఖో' తెలీదుగానీ నిన్నూ నన్నూ పుట్టగానే
ఒకే జట్టులోనికి పంపేశాడాదేవుడు. .
మరి ఇంతకాలానికా కనిపించావ్!!

టపాస్కాయలు,
అద్దుళ్ళు..సుర్రుపిక్కలు..
భలే!. దారెలా తెలిసిందీ నీకు . నాలోకి!!
ప్రవాహంలా ముంచెత్తుతున్నావ్.



కవితత్వాలు

యశస్వి

కవి సంగమం

ఒక్కమాట

# సుజాత తిమ్మన


పుట్టినది: డిసెంబరు 7, 1961
నివాసం:హైదరాబాద్
గృహిణి





https://www.facebook.com/sujathathimmana
sujatha1207@gmail.com
Ph: 9391341029


స్పందలను రాస్తూ... చెరిపేస్తూ...
ఊహలను ఉమ్మెత్తలలో కలిపేస్తూ...
కన్నవారి కనుదోయిని కరగనివ్వకూడదని తలపోసే..
మధ్యతరగతి మహిళ జీవితం
రాసుకునే ...బలపాల రాతల్ని..
శిలాక్షరాలు చేస్తుంది సుజాత తిమ్మన.
ప్రేమ అనే పంట పండించాలంటే....
సారవంతమయిన నేల కావాలి.
నేల పొరల్లో ఎక్కడో నాటుకున్న నమ్మకం
విత్తనమై భయాల బురదలని తప్పించుకుని
మొలకెత్తాలి.... లేకపోతే
వ్యక్త పరచని " ప్రేమ " గుండెలో సమాధి అయి
దానిపై ముళ్ళ కంచెలు మొలిచి
పదే...పదే....గుచ్చుకుంటూ ఉంటాయి జీవితాంతం.
అని..ఈమె చెప్పే మాటలు నిజం.

నిండుగ పారే ఏటికే లేదు స్వాతంత్రం...
ఆనకట్టల పేరుతో అన్నీ అడ్డుగోడలే. ..
పరవశింపజేసే ప్రకృతికీ లేదు స్వాతంత్రం...
పరిశ్రమలే కాదు.
వాహనాల పొగల కలుషితగాలుల కన్నీళ్ళే..
నలిగి నిట్టూరుస్తుంది
భారత దేశం తానై

యాకూబ్



కవితత్వాలు

కవిసంగమం

ఒక్కమాట

# సురేష్ వంగూరి


సొంతఊరు: విజయవాడ
పేరు - సురేష్ వంగూరి,
వృత్తి - ఆత్మీయం క్రైస్తవ మాసపత్రిక
ఎడిటర్ & బైబిల్ టీచర్
జన్మ దినం - జులై 6, 1972
నివాసం: కస్తూరిబాయి పేట,
విజయవాడ.





https://www.facebook.com/sureshvanguri
http://www.sureshvanguri.com
http://www.sureshvanguri.blogspot.com
Ph: 9848516667


చిరుగుల లాగూ కవిత్వం నాది.
ఎప్పటికప్పుడు ఇంగితం మొలతాడును
మీదికి లాగుకుంటూ
సిగ్గులు కనబడకుండా
సూది దారంతో కుట్టుకుంటున్నాను
అంటాడు.. తెలివిమీరిన జ్ఞానులతో..

అవినీతి అధికారికంగా
అనివార్యమవుతున్నప్పుడు
చిన్న చేపలు గాలానికి తెలియకుండా
ఎరను కొరికితినే క్షణాలను స్మరిస్తాడు.

ఒక అసంతృప్తి జ్వాల
పెదాల కరకట్ట కవతల
పోటెత్తుతున్న అభివ్యక్తి ప్రవాహం మౌనమైనప్పుడు
మళ్లీ మాటగా మారే సందర్భాలను ఆకాంక్షిస్తాడు.

నీ మాటల్లో చెప్పనా వంగూరీ!
అది ఖచ్చితంగా ప్రశ్నించటమే అవుతుంది!
ఉవ్వెత్తున ఉద్యమించటమే అవుతుంది!



యాకూబ్

కవిసంగమం

ఒక్కమాట

## స్వాతి శ్రీపాద

పుట్టినది: జూలై 16, 1953
'అవతలివైపు ' కథా సంపుటి – 2013
హృదయంలో అడుగులు,
మనసుకు చూపుంటే,
ఎడారులు ఎండమావులు వీరి కవిత్వ
సంపుటాలు. ఇంకా.. 3 కథా
సంపుటాలు, 2నవలలు,8 అనువాద
పుస్తకాలు ప్రచురితం.
పొందినవి:జ్యోతి ఫూలే నేషనల్ అవార్డ్,
2013 లో నిజామాబాద్ అపురూప
అవార్డ్, తెలుగు విశ్వవిద్యాలయం
కీర్తిపురస్కారం



https://www.facebook.com/swatee.sripada

నీటి చెలమ నిద్దర్లోకి..
స్వప్నాంతర్గత సీమల్లోకి
చల్లగా వచ్చి పలకరించినప్పుడు..
చిన్న ఆలోచనల పులకింతకే
ఈ స్వాతి చినుకు
కదిలే పూరెక్కల నావపై
వాలుతుంది..
వడగాడ్పు వేడిలో
విలవిలలాడే పూబాలపై
మంచు బిందువై
సేద తీరుస్తుంది.

ఇందూరును సాహితీ చరిత్రలో
అమరంచెయ్యడం..
తెలుగు వారెవరైనా
నోబుల్ బహుమతిపొందడం..
ఊహలు కావిప్పుడు
ఊసుల వాన తడిపిన ఈ వెన్నెలకళ్ళు
ఆహ్వానించిన కలలు

మనమున్నా లేకున్నా
గాఢమైన అనుభూతుల
కాలం పాడే మధురగీతాన్ని
ఈ కలం లిఖిస్తుంది



కవితత్వాలు

ఒక్కమాట

# తిలక్ బొమ్మరాజు

పుట్టినది: 28డిసెంబరు 86
స్వస్థలం: రేపల్లె
వృత్తి: @ pharaceuticals
ప్రస్తుత నివాసం: పూనె, మహరాష్ట్ర



https://www.facebook.com/bommaraju.thilak
email:thilak.bommaraju@gmail.com
Ph:08554035735

కవితల రైతై...
తన ఆశలను విత్తులుగా
లోకమనే పొలమంతా జల్లుతూ
కలాన్ని చేతబట్టి నమ్మకమే నారులుగా
దుక్కి దున్నుతూ..
రాష్ట్రాలకోసం పొడుస్తున్న
గునపాల చప్పుళ్ళు గుండెలపై వింటూంటాడు.

అరచేతిలో
అంతరంగ భావాలేవో ఒంపుకుంటూ
కన్నీటిబొట్లను జారవిడిచి
జ్ఞాపకాల సముద్రంలోకి,
తపనతో తడిమి తడిమి చూస్తున్నాడు.

సహవాసపు మచ్చుతునకలు కరిగిపోయిన కాలంలో
కొన్నైనా మిగిలాయేమోనని
మది సముద్రంలో సుడి గుండాలను సృష్టిస్తున్న
సహవాస కెరటాలతో
ఇతని హృదయం ఊగిసలాడిపోతుంది.
ఆ ఊసుల చప్పుళ్ళలో
మరచిపోలేని ప్రణయ తపస్సు చేస్తున్నాడు
మనసులో మెదిలిన భావాలతో
కాగితం పొలంలో పంటపండిస్తున్నాడు.



కవితత్వాలు

ఒక్కమాట

# తుమ్మ ప్రసాద్

నివాసం: కోదాడ, నల్గొండ
ప్రభుత్వోద్యోగి
ఆల్ ఇండియా రేడియోలోనూ, వివిధ
పత్రికలలోనూ కవితలు రాస్తుంటారు.
మిత్రులతో కలిసి కోదాడలో
సాహితీకార్యక్రమాల నిర్వహణ



https://www.facebook.com/tumma.prasad
Ph: 9985438002
Ph: 9951605079

మనసుంది,
మనిషివైనందుకు తెలివి ఉంది,
మెదడు ఉన్నందుకు.. ఓటు ఉంది,
ఓటరు వైనందుకు..
మనకై తపించే, మనలా ప్రేమించే
మనలోని మనిషిని ప్రతినిధిగా ఎన్నుకో..
అంటారు తుమ్మ ప్రసాద్.

ఆణువణువూ ప్రేమను వెతుకుతున్న
ఈ ప్రేమిక జీవి మనస్సు..

అప్పుడప్పుడు
కీటకాలను తినే నెపంథిస్ మొక్కలతో
ప్రేమను పోలుస్తూ..

బద్దలయ్యే అగ్ని పర్వతం
వెసూవియస్'తో
ప్రజాశక్తిని కొలుస్తూ..

గత జ్ఞాపకాల
వెన్నెల వడపోతలో
విశ్వవీక్షణం చేస్తుంది

కవితా సంగమం

ఒక్కమాట

## వసీరా


పేరు: వక్కలంక సీతారామారావు
పుట్టినది:  ఫిబ్రవరి 2, 1962
స్వస్థలం: అమలాపురం
కవితా సంపుటాలు:
లోహనది, మరోదశ

వృత్తి: పాత్రికేయులు; స్టూడియో ఎన్
లోహనదికి గరికపాటి అవార్డు,
ఫ్రీవర్స్ ఫ్రంట్ అవార్డు పొందారు





https://www.facebook.com/vakkalanka.vaseera.9
vakkalankavaseera@gmail.com
Ph: 8096999216


చానాళ్ళక్రితమే తెలుగు కవిత్వం
ఓ తుపాకీని సంపాదించుకుంది..
పేరు వసీరా.

ఇతడు బియ్యపు గింజమీద
ఆకలి చావుల్ని చూపించగలడు.
గోదావరిలోయ గుండె చప్పుళ్లనీ వినిపించగలడు.
బీడీ ఆకు హరిత  కణాల్లోంచి
బిగిసిన విల్లంబుల్నీ ఎక్కుపెట్టగలడు.
సముద్రాకాశాలను చిగురించిన విత్తనం కోసం
అనంత పయనం సాగించే క్షితిజ యాత్రికుడు.

మనిషి మాత్రం..
మందహాసమే జీవితమైనట్లు..
చెట్టుతొర్రలో ఉడతల మధ్య కూర్చుని
సూర్యుడితో చలికాగుతూ
కాలవల్లోకి తొంగిచూస్తుంటాడు.

ఆకుపచ్చని రెక్కలు తొడిగిన
మట్టిని తడపాలని
గుండెల్లో మునివేళ్ళు ముంచి
అక్షరాలకు బదులు
సముద్రాన్ని బయటికి తీస్తున్నాడు

యాకూబ్



కవితత్వాలు

కవి సంగమం

ఒక్కమాట

# వల్లూరు మురళి


తెలుగు ఉపాధ్యాయుడు,
శ్రీకాకుళం



https://www.facebook.com/valluru.murali
Ph: 094 40 344601, 073 86 139863


మధుమాసపు వెన్నెలలో..
మరుమల్లెల జల్లులలో..
మదిని దోచిన చిన్నది..
ఎచట దాగి యున్నది!!
ఇదీ ఇతని అక్షరాల ఆరాటం

కవిని కలల కాల్పనిక లోకంలో
కాసేపు విహరించాలంటున్నాయి.
అయినా ఈ సత్యవాది ..
స్నేహాన్ని  అవినీతితోనూ పోల్చుతున్నాడు ..
స్నేహం అనవరతం.. నిలచి ఉండాలన్న తపనలో..
ఎంతటి సార్వజనీన సత్యం!!

'అ'తో మొదలయ్యే మంచీ–చెడు అన్నీ
శాశ్వతాలే కదా!! మీ అక్షరాల్లా..

ఈ గిజిగాడు కడుతున్న
గుజ్జన గూటికి
రెక్కలు తొడిగి ఎగిరే ఊహలు..
సన్నని ఈనెలై సహకరిస్తున్నాయి

కవి సంగమం

ఒక్కమాట

# వంశీధర్ రెడ్డి

డాక్టర్
మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్
హైదరాబాద్



https://www.facebook.com/vamshidhar.reddy.90410
secretwindow.vamc@gmail.com
Ph: 9985958810

రాయౌతున్న గుండెని, గొంతును
కసిగా ముద్దాడుకున్నపుడో,
వృత్తలేఖినితో గీసినట్లుండే కళ్ళు
ఇంతింత చేసుకుని..
రెండు జడల్నీ చేతులతో వెనక్కినెట్టుకుంటూ
చిన్నప్పటి స్నేహం ఊహల్లో పిలిచేటప్పుడో
..మనలోంచి తొంగిచూస్తాడు.

దేవతల అదృశ్య దుఃఖాన్ని తాకడం చేతగాక
మైకపురాత్రుల మోహపు కలల్లోకి జారుకునే .
మామూలు మనుషులకు అరగని కవిత

నేలతవ్విన వెన్నెలల్లో కాళ్ళు కడుక్కుంటూ
మొండెంలేని కాలంచెప్పుల్లో చేరని
క్షితిజమ్మీద నుంచుని నవ్వుతున్నాడు

ప్రపంచం నిద్రించగానే
తనలోన ప్రపంచానికి ఫ్లాష్ బాక్,
మనకి హాలీవుడ్ సినిమా చూపిస్తాడు

ముఖం చీల్చుకుని బైటకొచ్చిన నిప్పుల నీడలా
గ్రహాల్ని గదిలోకి తెచ్చి గోడకుర్చీ వేయిస్తాడు
లోకానికి నిప్పు చురక.. స్నేహానికి చిరునామా

యాకూబ్



కవితత్వాలు

ఒక్కమాట

# వనజ తాతినేని

పుట్టినది: మార్చి 12
పోరంకి, కృష్ణాజిల్లా
వృత్తి :గృహిణి, స్వయం ఉపాధి పధకం ద్వారా ఇతరులకి తోడ్పాటు కల్పించడం
తొలి కవితా సంకలనం " వెలుతురు బాకు " ప్రచురణ దశలో ఉంది. .
విజయవాడ ఎక్స్ రే సాహితీ సంస్థ ఆధ్వర్యంలో "నెల నెలా వెన్నెల" కవితా కార్యక్రమాన్ని ఏడేళ్ళపాటు నిర్వహించారు



https://www.facebook.com/vanajavanamali
vanajavanamali@gmail.com
http://vanajavanamali.blogspot.com
Ph: 9985981666

ఈస్ట్రోజన్ సూదిమందు బారినపడే
తెరమీద బేబీ ఐనా
కసువూడ్చి.. కళ్ళాపిజల్లి ముందు కన్న
పిల్లల్ని సాకుతూనే ఉన్న పేదరికమైనా..
ఇట్టా ఉంటే బాల్యం ఎట్టా బాగుంటాదని నిలదీస్తుంది.
పంజరంలో పక్షిలా మనసే కాదు
జీవితం కూడా స్వేచ్ఛ కోసం
అల్లాడి పోతుంటుంది అంటుంది.
మట్టిగాజుల చిట్టి తల్లులని
ఆడపడుచులని కాపాడుకోవడానికి
రాళ్ళల్లో వడ్లగింజలా
జీవితం జీవించి చూపాలని, ఇతరుల ప్రేమని
ఆశించకుండా ఉండటం అవసరమని..
కరిగిన ఘన సమయాలను ఒడిసిపట్టుకుంటూ
ఈ నిఖిల చంద్రుడి వెన్నెల వనజ
అనుభవంతో.. నొక్కి చెప్తుంది
హృదయంతో..స్పందించి ,
మనసులో.. మథించి,
ఆలోచన అగ్నికణం రగిలించి,
తేట తేనియ భాషతో..
అక్షర లక్షల సుమాలతో....
నవరస కదంబమాలికలు..అల్లడమే..
కవిత్వం అంటుంది

యశస్వి

కవితత్వాలు

ఒక్కమాట

# వర్ణలేఖ

ఫెంటో కవిత్వ ప్రక్రియను ఇష్టపడే
కొత్తతరం కవయిత్రి
మిత్రులతో కలసి తీరం దాటిన కవితా
కెరటమై  సాహితీసాగరంలోపరవళ్ళు
తొక్కబోతుంది..2014లో




https://www.facebook.com/varalaxmi.pulipati
varalakshmi.pulipati@gmail.com
Ph: 8125948834


'చిగురించే మోడును,  వికసించే పూవును
పలకరించే చినుకుని పులకరించే పుడమిని
విచ్చుకునే వెన్నెలని నేను.'
................
'విరిస్తే ఎన్ని హృదయాల్లో వెన్నెల కాస్తుందో....
ఆనందంతో తుళ్ళిపడేటప్పుడు..
బాధను స్రవించి
కళ్ళను కన్నీటితో నింపుతుంది....
ఆ కన్నీరే కాగితాన్ని
కవితలతో అలుకుతూనే ఉంటుంది'..
అనీ అంటుంది
మనసు చితికినప్పుడల్లా
ఈ వెలుగు రేకల వర్ణలేఖ,

పుట్టిన మట్టివాసనని
గుబాళించే కవితలకైనా,
తాత్విక ఫెంటో లకైనా..

ఈ 'టెక్కీ'కి సాటెవరు!!
నిజం..
చూరుకుజేరిన నీళ్ళసుక్కల్ని
లెక్కజేస్తున్నానంతే



కవితత్వాలు

ఒక్కమాట

## శతఘ్ని

అద్భుతాలని" చదివిన ఈ కళ్ళతో
అర్థరహిత భావజాలాన్ని
చదవాల్సి వస్తోందనే బాధ..
తనకు నచ్చనప్పుడు
నాలుగక్షరాలకైనా నలుగు పెట్టలేడు.
చేతులు దులుపుకుందామని
చెత్త నింపి చుట్టలేడు,....

"నిశ్శబ్దం" పేలేలోగా
తనని తాను తెలుసుకోవాలని
శతఘ్ని అయ్యాడు వినీలుడు.
ఆలోచన "రగిలినప్పుడే"
అక్షరాలు పుట్టాలంటాడు.
పంటికింద రాయిలాంటి భావాలతో,
పదునులేని పదాలతో తుంచలేక..
చీకటి చిటికేయగానే
చింత పెంచుకుని చిక్కిపోయే వాడితో చెబుతున్నాడు...
అగ్గిఉండను పైకెగదోసే..
తూరుపుచప్పట్లు కొడుతోంది అటు చూడమని..
లోని చీకటి ప్రపంచానికి
"ఆశ"అనే కాగడా చూపుతూ..
మనసు గోడల మాటున
"ప్రేమ" కాపలా కాస్తూ..

పుటినది: జూన్ 30
పేరు: వినీల్ కుమార్
వృత్తి: ఫ్రీలాన్సింగ్ రచయిత
గతంలో జెమిని టివి స్క్రిప్ట్ రైటర్
మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ మాగజైన్
కి రిపోర్టర్ గా పని చేసారు
తన కవితలను 'చందమామ రావె'
పేర గీతాచార్య వేదాలతో కలిసి
పుస్తకంగా వేసారు
'రాండమ్ థాట్స్' పేర ఓ పుస్తకం
తీసుకువచ్చే ఆలోచనలో ఉన్నారు.



https://www.facebook.com/vineel81
vineel.cool@gmail.com
sataghni.blogspot.com
Ph: 9949898095



కవితత్వాలు

## ఒక్కమాట విజయ్ కుమార్ ఎస్ వి

పుట్టినది: డిసెంబరు 29
సికిందరాబాద్ లో

వృత్తి: అసిస్టెంట్ కెమెరామెన్
ఫోటోగ్రఫీ,
షార్ట్ ఫిల్మ్స్ కి సినిమాటోగ్రఫి



https://www.facebook.com/svk9595
9703335955

కల..
ఇతని చీకటి కొమ్మకి
వ్రేలాడే వెలుగు...
తపన...
మనసులో ఒదిగి వున్న సముద్రం.

ఉదయంచీకటినీ..
అందులో చుక్కల్ని,
చంద్రుడ్ని తెచ్చి కవిత ఔతాడు.

జేబులో వెలుతురులు కొన్ని వేసుకుని
చీకటితో పోరాటం చేస్తాడు.
ఎందుకో చెప్పాలా!
మనసులో సముద్రం పేరు కవిత్వం
రాసేది విజయ్.
తప్పుచెప్పలేదు..
సరిగ్గా చదువగలగాలి ఇతనిని!

అడవి పాట, చీకట్లో
విషాద గీతం
రేపటి ఆనంద వాగ్దానం కోసం

ఒక్కమాట

# విష్వక్సేనుడు వినోద్

పుట్టినది: డిసెంబరు 30, 1990
ఊరు: రాయచోటి.
వృత్తి: ప్రభుత్వ ఉద్యోగం; వాణిజ్య పన్నులశాఖలో
స్వస్థలం: కల్లూరుపల్లె, చ
క్రాయపేట (మం.), కడప



https://www.facebook.com/vinod1092
visvaksenudu.blogspot.com
vinod1092@gmail.com

ఉద్వేగపు విద్యుత్ ప్రకంపనల
నీ మాటలు..

ఆప్యాయతతో స్పందించే
నీ కవిత..

ఒక ఆశ.. ఒక బలం..
ఒక విశ్వాసం.. ఒక నమ్మకం..
ఒక కల..ఒక కళ
అక్షరమే తన ఓర్పు..
అదే ఓదార్పు ఇతనికి.

నీ ఆలోచనలకు పదునెక్కువ!
మరి సందిగ్ధతను ఛేదించు
నీ బాధలకు భావాలెక్కువ..
కొత్త ఆశలను చిగురింపజేయి

నిశ్శబ్దపు హృదయలోయల్లో
సెలయేటి ధ్వనుల చప్పట్లు
నిరంతరం..వినిపిస్తూనే ఉంటాయి.
ఇంకో నువ్వై.. నీ కవిత్వమై
మోగుతూనే ఉంటాయి.

యశస్వి

కవితత్వాలు

ఒక్కమాట

# వైదేహి రెడ్డి

గ్రేడ్ ii ఉపాధ్యాయిని,
చిన్నవంగలి
మండల ప్రజా పరిషత్ పాఠశాల,
చాగలమర్రి మండలం, కర్నూలు
తెలుగు, ఇంగ్లీషు భాషల్లో కవితలు
రాస్తున్నారు



https://www.facebook.com/vydehi.reddy.9
mail : vydehireddy.cvl@gmail.com

స్వప్నంలో మేలుకొని..
మానవత్వ పరిమళాల కోసం
వ్యథాభరిత జీవిత చిత్రాన్ని
ఓ పోరాట పత్రంగా
మరో ప్రపంచపు దారులు వెతికే సూత్రంగా
మలచుకున్న వైదేహి.

కలల అలల జ్ఞాపకాలపై
ఊహల ఊసులను నాట్యమాడిస్తుంది.
సందిగ్ధ భావనలలో
దగ్ధమవుతున్న స్పందనలన్నీ
దూదిపింజలై ఎగసి
తన  జీవిత మేఘాలయ్యాయంటుంది ..

ఆ మేఘాలే కవితలై
ఆత్మలోనే ఉన్న ఆప్యాయతను
దోసిలి పట్టి తెచ్చి హృదయాన్ని తడిపి
పులకరింప చెయ్యాలన్న తపనలో
తరలి వస్తున్నాయి
తరుముకొస్తున్నాయి మనల్ని


కవితత్వాలు
యశస్వి

ఒక్కమాట

# యజ్ఞపాల్ రాజు


యజ్ఞపాల్ రాజు ఉపేంద్రం
పుట్టిన తేదీ: ఫిబ్రవరి 14, 1985
ఊరు: కదిరి, అనంతపురం జిల్లా
వృత్తి: జర్నలిజం, అనువాదం
Hybiz టివిలో కంటెంట్ రైటర్





https://www.facebook.com/jwaalachari
yagnapalraju.007@gmail.com,
yagnapalraju.007@hotmail.com/
http://anangavaahini.blogspot.in/
http://kottavipaathavi.blogspot.in
Ph: 9912079882


ప్రేయసి మనసును చుట్టిన
కరకు గోడలను బీటలువార్చేందుకే
కవిత్వం జట్టుకట్టాడు.

ఈ కొంటె జాబిల్లికళ్ళకన్నీ..
వర్ణరంజితంగానే కనిపిస్తాయి

ఆనందాతిశయాన
కళ్ళలోంచి బుగ్గలమీదకి
నిశ్శబ్దంగా ఉరికే
కన్నీటి చుక్క కదలికలో..
ముళ్లపైబడిన
మనసు మందారపూవును
కుట్లువేసి భద్రపరచుకుంటూ..
నిర్లిప్తత దరిచేరనీయని
ప్రేమైకజీవి;

వెన్నెలసెగల
పొద్దుపొడుపు రేడు..
యజ్ఞపాల బాలుడు

కవి సంగమం

ఒక్కమాట

## యశస్వి


పేరు: యర్రంశెట్టి సతీష్ కుమార్, MBA
అమ్మ: గిరిజావతి, భాషాప్రవీణ (హిందీ)
నాన్న: రామారావు (రిటైర్డ్ ఇంజనీరు)
అన్న: భాను కిరణ్ (Ag. MSc. Ph.D)ముంబై
స్వస్థలం: తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా
భార్య: శైలజారాణి,
బాబు: శ్రీయశస్వి
నివాసం: చైతన్యపురి,హైదరాబాద్
వృత్తి: ఈటీవిలో 8 సం.లుగా
కార్యనిర్వహణ, ఈనాడు జర్నలిజం స్కూలు
తెల్లకాగితం కవితాసంపుటి- 2012
'ఒక్కమాట' కవితత్వాలు -2013





https://www.facebook.com/yasaswisateesh
http://blaagu.com/sateesh/
shriyasaswi@gmail.com
Ph: 800 800 1942


ఇప్పుడు కలమూ
వెయ్యి జీవితాలను పుక్కిటపడుతుంది.
అనేకానేక సంఘర్షణలని
ఒడిసి పట్టిన కాల మేఘం లా

ఓ గాఢ నిశ్శబ్దాన్ని శపిస్తూ
కళ్లూ మనసు
జిజ్ఞాసువుల్లా తపస్సైనపుడు
ఆచీకట్లోంచే అతడుఆ రెండు నిప్పుల్ని
మెరుపుల్నిచేసి అక్షరాల్ని గీసింది

అంతో ఇంతో
ప్రేమో అభిమానమో కలిపేసినట్టు
నా పిండి మొఖం కూడాచందమామలా వెలుగుతుంది
రైతు వేళ్లు తగిలి తలెత్తి చూసినపచ్చని మొక్కలా

అక్షరమై నడిచిందనే అంటాం
కాని ఆత్మీయతై చుట్టేసింది.
"తెల్ల కాగితమంటే"నమ్మను

ధ్యానంలో
కలువల్ని మొలకెత్తిస్తున్న
వెన్నెల మేఘం

**- శ్రీనారాయణ శర్మ**
**మల్లావఝ్జల**

https://www.facebook.com/groups/kavisangamam/575006425885447/

కవితత్వాలు



యశస్వీ!
ఒక్కమాట..

ప్రేమతోనే రాసావు నిజమే

గొప్పనుకోకురా!..
గొప్పలుపోకు

ఎవ్వరూ ముందుకు రాలేదనే
తలకెత్తుకున్నావు
అది మర్చిపోకు.

స్నేహ సంపద ఇంకా సృష్టించుకోవాలి
మళ్ళీ రాయాలి నువ్వు
కవితైనా.. కవితత్వమైనా..
తెల్లకాగితంలో చెప్పిన మాటలు మర్చిపోకు
10.12.13






https://www.facebook.com/groups/kavisangamam/permalink/557973020922121/